జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

రంగారెడ్డి | సోమవారం 2 జూన్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from . GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




## భూముల రిజిస్ట్రేషన్ విధానంలో

# మార్పులు

**ఇక చిక్కుముడులు ఉండవు!**

- ఒకే సర్వే నంబర్‌లో వేరువేరు వ్యక్తులకు విడతలుగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ
- రిజిస్ట్రేషన్ విధానంలోని సంస్కరణలో భాగంగా తాజాగా అమల్లోకి మరో విధానం
- భూముల రికార్డులకు సంబంధించి చిక్కుముడులు ఉండవని అంటున్న అధికారులు

ఇంటర్నెట్‌డెస్క్

రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ విధానంలో మార్పులకు అనుగుణంగా తాజాగా మరో విధానాన్ని అమల్లోకి తెచ్చారు. ఒకే సర్వే నంబరు గల వ్యవసాయ భూమిలోని భాగస్వామ్య వాటాలను, విభాగాలను ఒకే విడతలో పలువురికి రిజిస్ట్రేషన్ చేయడానికి ఇక నుంచి ఒకదాని తర్వాత మరొకటి అనే నిబంధన అమల్లోకి వచ్చింది. ఈ విధానం సమయాభావంగా ఉంటుందని అలానే భూముల రికార్డులకు సంబంధించి చిక్కుముడులు ఉండవని అధికారులు చెప్తున్నారు. మరింత సులువు చేసేందుకు: ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో భూములకు రిజిస్ట్రేషన్ల ప్రక్రియ అనంతరం రెవెన్యూ కార్యాలయాల ద్వారా మ్యుటేషన్, పట్టాదారు పాస్‌పుస్తకాల జారీ ఉంటుంది. గతంలో రిజిస్ట్రేషన్లు చేసే సమయంలోనే ఆటో మ్యుటేషన్ (రిజిస్ట్రేషన్ పూర్తి కాగానే రెవెన్యూ రికార్డుల్లో నమోదు) ప్రక్రియకు శ్రీకారం చుట్టినా, సాఫీగా సాగలేదు. ఆన్‌లైన్‌లో నమోదు, పాస్ పుస్తకాల కోసం రెవెన్యూ కార్యాలయాలకే వెళ్లాల్సి వచ్చేది. అయితే ప్రక్రియను మరింత సులువు చేయడంలో భాగంగా రిజిస్ట్రేషన్ కార్యాలయాల ద్వారానే నోషనల్ సబ్ డివిజన్ సంఖ్యలను కేటాయించే విధానం ఇప్పటికే అమల్లో ఉందని అధికారులు చెప్తున్నారు.

విడతల వారీగా: ఒక గ్రామంలోని ఒకే సర్వే నంబర్‌లో ముగ్గురు వ్యక్తులు భాగాలుగా విభజించుకుని రిజిస్ట్రేషన్ చేయించాలంటే ముగ్గురిలో మొదటి వ్యక్తికి నోషనల్ సబ్ డివిజన్ కేటాయించాక రెండవ వ్యక్తికి నోషనల్ నంబర్ ఇచ్చాక మూడవ వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేసి సబ్ డివిజన్ నంబర్ కేటాయింపు జరిగి రిజిస్ట్రేషన్ పూర్తవ్వగానే ఆన్‌లైన్ అయిపోతుంది. గతంలో అయితే ముగ్గురు వ్యక్తుల రిజిస్ట్రేషన్లు ఒకే సారి పూర్తి చేసేవారు. వారంతా మ్యుటేషన్‌కు దరఖాస్తు చేసుకున్నాక రెవెన్యూ కార్యాలయం నుంచి వేర్వేరు సబ్ డివిజన్‌లు లేదా - మిగతా3లో

## సనాతన ధర్మాన్ని అపహాస్యం చేసే

# టీఎంసీ నేతలపై చర్యలేవీ?



- లౌకికవాదం రెండు వైపులా ఉండాలి
- ఇది కొందరికి కవచం.. మరికొందరికి ఖడ్గం కాకూడదు
- పశ్చిమ బెంగాల్ పోలీసులు అందరిపట్ల ఒకేలా వ్యవహరించాలి"
- పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన సంగతి తెలిసిందే.
- ఈ ఆపరేషన్‌పై స్పందించని బాలీవుడ్ నటులను ఉద్దేశిస్తూ శర్మిష్ఠ సామాజిక మాధ్యమాల్లో ఒక వీడియో పోస్టు

ఇంటర్నెట్‌డెస్క్

ఆపరేషన్ సిందూర్ సమయంలో అభ్యంతరకర పోస్టు పెట్టిన ఇన్‌ఫ్లూయెన్సర్, న్యాయ విద్యార్థిని శర్మిష్ఠ పనోలీని కోల్‌కతా పోలీసులు శనివారం అరెస్టు చేశారు. ప్రస్తుతం ఇది రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. దీనిపై తాజాగా ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ స్పందించారు. ఈ సందర్భంగా సనాతన ధర్మాన్ని అపహాస్యం చేస్తూ మాట్లాడే టీఎంసీ ఎంపీలపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సనాతన ధర్మంపై మాట్లాడిన వీడియోను పవన్ ఎక్స్‌లో పోస్టు చేశారు. "ఆపరేషన్ సిందూర్ సమయంలో న్యాయ విద్యార్థిని శర్మిష్ఠ ఒక వీడియో పోస్టు చేసింది. తన మాటలు కొంత మందికి బాధ కలిగించేవిగా ఉన్నాయని గ్రహించిన ఆమె.. దాన్ని తొలగించి, క్షమాపణలు కూడా చెప్పింది. పశ్చిమ బెంగాల్ పోలీసులు అత్యంత వేగంగా స్పందించి ఆమెపై చర్యలు తీసుకున్నారు. కానీ, సనాతన ధర్మాన్ని అపహాస్యం చేస్తూ కోట్లాది మంది బాధకు కారణమైన అక్కడి నాయకులు, టీఎంసీ ఎంపీల సంగతి ఏంటి? - మిగతా3లో



## 2026లో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే

- ఆపరేషన్ సిందూర్‌ను కూడా వదల్లేదు..
- మమతా బెనర్జీపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఫైర్
- వక్ఫ్ సవరణ చట్టాన్ని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యతిరేకిస్తున్నారు
- 2026 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర మహిళలంతా ముఖ్యమంత్రికి, టీఎంసీకి గట్టి గుణపాఠం చెప్పాలన్నారు
- రాష్ట్రంలో రాబోయే ఎన్నికలు బెంగాల్ భవిష్యత్తును మాత్రమే కాకుండా జాతి భద్రతను నిర్ణయించే ఎన్నికలు

## పశ్చిమ బెంగాల్‌ను ఉత్తర కొరియాలా మార్చొద్దు

- ఆమెను విడుదల చేయకపోతే బెంగాల్ మరో ఉత్తర కొరియా అవుతుంది: కంగనా
- సోషల్ మీడియా పోస్ట్ కేసులో శర్మిష్ఠ పనోలీ అరెస్ట్
- ఇది అన్యాయమన్న బాలీవుడ్ నటి కంగనా రనౌత్
- మతపరమైన మనోభావాలు దెబ్బతీశారని శర్మిష్ఠపై కేసు



## కూటమి ప్రభుత్వానికి


# పతనం మొదలైంది

- పజల్ని మోసం చేసి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం
- కూటమి ప్రభుత్వం ఏడాదిగా రాష్ట్ర ప్రజలను ఏ విధంగా మోసం చేసిందో వివరించడానికే వెన్నుపోటు దినం
- కూటమి ప్రభుత్వ చేసిన మోసాల్ని ప్రజల సమక్షంలో ఎండగడతాం
- మాజీ మంత్రి జోగి రమేష్.



ఎన్టీఆర్

ప్రజల్ని మోసం చేసి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పతనం మొదలైందన్నారు మైలవరం నియోజవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, మాజీ మంత్రి జోగి రమేష్. కూటమి ప్రభుత్వం ఏడాదిగా రాష్ట్ర ప్రజలను ఏ విధంగా మోసం చేసిందో వివరించడానికే వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. జూన్ 4వ తేదీన వైఎస్సార్ సీపీ చేపట్టబోయే వెన్నుపోటు దినం కార్యక్రమంలో భాగంగా ఆదివారం పోస్టర్ ను ఆవిష్కరించారు జోగి రమేష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ' కూటమి ప్రభుత్వం - మిగతా3లో



## దేశంలో విజృంభిస్తున్న కోవిడ్..

- కోవిడ్-19 కేసులు 1200 శాతం పెరిగినట్లు సమాచారం
- తాజా సమాచారం ప్రకారం, దేశవ్యాప్తంగా 3,758 యాక్టివ్ కేసులు
- గత 24 గంటల్లో 363 కొత్త కేసులు నమోదు
- ప్రస్తుతం కోవిడ్-19 కేసులు అత్యధికంగా నమోదవుతున్న రాష్ట్రాల్లో కేరళ

## అబ్బే.. వాళ్లేమీ మారలేదు..

# మారరు కూడా!

- 'వైకాపా' పైశాచికత్వంపై మంత్రి లోకేశ్ ఆగ్రహం
- ప్రజలు తిరస్కరించినా వాళ్ల తీరు మారలేదు
- ఆ మార్గంలో వెళ్తున్న ఓ బాలుడి సైకిల్ లాక్కుని దారుణంగా ప్రవర్తించారు
- సైకిల్‌ను గాల్లో తిప్పి.. నేలకేసి కొట్టి కాళ్లతో తొక్కుతూ పైశాచిక ఆనందం పొందారు



# 2026లో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే

**కోల్‌కతా:** ముస్లింల ఓటు బ్యాంకు కోసమే ఆపరేషన్ సిందూర్, వక్ఫ్ సవరణ చట్టాన్ని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యతిరేకిస్తున్నారని కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా అన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు వ్యతిరేకంగా మాట్లాడటం ద్వారా ఈ దేశంలోని తల్లులు, సోదరీమణులను అగౌరవపరుస్తున్నారని తప్పుపట్టారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర మహిళలంతా ముఖ్యమంత్రికి, టీఎంసీకి గట్టి గుణపాఠం చెప్పాలన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీ రాజకీయం చేస్తున్నాయని మమతాబెనర్జీ ఇటీవల ఆరోపించారు.

**జాతి భద్రతను నిర్ణయించే ఎన్నికలు**

కోల్‌కతాలోని నేతాజీ ఇండోర్ స్టేడియంలో బీజేపీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి అమిత్‌షా ఆదివారం నాడు మాట్లాడుతూ, రాష్ట్రంలో రాబోయే ఎన్నికలు బెంగాల్ భవిష్యత్తును మాత్రమే కాకుండా జాతి భద్రతను నిర్ణయించే ఎన్నికలని అన్నారు. బంగ్లాదేశీయుల కోసం దేశ సరిహద్దులను మమతా బెనర్జీ తెరిచిపెట్టారని ఆరోపించారు. చొరబాటుదారులను రాష్ట్రంలోకి అనుమతిస్తున్నారని, వారిని అడ్డుకోవడం ఆమె వల్ల కాదని, ఒక్క బీజేపీ ప్రభుత్వం మాత్రమే ఆపని చేయగలదని చెప్పారు. సరిహద్దుల్లో బీఎస్ఎఫ్ ఆపరేషన్, కంచె కోసం భూములు కేటాయించమని అడిగినా ఆమె కేటాయించలేదని మండిపడ్డారు. అందువల్లే చొరబాట్లు కొనసాగుతున్నాయని ఆరోపించారు. 'అధికారం కోసం, ఓటు బ్యాంకు పెంచుకునేందుకు ఇవన్నీ చేస్తున్నారు.




మీ తర్వాత మీ మేనల్లుడు సీఎం కావచ్చు. కానీ ఇదెంతమాత్రం కొనసాగనీయరాదు' అని అమిత్‌షా అన్నారు.

**2026లో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే**

బెంగాల్‌లో ఏళ్ల తరబడి కమ్యూనిస్ట్ పాలన నడిచిందని, ఆ తర్వాత 'మా, మాటీ, మానుష్' నినాదంతో మమతాబెనర్జీ అధికారంలోకి వచ్చారన్నారు. అయితే ఆమె నాయకత్వంలో బంగ్లా చొరబాట్లు, మహిళలపై నేరాలు, నేరపూరిత ఘటనలు, బాంబు పేలుళ్ల ఘటనలు పెరిగాయని అమిత్‌షా ఆరోపించారు. మమతా బెనర్జీ పగ్గాలు చేపట్టాక వందలాది మంది బీజేపీ కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయారని, దీదీని సాగనంపే సమయం వచ్చిందని అన్నారు. పశ్చిమ బెంగాల్ 2026 ఎన్నికల్లో ప్రభుత్వాన్ని బీజేపీ ఏర్పాటు చేస్తుందని అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు.

# పశ్చిమ బెంగాల్‌ను ఉత్తర కొరియాలా మార్చొద్దు

సోషల్ మీడియాలో పెట్టిన ఓ పోస్ట్ వ్యవహారంలో కోల్ కతా విద్యార్థిని శర్మిష్ట పనోలీ అరెస్ట్ కావడాన్ని బాలీవుడ్ నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ తీవ్రంగా ఖండించారు. ఇది అన్యాయమని, ఉత్తర కొరియా తరహా నియంతృత్వాన్ని తలపిస్తోందని ఆమె వ్యాఖ్యానించారు. ఈ విషయంలో ఇప్పటికే పలువురు ప్రముఖులు పర్మిష్టకు మద్దతుగా నిలిచారు. ఢిల్లీలో ఇవాళ జరిగిన ఓ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ కంగనా ఈ వ్యాఖ్యలు చేశారు. ఇన్‌ఫ్లుయెన్సర్, న్యాయ విద్యార్థిని అయిన శర్మిష్టను కోల్‌కతా పోలీసులు అరెస్ట్ చేయడం వల్ల ఆమె కెరీర్‌కు నష్టం వాటిల్లుతుందని కంగనా ఆందోళన వ్యక్తం చేశారు. "ఏ అమ్మాయికి లేదా ఇలాంటి నిర్బంధం ఎదురుకాకూడదు" అని ఆమె అన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని తృణమూల్ ప్రభుత్వంపై కంగనా విమర్శలు గుప్పించారు. "పశ్చిమ బెంగాల్ రాష్ట్రాన్ని మరో ఉత్తర కొరియాగా మార్చవద్దని ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాను" అని కంగనా పేర్కొన్నారు. "ప్రతి పౌరుడికీ ప్రజాస్వామ్య హక్కులు ఉంటాయి. ఒకవేళ ఆమె ఏదైనా అభ్యంతరకరమైన వ్యాఖ్య చేసి ఉంటే, దానికి ఇప్పటికే క్షమాపణ కూడా చెప్పారు. ఆమె నాలుగు సందర్భాల్లోనో ఆ వ్యాఖ్య చేసినట్లు అనిపిస్తోంది. ఈ రోజుల్లో యువత ఇలాంటి భాషను సాధారణంగానే వాడుతున్నారు" అంటూ కంగనా వివరించారు. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో మతపరమైన వ్యాఖ్యలున్న వీడియోను పోస్ట్ చేశారన్న ఆరోపణలపై 22



ఏళ్ల శర్మిష్ట పనోలీని కోల్‌కతా పోలీసులు నిన్న హర్యానాలోని గురుగ్రామ్‌లో అరెస్ట్ చేశారు. ఆ తర్వాత శర్మిష్ట ఆ వీడియోను తొలగించి, బహిరంగంగా క్షమాపణ కూడా చెప్పారు. మే 15న గార్డెన్ రీచ్ పోలీస్ స్టేషన్‌లో ఆమెపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో మతప్రాతిపదికన విద్వేషాలు రెచ్చగొట్టడం, ఉద్దేశపూర్వకంగా మత మనోభావాలను దెబ్బతీయడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం వంటి అభియోగాలను భారతీయ న్యాయ సంహిత కింద చేర్చారు. అరెస్ట్ అనంతరం శర్మిష్టను కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం ఆమెకు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది.

## పాక్, దుబాయ్‌కు భారతీయుల అక్రమ రవాణా..

# ఆలయంలో సంచలన లేఖ

**ఛండీగఢ్:** హర్యానాలోని ఓ శివాలయంలో దొరికిన సీక్రెట్ లేఖ సంచలనంగా మారింది. సదరు లేఖలో? దాదాపు 100 మంది కిడ్నాప్ చేసినట్లు రాసి పెట్టి ఉండటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అనంతరం, రంగంలోకి దిగిన పోలీసులు.. దానిలోని విషయాలను పరిశీలించారు. గుర్తు తెలియని వ్యక్తి రాసిన లేఖలో హిస్సార్‌కు చెందిన సుమిత్ గార్గ్ గురించి ప్రస్తావించడం వల్ల పోలీసులు అప్రమత్తమయ్యారు. వెంటనే ఉన్నతాధికారులు ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) ఏర్పాటు చేశారు. వివరాల ప్రకారం.. హర్యానా హిస్సార్‌లోని రెడ్ స్క్వేర్ మార్కెట్‌లో ఉన్న శివాలయంలో పూజ చేసేందుకు శనివారం ఉదయం పూజారి సురేష్ గుడికి వెళ్లారు. ఆలయ ద్వారాలు తెరిచినప్పుడు గోధుమ రంగు కవరులో ఒక లేఖ కనిపించింది. వెంటనే సురేష్.. దానిని తెరిచి చూశాడు. అందులో ఉన్న మ్యాటర్ చదవడంతో ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యాడు. ఇక, ఆ లేఖపై తెలంగాణలోని నిజామాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి చిరునామా ఉంది. దీంతో పూజారి వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చాడు. అనంతరం, హుటాహుటిన అక్కడికి చేరుకుని పోలీసులు లేఖను స్వాధీనం చేసుకున్నారు. దానిలోని విషయాలను పరిశీలించారు. హిస్సార్, అంబాలా, గురుగ్రామ్, సిర్సా, రేవారి, గంగానగర్, అజ్మీర్, నర్వానా సహా దేశంలోని వివిధ నగరాల నుంచి దాదాపు వంద మందిని గుర్తుతెలియని వ్యక్తి కిడ్నాప్ చేసి దుబాయ్, పాకిస్తాన్‌కు విక్రయించినట్లు లేఖలో ఉంది. దీంతో, షాకైన పోలీసులు.. ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. వెంటనే ఉన్నతాధికారులు ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు.

**2018 నుంచే అక్రమ రవాణా..**

లేఖ ప్రకారం.. నేను 2018 నుంచి ఈ అక్రమ రవాణా ప్రారంభించాం. నేను నా పేరును వెల్లడించను. ఫతేహాబాద్‌కు చెందిన ఒక కుటుంబం మాకు సహాయం చేసేది. వారు లక్ష్యాలను ఎంచుకుని ప్రేమ లేదా డబ్బు లావాదేవీల ద్వారా ప్రజలను వలలో వేసుకునేవారు. హిస్సార్‌కు చెందిన సుమిత్ గార్గ్, అంబాలా వాసి దిగ్విజయ్, నర్వానాకు చెందిన నవీన్ రోహిలా, గురుగ్రామ్ వాసి అమర్?నాథ్, ఎల్లనాబాద్‌కు చెందిన వినోద్ కుమార్, అమిత్ బాగ్రి, రేవారికి చెందిన అన్షు గులాటి, గంగానగర్?కు చెందిన రోహిణి, సన్నీ, అజ్మీర్?కు



చెందిన అంకిత్ శర్మ, సిర్సాకు చెందిన అనూజ్, యాజ్ ఫుర్కకు చెందిన నరేష్?ను వేరే దేశాలకు అక్రమ రవాణా చేసినట్లు పేర్కొన్నారు. ఇందులో ఒకరు పాకిస్తాన్ నుంచి పారిపోయారని కూడా చెప్పారు. మహిళా ముఠా నాయకురాలు పారిపోయిన యువకుడిని పట్టుకుని చంపమని లేదా అతని కుటుంబం నుంచి ఒక వ్యక్తిని కిడ్నాప్ చేయమని బెదిరిస్తోందన్నారు. ఆమె తన కుటుంబానికి హాని చేస్తానని బెదిరిస్తోందని, అందుకే భయపడి ఈ లేఖ రాస్తున్నానని పేర్కొన్నారు.

**సుమిత్ ఎవరు?..**

గుర్తు తెలియని వ్యక్తి రాసిన లేఖలో హిస్సార్?కు చెందిన సుమిత్ గార్గ్ గురించి ప్రస్తావించడం వల్ల పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇదే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. హిస్సార్ లో సుమిత్ అనే పేరు ఉన్న నాలుగైదు మంది కనిపించకుండా పోయినట్టు తేలింది. వారిలో ఎవరు అక్రమ రవాణాకు గురయ్యారో తెలుసుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఈ క్రమంలో వారి కుటుంబాలను సంప్రదించారు. అలాగే అక్రమ రవాణాకు సాయం చేసిన ఫతేహాబాద్ కు చెందిన కుటుంబం కోసం పోలీసులు వెతకడం ప్రారంభించారు.

**పోలీసుల తనిఖీలు..**

పాకిస్తాన్, దుబాయ్ వంటి ప్రదేశాలకు భారతీయుల అక్రమ రవాణా జరుగుతుందని ప్రస్తావించడం వల్ల దర్యాప్తు సంస్థలు ఈ లేఖను తీవ్రంగా పరిగణిస్తున్నాయి. అంతర్జాతీయ స్థాయిలో దర్యాప్తు చేపట్టడానికి హర్యానా పోలీసులు కేంద్ర సంస్థలను సంప్రదించారు. అదే సమయంలో లేఖలో పేర్కొన్న వ్యక్తుల అదృశ్యాన్ని ధ్రువీకరించడానికి వారి కుటుంబాలను సంప్రదిస్తున్నారు. మానవ అక్రమ రవాణా గురించి లెటర్ వైరల్ కావడం వల్ల హిస్సార్, దాని పరిసర ప్రాంత ప్రజల్లో భయాందోళన నెలకొంది.

## 10 ఐఈడీ బాంబులను నిర్వీరం చేసిన భద్రతా బలగాలు

**భద్రాచలం:** ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో 10 ఐఈడీ బాంబులను భద్రతా బలగాలు నిర్వీర్యం చేశాయి. పోలీసులను లక్ష్యంగా చేసుకొని మావోయిస్టులు అమర్చిన 10 మందుపాతరలను తొలగించారు. కోహకమేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని కోడాపారా, గుర్మా అటవీప్రాంతంలో మందుపాతలను గుర్తించిన బలగాలు.. వాటిని వెలికితీశాయి. ఒక్కొక్కటి ఐదు కిలోలకుపైగా బరువు ఉన్నట్లు గుర్తించారు. మావోయిస్టులకు భద్రత బలగాలకు ఎదురుకాల్పులు జరుగుతోన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో అడవుల్లోకి కూంబింగ్‌కు వచ్చే భద్రతా బలగాలను హతమార్చడానికి మావోయిస్టులు దారి పొడవునా ఐఈడీలను అమర్చారు. ఈ నేపథ్యంలో భద్రతా బలగాలు కూంబింగ్ వెళ్తూ మందుపాతలను గుర్తించి నిర్వీర్యం చేశాయి.

## దేశంలో విజృంభిస్తున్న కోవిడ్




**ఢిల్లీ:** దేశంలో కరోనా కేసులు అంతకంతకూ పెరుగుతున్నట్లు కేంద్ర ఆరోగ్య శాఖ విడుదల చేసిన గణాంకాలు చెబుతున్నాయి. ఆ గణాంకాల ఆధారంగా గడిచిన వారంలో కోవిడ్-19 కేసులు 1200 శాతం పెరిగినట్లు తెలుస్తోంది. ఆదివారం కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా సమాచారం ప్రకారం, దేశవ్యాప్తంగా 3,758 యాక్టివ్ కేసులు నమోదయ్యాయి. గత 24 గంటల్లో 363 కొత్త కేసులు నమోదు కాగా.. కోవిడ్-19తో నలుగురు మరణించారు. ఈ మరణాల్లో ఒక్కటి కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లో ఉండగా మిగతా రెండు పశ్చిమ బెంగాల్‌లో నమోదయ్యాయి. ప్రస్తుతం కోవిడ్-19 కేసులు అత్యధికంగా నమోదవుతున్న రాష్ట్రాల్లో కేరళ. ఈ రాష్ట్రంలో 1,400 కోవిడ్-19 యాక్టివ్ కేసులు ఉన్నాయి. తర్వాత మహారాష్ట్ర (485), ఢిల్లీ (436), గుజరాత్ (320), పశ్చిమ బెంగాల్ (287) రాష్ట్రాలు ఉన్నాయి. ఇతర రాష్ట్రాల్లోనూ కేసులు పెరుగుతున్నాయి. కర్ణాటకలో (238), తమిళనాడులో (199), ఉత్తరప్రదేశ్‌లో (149), రాజస్థాన్‌లో (62) యాక్టివ్ కేసులు ఉన్నాయి. ఇక, గత మే 22న దేశంలో కేవలం 257 యాక్టివ్ కేసులుండగా మే 26న 1,010 కు పెరిగాయి. ఈ సంఖ్య మే 31నాటికి 3,395కు చేరింది. దీంతో దేశంలో కోవిడ్ కేసుల నమోదు సంఖ్య పెరుగుతున్నట్లు కేంద్రం విడుదల చేసిన నివేదిక హైలెట్ చేసింది. కొత్తగా నమోదైన 363 కేసుల్లో పశ్చిమ బెంగాల్‌లో 82, కేరళలో 64, ఢిల్లీలో 61, గుజరాత్‌లో 55 కేసులు ఉన్నాయి. ఈ సందర్భంగా ఐసీఎంఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజీవ్ బెహల్ మాట్లాడుతూ.. దేశంలో కోవిడ్-19 బాధితుల్లో ఒమిక్రాన్ సబ్‌వేరియంట్లు ఉన్నాయి. ఈ నాలుగు సబ్‌వేరియంట్లు ఎల్‌ఎఫ్.7, ఎక్స్‌ఎఫ్‌జీ, జేఎన్.1, ఎన్‌బీ.1.8.1. పశ్చిమ, దక్షిణ భారత్‌లో ఎక్కువగా కనపడుతున్నాయి. కానీ భయపడాల్సిన అవసరం లేదు' అని చెప్పారు.

## రైలు పట్టాలపై పొడవైన ఐరన్ పైపు.. తర్వాత ఏం జరిగిందంటే?



**లక్నో:** రైలుకు ప్రమాదం కలిగించేందుకు ముష్కరులు ప్రయత్నించారు. రైలు పట్టాలపై పొడవైన ఐరన్ పైపు, సిమ్మెంట్ పైపు ఉంచారు. లోకోపైలట్ సకాలంలో గుర్తించి రైలును నిలిపివేశారు. దీంతో రైలు పట్టాలు తప్పే ప్రమాదం తప్పింది. ఉత్తరప్రదేశ్‌లోని షామ్లి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శనివారం రాత్రి వేళ బల్వా గ్రామం సమీపంలోని రైలు పట్టాలపై పది అడుగుల పొడవైన ఇనుప పైపు, సిమ్మెంట్ పైపును ముష్కరులు ఉంచారు. సహరాన్‌పూర్ నుంచి ఢిల్లీకి వెళ్తున్న ప్యాసింజర్ రైలు లోకోపైలట్ సకాలంలో దీనిని గుర్తించారు. ఎమర్జెన్సీ బ్రేకులు వేసి రైలును నిలిపివేశారు. కాగా, రైల్వే అధికారులు, పోలీసులకు ఈ సమాచారం ఇచ్చారు. దీంతో వారు అక్కడకు చేరుకున్నారు. రైలు పట్టాలపై ఉంచిన పది అడుగుల పొడవైన ఇనుప పైపు, సిమ్మెంట్ గొట్టాన్ని పరిశీలించారు. రైలు డ్రైవర్ అప్రమత్తత వల్ల ప్రమాదం తప్పిందని పోలీస్ అధికారి తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. బాధ్యులైన వారిని అరెస్ట్ చేస్తామని అన్నారు. మరోవైపు ఈ సంఘటన నేపథ్యంలో ఆ మార్గంలో రైళ్ల రాకపోకలకు కొంతసేపు అంతరాయం ఏర్పడింది. ట్రాక్ క్లియర్ చేసిన తర్వాత రైళ్ల రాకపోకలను పునరుద్ధరించారు. కాగా, ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## మాక్ డ్రిల్ సమయంలో తేనెటీగల దాడి.. పరుగులు తీసిన అధికారులు



**జైపూర్:** రాజస్థాన్‌లోని పాకిస్తాన్ సరిహద్దు జిల్లాలతో పాటు, ఆ రాష్ట్రం అంతటా శనివారం 'ఆపరేషన్ షీల్డ్' పేరుతో మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సమయంలో పలువురు అధికారులపై తేనెటీగలు దాడి చేశాయి. దీంతో వారంతా పరుగులు తీశారు. ఈ సంఘటన రియల్ మాక్ డ్రిల్‌ను తలపించింది. ఝలావర్‌లోని కాలిసింధ్ డ్యామ్ వద్ద మాక్ డ్రిల్ సందర్భంగా డ్రోన్ దాడి జరుగుతుందన్న పరిస్థితి నెలకొన్నది. అయితే అదే సమయంలో అక్కడున్న కలెక్టర్, ఎస్పీతో సహా చాలా మంది అధికారులు, ఉద్యోగులపై తేనెటీగలు దాడి చేశాయి. దీంతో వారంతా సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీశారు. కాగా, మాక్ డ్రిల్‌లో భాగంగా రాజస్థాన్ అంతటా శనివారం రాత్రి 8 గంటల నుంచి వేర్వేరు సమయాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. వివిధ నగరాల్లో 15 నిమిషాల నుంచి 25 నిమిషాల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయింది. బ్లాక్‌అవుట్ సమయంలో, ప్రజలు తమ ఇళ్లు, షాపులు, కార్యాలయాల్లో లైట్లు ఆర్పివేశారు. రోడ్లపై వాహనాలు కూడా ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. హెడ్‌లైట్లను కూడా ఆపివేశారు. జైపూర్‌లోని అతిపురా రోడ్డులో ఉన్న ప్రభుత్వ స్కూల్ గ్రౌండ్‌లో డ్రోన్, క్షిపణి దాడులతో రియల్ టైమ్ మాక్ డ్రిల్ నిర్వహించారు

# వెన్నుపోటు దినంపై చంద్రబాబు కుట్రలు

**విజయవాడ:** జూన్ 4న వైఎస్సార్‌సీపీ తలపెట్టిన వెన్నుపోటు దినాన్ని అడ్డుకునేందుకు కూటమి ప్రభుత్వం కుట్రలకు దిగింది. ఇందులో భాగంగా వెన్నుపోటు దినం రోజున వైఎస్సార్సీపీ చేపట్టిన నిరసనల్ని అడ్డుకునేందుకు కూటమి ప్రభుత్వం పోలీసుల్ని ప్రయోగిస్తోంది. జూన్ 4 న వైఎస్సార్‌సీపీ నేతలు చేపట్టే నిరసనలకి పోలీసులు అనుమతి నిరాకరించారు. శ్రీకాకుళం, ఒంగోలు, తిరుపతి జిల్లాల్లో వెన్నుపోటు దినం నిమిత్తం వైఎస్సార్‌సీపీ నేతలు అనుమతుల కోసం పోలీసులకు విజ్ఞప్తులు చేశారు. అయితే, నేతల విజ్ఞప్తుల్ని పోలీసులు నిరాకరించారు. పలుచోట్ల సెక్షన్ 30 అమలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఇలా ప్రజాస్వామ్య విధానాలు,రాజ్యాంగం కల్పించిన హక్కుల్ని కాలరాసేలా కూటమి ప్రభుత్వం అరాచకానికి దిగింది. వైఎస్సార్‌సీపీ నాయకులు కోరుతున్న అనుమతులు తిరస్కరించేలా చంద్రబాబు పోలీసుల్ని వాడుకోవడం గమనార్హం.

**కూటమి ప్రభుత్వంపై నిరసన గళం వినిపించేలా వెన్నుపోటు దినం**

ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేదాకా చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్‌సీపీ నిరసన గళం వినిపిస్తూనే ఉంటుందని పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలో.. ఎన్నికల ఫలితాలు వెలువడిన తేదీ జూన్ 4వ తేదీని



వెన్నుపోటు దినంగా నిర్వహిస్తామని ప్రకటించారు. 'జూన్ 4వ తేదీన వెన్నుపోటు దినంగా నిర్వహిస్తాం. ఆరోజున ప్రజలతో కలిసి నిరసనలు చేపడతాం. కలెక్టర్లను కలిసి హామీల డిమాండ్ పత్రాలను సమర్పిస్తాం. చంద్రబాబు చేసిన మోసానికి నిరసనగా చేపడుతున్న ఈ కార్యక్రమంలో ప్రజలంతా కలిసి రావాలని వైఎస్ జగన్ కోరారు.

# వంశీ స్థానంలో పంకజశ్రీ

**విజయవాడ :** టీడీపీ టికెట్ పై ఎమ్మెల్యేగా గెలిచి.. ఆ తర్వాత అధికార వైసీపీ పంచన చేరి లెక్కలేనన్ని అక్రమాలకు పాల్పడ్డ గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ రాజకీయ ప్రస్థానం ముగిసిందన్న వాదనలు ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. నిన్నటి దాకా అసలు రాజకీయం అంటేనే ఏమిటో తెలియకుండా? బయటి ప్రపంచానికే కనంపించకుండా ఉండిపోయిన ఆయన సతీమణి పంకజశ్రీ ఇప్పుడు ఆయన స్థానాన్ని భర్తీ చేసేందుకు సిద్ధమైపోయారన్న వార్త మరింత ఆసక్తి రేకెత్తిస్తోంది. ఈ మేరకు శనివారం జరగనున్న గన్నవరం వైసీపీ నియోజకవర్గస్థాయి సమావేశానికి మాజీ మంత్రి పేర్ని నానితో పాటు పంకజశ్రీ కూడా హాజరు కానున్నారని, ఇందులోనే పంకజశ్రీ తన రాజకీయ రంగప్రవేశాన్ని ప్రకటిస్తారని సమాచారం.గన్నవరం నియోజకవర్గంలో ఏడాదిగా అసలు వైసీపీ కార్యక్రమాలే జరిగిన దాఖలా లేదు. 2024 ఎన్నికల్లో తనతో పాటు వైసీపీ కూడా చిత్తుగా ఓడటంతో గన్నవరం వదిలిన వంశీ నియోజకవర్గం వైపే చూడలేదు. తాజాగా పలు కేసుల్లో నిందితుడిగా ఉన్న ఆయనను పోలీసులు హైదరాబాద్ వెళ్లి మరీ అరెస్టు చేసి విజయవాడ తరలించారు. కోర్టు ఆదేశాల మేరకు ఆయనను బెజవాడ జిల్లా జైలుకు తరలించారు. వంద రోజులకు పైగా వంశీ ఈ జైల్లోనే ఉంటున్నారు. అయితే అప్పటికే పలు అనారోగ్య సమస్యలు ఉన్న వంశీ? జైలు జీవితం కారణంగా మరింత అనారోగ్యానికి గురయ్యారు. గుర్తు పట్టలేనంతగా ఆయన మారిపోయారు. జైలు నుంచి బయటకు వచ్చినా వంశీ రాజకీయాల్లో యాక్టివ్ గా పాలుపంచుకుంటారా? అన్న దానిపై అందరిలోనూ అనుమానాలు ఉన్నాయి.వంశీ ఆరోగ్య పరిస్థితి, ఆయనపై నమోదై ఉన్న కేసులు, వాటి తీవ్రత తదితర అంశాలన్నింటినీ పరిశీలించిన వైసీపీ అధిష్ఠానం వంశీ స్థానంలో పంకజశ్రీని రంగంలోకి దించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఇదే విషయాన్ని వంశీతో పాటు



పంకజశ్రీకి చెప్పిన పార్టీ పెద్దలు? వారిని అందుకు ఒప్పించినట్లు సమాచారం. అయితే ఈ ప్రతిపాదనకు వంశీ తొలుత ఒప్పుకోకున్నా? ప్రస్తుత పరిస్థితులను ఆయన ముందు పెట్టగా అయిష్టంగానే ఒప్పుకున్నట్లు తెలుస్తోంది. ఇక పంకజశ్రీ తన భర్తను కేసుల నుంచి కాపాడుకునేందుకు తాను రాజకీయాల్లోకి ఎంట్రీ ఇవ్వడం ఒక్కటే మార్గమన్న వైసీపీ నేతల వాదనలతో ఏమాత్రం ఆలోచించకుండానే ఒప్పేసుకున్నట్లు తెలుస్తోంది. విద్యావంతురాలైన పంకజశ్రీకి రాజకీయాలు కొత్తే అయినా.. పార్టీ మద్దతు ఉంటే రాణించే అవకాశాలున్నట్లు విశ్లేషణలు సాగుతున్నాయి.వంశీని రిటైర్డ్ హర్ట్ చేసి? పంకజశ్రీని రంగంలోకి దింపే దిశగా వైసీపీ కూడా భారీ వ్యూహాన్నే రచించినట్టు సమాచారం. 2024 ఎన్నికలు ముగిసిన నాటి నుంచి గన్నవరంలో వైసీపీ పేరే వినిపించడం లేదు. అసలు పార్టీ కార్యాలయం తలుపులు తీస్తున్నారో, లేదో కూడా తెలియదు. వంశీతో పాటు ఆయన ముఖ్య అనుచరులంతా కేసుల్లో ఇరుక్కుని అరెస్టు కావడమో..లేదంటే పరారీలో ఉండటమో చేస్తున్నారు. ఈ కారణంగా అసలు వైసీపీ మాటే గన్నవరంలో వినిపించడం లేదు. ఇలాంటి క్రమంలో వంశీ అనుచర గణమంతా ఇప్పటికే టీడీపీ బాట పడుతున్నారు. ఈ వలసలను ఆపాలంటే? నియోజకవర్గంలో ఎవరినో ఒకరిని రంగంలోకి దించాలి. అది వంశీ కుటుంబం నుంచి? ఆయన సతీమణి పంకజశ్రీ అయితే మరీ మంచిదన్న వాదనతోనే ఈ వ్యూహం రచించినట్లుగా తెలుస్తోంది.

# కొడాలి, పిన్నెల్లి బ్రదర్స్ అరెస్టేనా...

**గుంటూరు :** ఏపీ పాలిటిక్స్ సమ్‌థింగ్ డిఫరెంట్. ఎప్పుడు ఎవరిపై కేసులు నమోదవుతాయో..ఎప్పుడు ఎవరిని అరెస్ట్ చేస్తారో కూడా ఊహకందని పరిస్థితి. అందుకు తగ్గట్లే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఫ్యాన్ పార్టీ లీడర్లను ఒకదాని తర్వాత మరో కేసు వెంటాడుతోంది. కాకాణి గోవర్ధన్‌రెడ్డి అరెస్ట్‌తో మరోసారి వైసీపీ నేతల్లో టెన్షన్ మొదలైందట. ఇదే సమయంలో పిన్నెల్లి సోదరులపై మరో హత్యాయత్నం కేసు నమోదైంది.ఇప్పటికే చాలామంది వైసీపీ నేతలపై కేసులు ఫైల్ అయ్యాయి. వల్లభనేని వంశీ పలు కేసుల్లో జైలులోనే ఉంటూ..బెయిల్ కోసం లీగల్ ఫైట్ చేస్తున్నారు. మరోవైపు అనేక మంది వైసీపీ నేతలు ముందస్తు బెయిల్ కోసం కోర్టులను ఆశ్రయించారు. బెయిల్ దొరకని వారు పరారీలో ఉన్నారు. ఇలా పరారీలో ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని లేటెస్ట్‌గా పోలీసులు అరెస్ట్ చేశారు.ఇక పిన్నెల్లి సోదరులది మరో కథ. ఓ డబుల్ మర్డర్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్నారు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వెంకట్రామిరెడ్డి. పల్నాడు జిల్లా బొదిలవీడులో ఇద్దరిని కారుతో ఢీకొట్టి హత్య చేసిన కేసులో సోదురులపై కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం ఇద్దరూ పరారీలో ఉన్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇక వీరు మాత్రమే కాదు..ఇప్పటికే పేర్నినాని, సజ్జల భార్గవ్, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కొడాలినాని..ఇలా ఎంతో మంది వైసీపీ నేతలపై కేసులు నమోదయ్యాయి. ఇప్పుడీ నేతలంతా లీగల్ టీమ్‌ను పెట్టుకుని కోర్టులకు తిరుగుతున్నారు.అయితే ఇక్కడ అధికార పార్టీ ఆవేశంగా కాకుండా ఆలోచనతో ముందుకు వెళ్తున్నట్టు కనిపిస్తోంది. రాత్రికి రాత్రి అరెస్టులు చేయడం కాకుండా..న్యాయపరంగా అన్ని అవకాశాలు ఇస్తున్నారన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లా కోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు వెళ్లే అవకాశాలు ఇస్తున్నారు. అంతేకాదు గతంలో వారు చేసిన అక్రమాలు, దాడులు ఏవైనా ఉంటే అందుకు సంబంధించిన వీడియోలు, ఆధారాలతో ప్రూఫ్స్





బయటికి తీస్తున్నారు. ఇలా పక్కగా నేతలను లాక్ చేస్తున్నారు. ఇప్పటికే కాకాణి, పిన్నెల్లి సోదరులకు ఉచ్చు బిగిసినట్లే అంటున్నారు. రెడ్‌బుక్ మరోసారి హాట్ టాపిక్ అవుతోంది. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తుందని జగన్ అంటుంటే..ఎర్ర రంగును చూస్తే భయపడిపోతున్నారని లోకేశ్ రివర్స్ అటాక్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వైసీపీకి జూన్ నెల టెన్షన్ పట్టుకుందట. అసలే ఇప్పుడు లిక్కర్ స్కామ్ కేసు ఇన్వెస్టిగేషన్ నడుస్తోంది. ఓవైపు సిట్..ఇంకోవైపు ఈడీ దర్యాప్తు చేస్తున్నాయి. కీలక నిందితులను విచారించి..అసలు సూత్రధారి ఎవరో తేల్చే పనిలో పడ్డాయి దర్యాప్తు సంస్థలు. ఇలాంటి సిచ్యువేషన్‌లో మరో నాలుగైదు రోజుల్లోనే ఇద్దరు కీలక నేతల అరెస్టులు ఉంటాయన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అది కూడా లిక్కర్ స్కామ్‌లోనని అంటున్నారు.అయితే ఇప్పటివరకు ఏపీలో అందరూ అనుకున్నట్లు, ఊహించినట్లు అరెస్టులు జరగడం లేదు. కొడాలి నాని అరెస్టుపై చాలా రోజులుగా లీక్స్ వస్తున్నాయ్. కానీ ఆయన అరెస్ట్ ఆలస్యం అవుతూ వస్తోంది. దాంతో ఇప్పటికే ప్రచారంలో ఉన్న నేతలను అరెస్ట్ చేస్తారా లేక ఏదైనా కొత్త కేసు తెరమీదకు వచ్చే అవకాశం ఉందా అన్న డౌట్స్ వ్యక్తం అవుతున్నాయి.నెక్ట్ అరెస్టులు లిక్కర్ స్కామ్ కేసులోనే ఉంటే అది ఏపీ పాలిటిక్స్‌లో మరో సెన్సేషనల్ కేసు కానుంది. ఎందుకంటే వైసీపీ అధినేత టార్గెట్‌గానే లిక్కర్ ఫైల్స్ కథేంటో తేల్చే పనిలో ఉన్నాయట దర్యాప్తు సంస్థలు. అదే జరిగితే వైసీపీ అధినేతకు సన్నిహితంగా ఉన్న ఓ మాజీ మంత్రితో పాటు, ప్రస్తుత వైసీపీ సిట్టింగ్ ఎంపీ అరెస్ట్ కావొచ్చన్న టాక్ వినిపిస్తోంది. అదీ కాకపోతే కొడాలినాని, పిన్నెల్లి బ్రదర్స్‌ను అదుపులోకి తీసుకునే అవకాశం లేకపోలేదంటున్నారు. ఇకపై కేసుల ఉచ్చులో చిక్కుకోబోయేది ఎవరన్నది చూడాలి మరి.

## సనాతన ధర్మాన్ని అపహాస్యం చేసే టీఎంసీ నేతలపై చర్యలేవీ..?

-మొదటిపేజీ తరువాయి

వారి వ్యాఖ్యలకు క్షమాపణలు ఎక్కడ?వారిని ఎందుకు అరెస్టు చేయలేదు? దైవదూషణను ఎప్పుడూ ఖండించాలి. లౌకికవాదం రెండు వైపులా ఉండాలి. ఇది కొందరికి కవచం.. మరికొందరికి ఖడ్గం కాకూడదు. పశ్చిమ బెంగాల్ పోలీసులు అందరిపట్ల ఒకేలా వ్యవహరించాలి" అని పవన్ రాసుకొచ్చారు. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ ఆపరేషన్‌పై స్పందించని బాలీవుడ్ నటులను ఉద్దేశిస్తూ శర్మిష్ఠ సామాజిక మాధ్యమాల్లో ఒక వీడియో పోస్టు చేసింది. దీనిపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవడంతో వెంటనే తొలగించి క్షమాపణలు కోరింది. ఈక్రమంలోనే ఆమెపై పలు ఫిర్యాదులు నమోదు కావడంతో పోలీసులు అరెస్టు చేశారు. ఆమెను కోర్టులో హాజరుపరచగా.. న్యాయస్థానం 14 రోజుల పాటు జ్యుడిషియల్ కస్టడీ విధించింది

## కూటమి ప్రభుత్వానికి పతనం మొదలైంది'

-మొదటిపేజీ తరువాయి

ఏడాదిగా చేసిన మోసాలను ప్రజలలోకి తీసుకు వెళ్లేందుకు వెన్నుపోటు దినంగా నిరసన కార్యక్రమం చేపడుతున్నాం. కూటమి ప్రభుత్వ చేసిన మోసాల్ని ప్రజల సమక్షంలో ఎండగడతాం, మైలవరం నియోజకవర్గంలో జూన్ 04 న జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయండి. జూన్4తో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైంది.. ప్రజల నుంచి వ్యతిరేకతను కూటమి ప్రభుత్వం ఎదుర్కొంటుంది. ఇచ్చిన హామీలన్ని అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్. ప్రజలను నమ్మబలికిన కూటమి ప్రభుత్వానికి పతనం మొదలైంది. జూన్ 04 న మైలవరం డాక్టర్ లక్కిరెడ్డి హనిమి రెడ్డి కాంప్లెక్స్ వద్ద నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు జరిగే ర్యాలీని జరుగనుంది' అని జోగి రమేష్ తెలిపారు.

## పీడ విరగడై ఏడాది.. సంక్రాంతి, దీపావళి కలిపి చేసుకుందాం



**పిఠాపురం:** ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ఈనెల 4న వేడుకలు చేసుకుందామని మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. పిఠాపురంలో నాయకులు, కార్యకర్తలతో మంత్రి సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. సుపరిపాలనకు ఏడాది పేరుతో.. సంక్రాంతి, దీపావళి కలిపి చేసుకుందామని పార్టీ శ్రేణులకు సూచించారు. మహిళలు ముగ్గులు వేసి కూటమి విజయాన్ని పండుగలా నిర్వహించాలన్నారు. "పీడ విరగడై ఏడాది పేరుతో.. దీపాలు వెలిగించి టపాసులు కాల్చాలి. ఉత్సవాల ఫొటోలు తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేద్దాం" అని పేర్కొన్నారు.

## అబ్బే.. వాళ్లేమీ మారలేదు.. మారరు కూడా!

**అమరావతి:** ఇబ్రహీంపట్నంలో వైకాపా కార్యకర్తల పైశాచికత్వంపై మంత్రి నారా లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు తిరస్కరించినా వాళ్ల తీరు మారలేదన్నారు. మాజీ మంత్రి ఇంట్లో శుభకార్యానికి వచ్చి.. వాళు చేసిన పిచ్చి చేష్టలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. మాజీ మంత్రి జోగి రమేశ్ ఇంట శుభకార్యానికి వచ్చిన ఆ పార్టీ



కార్యకర్తలు వీరంగం సృష్టించారు. ఆ మార్గంలో వెళ్తున్న ఓ బాలుడి సైకిల్ లాక్కుని దారుణంగా ప్రవర్తించారు. సైకిల్‌ను గాల్లో తిప్పి.. నేలకేసి కొట్టి కాళ్లతో తొక్కుతూ పైశాచిక ఆనందం పొందారు. ఓ పక్క ఆ పిల్లాడు ఏడుస్తున్నా పట్టించుకోకుండా దుశ్చర్యకు పాల్పడ్డారు. దీనిపై లోకేశ్ స్పందిస్తూ 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. ఆ ఘటనకు సంబంధించిన వీడియోను ఆయన షేర్ చేశారు. "అబ్బే.. వాళ్లేమీ మారలేదు..మారరు కూడా. ఏ ముహూర్తాన సైకో అని పెట్టామో.. ఆ పేరును సార్థకం చేసుకోవడానికి నిరంతరం పని చేస్తూనే ఉంటారు. అందుకే నాటికీ.. నేటికీ.. ఎప్పటికీ అదో సైకో పార్టీ.. వాళ్లకి సైకో నాయకుడు! ప్రజలు బుద్ధి చెప్పినా మారని వాళ్ల ఆలోచనలను, చిన్న పిల్లవాడి చేతి నుంచి సైకిల్ లాక్కొని దాన్ని తొక్కుతూ, విరగ్గొడుతూ చేస్తున్న వికృత చేష్టలను సమాజం మరింతగా అర్థం చేసుకోవాలని ఈ వీడియోను పోస్ట్ చేస్తున్నాను" అని లోకేశ్ పేర్కొన్నారు.

## పవన్ నియోజవర్గంలో టీడీపీ, జనసేన బాహాబాహీ

**పిఠాపురం:** టీడీపీ, జనసేనలు పొత్తు పరంగా కలిసి ఉన్నా, కార్యకర్తల దగ్గరకు వచ్చే సరికి ఆ రెండు పార్టీల మధ్య సఖ్యత లేదనేది మరోసారి బయటపడింది. ఆదివారం, జూన్1) డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నియోజకవర్గం పిఠాపురంలో టీడీపీ, జనసేన మధ్య రగడ చోటు చేసుకుంది. పిఠాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకారంలో టీడీపీ, జనసేన శ్రేణులు రెచ్చిపోయి మరీ ఒకరిపై ఒకరు వాగ్వాదానికి దిగారు. పిఠాపురం జనసేన ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ సమక్షంలోనే ఇరు పార్టీల విభేదాలు బహిర్గతమయ్యాయి. ఆ కార్యాక్రమానికి హాజరైన రెండు పార్టీల శ్రేణులు పోటా పోటీగా నినాదాలు చేసుకున్నారు. జై జనసేన, జై టీడీపీ అంటూ ఇరు వర్గాల నినాదాలు చేసుకోవడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. ఇరు పార్టీల కార్యకర్తల్లో సఖ్యత అనేది లేకపోవడంతో ఏ కార్యక్రమం జరిగినా అక్కడ పరిస్థితులు గందరగోళానికి దారి తీసిన సందర్భాల్లో తరచు జరుగుతూనే ఉన్నాయి.

## భూముల రిజిస్ట్రేషన్ విధానంలో మార్పులు

-మొదటిపేజీ తరువాయి

అదే నంబర్‌లో ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియ జరిగేది.

తాజాగా ఈ విధానంతో ముగ్గురు వ్యక్తులకూ అంతా సవ్యంగా ఉంటే ఒకే రోజులో లేకుంటే కొంత సమయం తర్వాత ఒక్కొక్కటిగా జరిగే అవకాశం ఉంటుంది. ఈ విధానం ద్వారా రైతులు ఆన్‌లైన్‌లో నమోదు కోసం ఎవరి వద్దకు వెళ్లాల్సిన అవసరం ఉండదని రిజిస్ట్రేషన్ అధికారులు చెబుతున్నారు. అయితే రోజుల వ్యవధి ఉంటే రైతులకు ఇబ్బందులు ఎదురవుతాయామోనని, పొరపాట్లకు తావుంటుందేమోనన్న సందేహాలను కూడా వ్యక్తం చేస్తున్నారు.


అమల్లోకి వచ్చింది: ఒకే సర్వే నంబర్‌లో వేరువేరు వ్యక్తులకు విడతలుగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ తాజాగా అమల్లోకి వచ్చిందని ఎన్టీఆర్ జిల్లా మైలవరం సబ్ రిజిస్ట్రార్ నరసింహారావు తెలిపారు. ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయని ఆ మేరకు సర్వర్లలోనూ మార్పులు చోటుచేసుకున్నాయని వివరించారు. డాక్యుమెంటు రైటర్లకు విషయాలను తెలిపి, రైతులకు అవగాహన కల్పించమని చెబుతున్నామని అలానే ఆన్‌లైన్ ద్వారానే సబ్‌డివిజన్ జరిగి నంబర్లు కేటాయిస్తారని నరసింహారావు అన్నారు.

# సంపాదకీయం

## ఆ నాటి చెలిమి ఒక కల..

అమెరికా అధ్యక్ష ఎన్నికల అభ్యర్థిగా ఉన్న డోనాల్డ్ ట్రంప్ అక్టోబర్ 2024లో ఒక ఇంటర్వ్యూలో ఇలా చెప్పారు : 'ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆహ్లాదకరమైన వ్యక్తి, మంచి స్నేహపాత్రుడు' అని మెచ్చుకున్నారు. ఫిబ్రవరి 2025లో వైట్ హౌజ్‌లో అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌తో సమావేశమైన మోదీ ఇలా చెప్పారు : 'సంపద్వంతమైన భారత్ నిర్మాణానికి మా దార్శనికత 'మేక్ ఇండియా గ్రేట్ ఎగైన్' (మిగా). అమెరికా, ఇండియా కలిసికట్టుగా ముందుకు సాగితే అంటే మగా ప్లస్ మిగా మెగా అవుతుంది. సంపద్వృద్ధిలో మా రెండు దేశాలు గొప్ప భాగస్వాములు'. ఇండియా ప్రధానమంత్రి, అమెరికా అధ్యక్షుడు ఇరువురూ వినయంలేని మొండి పాఠశాల బాలల్లా అందరినీ ఆకట్టుకున్నారు. మరి ఇప్పుడు మోదీ, ట్రంప్‌ల మధ్య వర్ధిల్లిన ఆ దోస్తీ ఏమయింది? స్నేహోల్లాసం సెలవు తీసుకుందా? సరసత సమసి పోయిందా? మే 7, 2025 నుంచి మోదీ, ట్రంప్ పరస్పరం మాట్లాడుకోవడం లేదని నాకు విశ్వసనీయంగా తెలిసింది. మనకు తెలిసిందల్లా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్, విదేశాంగ శాఖ కార్యదర్శి మార్కో రూబియో మే 9 రాత్రి మోదీతో ఫోన్‌లో మంతనాలు జరిపారని, యుద్ధాన్ని తక్షణమే నిలిపివేయాలని ఇరువురూ ప్రధానమంత్రిని కోరారు. ట్రంప్ తన సామాజిక మాధ్యమ వేదిక ట్రూత్ సోషల్‌లో ఈ సంభాషణల గురించి పరోక్షంగా సూచించారు. 'అమెరికా మధ్యవర్తిత్వంలో రాత్రంతా జరిగిన చర్చల తరువాత, భారత్, పాకిస్థాన్‌లు తక్షణమే కాల్పుల విరమణను సంపూర్ణంగా పాటించేందుకు అంగీకరించాయని ప్రకటించడానికి చాలా సంతోషిస్తున్నాను'. మే 10 సాయంత్రం 5.25 గంటలకు వెలువడిన ట్రంప్ ప్రకటన భారతీయులను వాస్తవ పరిస్థితులకు మొరటుగా జాగరూకం చేసింది. ట్రంప్ దబాయించలేదు మే 10 సాయంత్రం 3.35 గంటలకు కాల్పుల విరమణకు ఉభయ దేశాలు అంగీకరించాయి.అది ఆ సాయంత్రం 5.00 గంటల నుంచి అమలులోకి వచ్చింది. మందహాసం చేయలేని మన విదేశాంగ శాఖ కార్యదర్శి అదే సాయంత్రం 6 గంటలకు ఈ వాస్తవాలను ధ్రువీకరించారు. (తీవ్ర బెదిరింపులతో కానప్పటికీ) తమ మధ్యవర్తిత్వం కారణంగా కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని అమెరికా ఎలా చెప్పుకుంటుంది, ఎందుకు చెప్పుకుంటుంది అన్న విషయాన్ని నిశితంగా శోధించడం చాలా ముఖ్యమని నేను భావిస్తున్నాను. సహేతుకమైన కారణాలు అనేకమున్నాయి. నాలుగు రోజుల యుద్ధం జరిగిన తీరుతెన్నులు నిశితంగా చూడండి. మే 7న అల్గోరిథమ్ ఆధారిత యుద్ధాల యుగంలోకి భారత్ ప్రవేశించింది. ఒక్క సైనికుడూ భూసరిహద్దును కానీ, నియంత్రణరేఖను కానీ దాటలేదు. ఏ విమానమూ శత్రు వాయుతలంలోకి ప్రవేశించలేదు. ప్రధానాయుధాలు మిస్సైళ్లు, సాయుధ డ్రోన్‌లు తొట్ట తొలుత యుద్ధంలోకి ప్రవేశించిన భారత్‌కు సహజంగానే అనుకూలతలు ఉన్నాయి. మే 7%–%9 తేదీల మధ్య పాకిస్థాన్‌కు భారీనష్టాన్ని కలిగించింది. ఆ విజయోత్సవ వేళ యుద్ధాన్ని ఆపేందుకు ట్రంప్ జోక్యం చేసుకున్నారు. 'ఆహ్లాద కరమైన స్నేహపాత్రుడు'తో మిత్రత్వాన్ని ఆయన పక్కన పెట్టేశారు. యుద్ధానికి తక్షణమే స్వస్తి చెప్పాలని గట్టిగానే బెదిరించారు ఇండియా నిరసనలను కొట్టివేశారు. సౌదీ అరేబియా, ఖతార్ పర్యటనల్లో కూడా తన మధ్యవర్తిత్వం, యుద్ధాన్ని నిలిపివేయకపోతే ఇంకెంత మాత్రం వాణిజ్యం చేయబోమని హెచ్చరించడం వల్లే కాల్పుల విరమణ ఒప్పందం సాధ్యమయిందని ఆయన పదే పదే ప్రకటించారు. ట్రంప్ ఏమి చెప్పుతున్నప్పటికీ క్రమేపీ నెమ్మదిగా సత్యం స్పష్టమవుతూ వస్తోంది. భారత్, పాకిస్థాన్‌ల మధ్య నాలుగు రోజుల సాయుధ సంఘర్షణల్లో ట్రంప్ జోక్యం వెనుక ఆయన కుటుంబ వాణిజ్య ప్రయోజనాలే ప్రధాన ప్రేరణగా ఉన్నాయన్నదే ఆ సత్యం. ట్రంప్ కుటుంబ క్రిప్టో కరెన్సీ కంపెనీ 'వరల్డ్ లిబర్టీ ఫైనాన్సియల్' (డబ్ల్యుఎల్ఎఫ్) పాకిస్థాన్‌తో సంప్రతింపులు జరిపింది. పహల్గాం ఉగ్ర ఘాతుకం చోటుచేసుకుని నాలుగు రోజులు కూడా గడవక ముందే ఏప్రిల్ 26న డబ్ల్యుఎల్ఎఫ్ ప్రతినిధులు పాక్ ప్రధానమంత్రి, సైనిక దళాల ప్రధానాధికారితో చర్చలు జరిపి పాకిస్థాన్ క్రిప్టో కౌన్సిల్‌తో ఒక ఒప్పందం కుదుర్చుకున్నారు. మే మొదటివారంలో సాయుధ సంఘర్షణలు ప్రారంభమై తీవ్రమవడంతో ఈ వివాదంలో జోక్యం చేసుకోకూడదన్న తన తొలి వైఖరిని ట్రంప్ విడనాడారు. మే 7 తరువాత ఉధృతంగా ప్రారంభమైన మధ్యవర్తిత్వ కార్యకలాపాలు ట్రంప్ చెప్పినట్లు ఆయన నిర్ణయాత్మక ప్రమేయంతో ముగిసాయి. డోనాల్డ్ ట్రంప్, నరేంద్ర మోదీ మధ్య దోస్తీ ఉన్నప్పటికీ అమెరికా ప్రభుత్వం భారతీయ అక్రమ వలసకారులను చేతులకు బేడీలు వేసి, కాళ్లకు గొలుసులు కట్టి స్వదేశానికి తిరిగి పంపించివేసింది. ఈ అవమానకరమైన చర్య పట్ల అసమ్మతి తెలుపుతూ ప్రధాని మోదీ ఒక్క మాటైనా మాట్లాడారా? లేదు. భారత్ నుంచి దిగుమతులపై ట్రంప్ భారీ సుంకాలు విధించారు. ప్రధానమంత్రి రవ్వంత మాటతోనైనా ఆక్షేపించారా? లేదు, లేదు. అంతర్జాతీయ ద్రవ్యనిధి రుణం విషయంలో పాకిస్థాన్‌కు అనుకూలంగా అమెరికా ఓటు వేసింది.న్యూఢిల్లీ ఏమి చేసింది? ఏమీ లేదు. భారతీయులతో సహా విదేశీ విద్యార్థులు అందరినీ హార్వర్డ్ విశ్వవిద్యాలయం నుంచి బహిష్కరించారు. భారత్ ప్రతిస్పందన మౌనమే కాదూ? అమెరికాలోని భారతీయ విద్యార్థులు వీసాల రద్దు ముప్పునెదుర్కొంటున్నారు. భారత ప్రభుత్వం వారికి బాసటగా మాట్లాడిందా? లేదు. విద్యార్థి వీసా ఇంటర్వ్యూలను తాత్కాలికంగా నిలిపివేశారు. నిరసనగా ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ట్రంప్%–%మోదీ దోస్తీ ఏమయింది? అంతా గందరగోళంలోకి జారిపోయింది. భారత ప్రధానమంత్రి ఇంకెంత మాత్రం అమెరికా సంయుక్త రాష్ట్రాల అధ్యక్షుడితో వ్యవహరించడం లేదు. పాకిస్థాన్‌తో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్న వందల కోట్ల డాలర్ల డబ్ల్యుఎల్ఎఫ్‌కి యజమానిగా ఉన్న ఒక కుటుంబ పెద్దతో ప్రధాని మోదీ బేరాలు ఆడుతున్నారు. స్వప్రయోజనాలకు తన సర్వాధికారాలు, ఆర్థిక వనరులను వినియోగించేందుకు ఏ మాత్రం సంకోచించని %ఞూఖూ% (ప్రెసిడెంట్ ఆఫ్ ది యునైటెడ్ స్టేట్స్)తో భారత ప్రధానమంత్రి వ్యవహరిస్తున్నారు. ఆపరేషన్ సిందూర్‌కు సమస్త భారతీయులు ముక్తకంఠంతో మద్దతు తెలిపారు. కటువైన మాటలతో పాకిస్థాన్‌కు తీవ్రహెచ్చరికలు చేసిన ప్రధాని మోదీ ట్రంప్ మహాశయుడి దౌత్య రాజకీయానికి నిజంగానే అమిత కలవరపాటుకు గురయ్యారు. పాకిస్థాన్ ఇంకెంత మాత్రం తేలిగ్గా లొంగిపోయే శక్తి కాదు. దానికి చైనా సైనిక మద్దతు, అమెరికా దౌత్య మద్దతు ఉన్నది. ఇండియా ఇప్పుడు తన సైనిక వ్యూహాన్ని సరికొత్తగా రూపకల్పన చేసుకోవాలి. అంతే కాదు తన అమెరికా విధానాన్ని కూడా మళ్లీ కొత్తగా రూపొందించుకోవాలి. ఇవి మూలమట్టుగా జరగాలి.

# ఆకాంక్షకు తగ్గ అభివృద్ధి జరిగిందా



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగి పదకొండు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర ఆవిర్భావ లక్ష్యం ఏ మేరకు నెరవేరిందన్న మూల్యాంకనం చేయాల్సి ఉంది. రాష్ట్రం కోసం జరిగిన పోరాటం చరిత్రాత్మకమైనది. ఈ పోరాటంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు. దాదాపు అన్ని రాజకీయ పార్టీలు రాష్ట్రాన్ని ఇవ్వాలనే డిమాండ్ చేశాయి. ఆ రకంగా చూసినప్పుడు తెలంగాణ మలిదశ ఉద్యమం విలక్షణమైనది. ఇటీవలి కాలంలో అత్యంత శాంతియుతంగా జరిగి సజావుగా లక్ష్యాన్ని సాధించిన ఉద్యమం ఇదే. శ్రీకాంతాచారి లాంటి యువకులు ఆత్మబలిదానం చేసుకున్నప్పటికీ హింసకు ఏ మాత్రం తావు లేకుండా జరిగిన ఉద్యమం ఇది. ఆధునిక పోరాటాలకు ఇదొక మోడల్. నిజానికి తెలంగాణ చరిత్ర పోరాటాలమయం. 1945లో సాయుధ పోరాటాన్ని జరపాల్సిన పరిస్థితుల్ని ఎదుర్కొన్నది తెలంగాణ. 1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు కూడా ఇక్కడ భావనాత్మక సంఘర్షణ తొణికిసలాడింది. 1948 సెప్టెంబర్ 17 విలీనం%–% ఇక్కడి ప్రజలకు ఒక గుర్తుంచుకోవలసిన రోజు. 1952 దాకా దాదాపు మిలిటరీ పరిపాలనే కొనసాగింది. ఇంకొక ప్రధాన ఘట్టం 1956లో ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావం. తదనంతరం 1957లో ముల్కీ ఉద్యమం కూడా విద్యావంతులను పట్టి కుదిపేసింది. దీని వైఫల్యసాక్ష్యంగా 1969లో 'జై తెలంగాణ' ఈ ప్రాంతాన్ని అట్టుడికేటట్టు చేసింది. 2000 సంవత్సరం నుంచి మొదలైన మలిదశ ఉద్యమం ఈ పోరాటాల మేలిమిని స్వీకరించిందన్నట్టుగా అత్యంత శాంతియుతంగా నడిచి, ఖచ్చితమైన లక్ష్యాన్ని చేరుకొని ఒక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడింది. అయితే తెలంగాణ ఎందుకు ఏర్పడిందో ఆ లక్ష్యసాధన తొవ్వలోనే నడుస్తున్నదా అని ప్రశ్నించుకోవలసిన అవసరం ఉంది. తెలంగాణ రాష్ట్రం వచ్చాక తెలంగాణ భాషకు న్యూనత లేకుండా పోయింది, గౌరవం పెరిగింది. ఏ సినిమాలలో తెలంగాణ భాష చిన్నతనానికి గురైందో, అదే తెలుగు సినిమాలలో తెలంగాణ భాషను హీరోలు కూడా మాట్లాడడం మొదలైంది. తెలంగాణ భాష ఉన్న సినిమాలే హిట్ అవ్వడం కూడా ఎవరూ కాదనలేని సత్యం. తెలంగాణలో ప్రపంచ తెలుగు మహాసభలు ఇక్కడి సాహిత్య వాతావరణాన్ని ఉద్దీపింపజేశాయి. భౌతికపరమైన అభివృద్ధిని కూడా గమనించవలసి ఉంది. హైదరాబాదు, దాని పరిసరాలలో రోడ్లు విస్తరించబడ్డాయి. ఫ్లైఓవర్లు నిర్మించబడ్డాయి. అండర్ పాస్‌లు కొత్తగా తొవ్వబడ్డాయి. ఇరవైనాలుగు గంటలు విద్యుత్ సరఫరా నిరాఘాటంగా జరిగింది. ఇవి కాకుండా ప్రధానంగా తెలంగాణ ఉద్యమం ముందుకు తీసుకు వచ్చిన ఒక నినాదం నీళ్లు, నిధులు, నియామకాలు. ఈ మూడు రంగాలలో ఆశించిన మేరకు అభివృద్ధి జరిగిందా అనే ప్రశ్నకు ఏకవాక్య సమాధానం లేదు. మిషన్ కాకతీయ లాంటి పథకాల ద్వారా చెరువులను కాలువ నీటితో నింపడం, వర్షపు నీటిని ఒడిసి పట్టుకోవడం జరిగింది. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచినీటి సరఫరా చేయాలనే ప్రయత్నం కొంతమేరకు సఫలీకృతమైంది. ఈ చిన్న విజయాలను అపహాస్యం చేసే విధంగా కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నది. ఇక నిధుల విషయానికి వస్తే రాష్ట్రంలోని ఆర్థిక వనరులన్నీ మన రాష్ట్రానికే వాడుకునే సౌకర్యం ఒకటి ఉందని సంతోషపడవచ్చు. కానీ కేవలం రూ.75 వేల కోట్ల అప్పుతో ఏర్పడ్డ తెలగాణ రాష్ట్రం, ఈ రోజు ఆరు లక్షల 70 వేల కోట్లకి చేరుకుందని తలుచుకున్న ప్రతి విద్యావంతుడు ప్రభుత్వాన్ని తప్పు పట్టాల్సిన పరిస్థితి వచ్చింది. ఆర్థిక అస్తవ్యస్తతను తప్పించుకోవడానికి ఉద్యోగుల విరమణ వయసును 58 నుంచి 61కి పెంచడం ఎవరూ కాదనలేని వాస్తవం. ఇక మూడవ ప్రధాన నినాదం నియామకాలు. సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, వెనుకబడిన తరగతుల, మైనారిటీల గురుకులాలు ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ విద్యను అందించే లక్ష్యంలో భాగంగా ఉపాధ్యాయులను, లెక్చరర్లను కొంతమందిని నియమించారు. నీటిపారుదల శాఖకు కొంతమంది సహాయ ఇంజనీర్లను కూడా నియమించారు. రెవెన్యూ శాఖను గ్రామస్థాయిలో తొలగించడంలో భాగంగా వ్యవసాయ శాఖకు వ్యవసాయ అధికారులను, వ్యవసాయ విస్తరణ అధికారులను కొంతమందిని నియమించారు. కానీ గ్రూపు వన్, టు, త్రీ నియామకాలు ఏవీ చేపట్టకపోవడం నిరుద్యోగ యువతకు అశనిపాతంగా మారింది. ఇప్పుడిప్పుడే గ్రూప్ వన్, టు, ఉద్యోగాలు నియమించే ప్రక్రియలో పురోగతి కనిపిస్తున్నది. ఏ స్థాయిలో ఉద్యమ ఆకాంక్షలు ఉండేవో ఆ స్థాయిలో అభివృద్ధి జరిగింది అని మాత్రం చెప్పలేం. లాభ నష్టాలతోపాటు ప్రత్యేకంగా చెప్పవలసిన ఇబ్బందికరమైన పరిస్థితులు కూడా రాష్ట్ర ఆవిర్భావానంతరమే సృష్టించబడ్డాయి. పది జిల్లాల తెలంగాణను 33 జిల్లాలుగా విభజించడం శాస్త్రీయ దృక్పథంతో చేసిన వికేంద్రీకరణ అనిపించుకుంటుందా అన్నది పెద్ద ప్రశ్న. పది మండలాలు కలిగిన ములుగు లాంటి జిల్లాలు, 30 మండలాలు కలిగిన నల్లగొండ లాంటి జిల్లాలకు ఒకే స్థాయి కలిగిన అధికార యంత్రాంగాన్ని నియమించడం ఎంత మేరకు సబబు? అన్ని జిల్లాలు చేసినప్పుడు వాటికి సరిపడా ఉద్యోగ నియామకాలు చేయలేదు. కేవలం 10 మండలాలు ఉన్న జిల్లాలకు కూడా అదే స్థాయి ఐడీఓసీలను నిర్మించడం ప్రజాధనాన్ని సద్వినియోగపరచడమేనా అనే ప్రశ్న కూడా ఉంది. గ్రామస్థాయి రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా తొలగించడం భవిష్యత్తులో మరిన్ని సమస్యలను తెచ్చే నిర్ణయం. ఇప్పుడు గ్రామానికి రెవెన్యూ రికార్డుల సజీవచిట్టా పహాణి లేదు. వాటిని నిర్వహించే వీఆర్ఓ లేదు. అటు గ్రామాధికారికి ఇటు తహసిల్దార్‌కు సహకరించే గ్రామ సేవకులు కూడా లేరు. ఇంతగా గ్రామ రెవెన్యూ వ్యవస్థను నిర్మూలించడం భారతదేశంలో ఇంకే రాష్ట్రంలోనూ జరగలేదు. దీన్ని పునర్నిర్మించడం కూడా అంత సులభం కాదు. ఇట్లా ఆలోచించినప్పుడు తెలంగాణ పరిపాలన మీద ప్రభుత్వాలు మరింత శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందని చెప్పక తప్పదు.

# ఆర్థిక వ్యవస్థపై అంకెల గారడీ




భారతదేశం 4 ట్రిలియన్ల డాలర్ల జిడిపి మార్క్‌ను దాటి, జపాన్‌ను అధిగమించి ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. ఇది గొప్ప విజయమని వేడుక చేసుకుంటున్నారు. కానీ నిశితంగా పరిశీలిస్తే ఆనందాన్ని తగ్గించే ముఖ్యమైన ఆర్థిక సవాళ్లు వెల్లడవుతాయి. ఈ వృద్ధి చేరిక గురించి ఎన్నో ప్రశ్నలు తలెత్తుతాయి. తక్కువ తలసరి జిడిపి ద్వారా దెబ్బతిన్న మైలురాయి భారతదేశం మొత్తం జిడిపి 1.4 బిలియన్లకు పైగా ఉన్న, అధిక జనాభాను ప్రతిబింబిస్తున్నప్పటికీ, దాని తలసరి జిడిపి వేరే కథను చెబుతుంది. భారతదేశం 2,878 డాలర్ల వద్ద ఉంది. జపాన్ 33,138 డాలర్లు, యుకె 55,000 డాలర్లు కంటే చాలా వెనుకబడి ఉంది. ఈ స్పష్టమైన అసమానత ఆర్థిక వృద్ధి ప్రయోజనాలు సగటు పౌరుడికి చేరడం లేదని, వ్యక్తిగత శ్రేయస్సు కోట్లాది మందికి అందుబాటులో లేదు. రైతాంగం, కార్మికులు, విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగస్థులు దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. ఆర్థికమాంద్యం సంకేతాలు ఇటీవల డేటాని పరిశీలిస్తే ఆందోళనకరమైన చిత్రాన్ని చిత్రీకరిస్తుంది. గృహ పొదుపులు ఫైనాన్షియల్ ఇయర్ 2020లో 11.61 లక్షల కోట్ల నుంచి ఫైనాన్షియల్ ఇయర్ 25లో 6.52 లక్షల కోట్లకు పడిపోయాయి. ఇది తగ్గిన ఆర్థిక భద్రతను సూచిస్తుంది. ఫైనాన్షియల్ ఇయర్ 25 లో బంగారంపై రుణాలు 71% పెరుగుదల చాలా మంది భారతీయులు ప్రాథమిక అవసరాలను తీర్చడానికి ఆస్తులు రద్దు చేస్తున్నారు అని సూచిస్తుంది. వినియోగదారు మార్కెట్ కూడా ఇబ్బందిపడుతున్నాయి. ఫైనాన్షియల్ ఇయర్ 2025లో ఆటో అమ్మకాలు 6% స్వల్పంగా పెరిగాయి. ద్విచక్ర వాహనం, వినియోగ వస్తువులు (ఎఫ్ఎంసిజి) అమ్మకాలలో మందగమనంతోపాటు, బలహీనమైన డిమాండ్‌ను సూచిస్తున్నాయి. ఆర్థిక బాధ, మానవ నష్టం ఈ సవాళ్ల మానవ నష్టం ఆందోళనకరమైనది. ఆర్థిక సంక్షోభం రోజుకు 19 ఆత్మహత్యలతో ముడిపడి ఉంది. ప్రతి గంటకు ఇద్దరు రైతులు తమ ప్రాణాలను బలిగొంటారు. ఈ గణాంకాలు వ్యవసాయంలో లోతుగా పాతుకుపోయిన సమస్యలను విస్తృతమైన ఆర్థిక ఒత్తిడిని సూచిస్తున్నాయి. అప్పు, నిరుద్యోగాన్ని పరిష్కరించడానికి లక్ష్యంగా చేసుకున్న జోక్యాల అవసరాన్ని నొక్కిచెబుతున్నాయి. మధ్యతరగతి పోరాటాలు, తక్కువ వేతనాలు భారతదేశ మధ్యతరగతి, తరచుగా ఆర్థిక వృద్ధికి ఇంజిన్‌గా పరిగణించబడుతుంది. తీవ్ర ఒత్తిడిలో ఉంది. సగటు మధ్య తరగతి ఆదాయం సంవత్సరానికి రూ. 2.6 లక్షలు (నెలకు రూ. 22,000). ఇది 1820లో వలస రాజ్యాల ముందు భారతదేశంతో పోల్చదగిన స్థాయి. ద్రవ్యోల్బణంతో కలిసిన ఈ స్తబ్దత కొనుగోలు శక్తిని తగ్గించింది. అదనంగా, భారతదేశం సగటు గంట వేతనం ప్రపంచవ్యాప్తంగా ఐదవ అత్యల్ప స్థానంలో ఉంది. ఇది నైపుణ్యం కలిగిన, నైపుణ్యం లేని కార్మికులను తక్కువ ఆదాయ చక్రంలో బంధిస్తుంది. వ్యవస్థాగత సమస్యలు కఠినమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. ఆర్థిక కథనం వ్యవస్థాగత సవాళ్లతో మరింత క్లిష్టంగా ఉంది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద ఉద్యోగాలకు పెరుగుతున్న డిమాండ్ గ్రామీణ ప్రాంతాల్లో నిరంతర నిరుద్యోగాన్ని సూచిస్తుంది. జనాభాలో దాదాపు 60% మంది 800 మిలియన్లకు పైగా భారతీయులకు ప్రభుత్వం ఉచిత రేషన్ పంపిణీ విస్తృతమైన పేదరికం, ఆహార అభద్రతను హైలైట్ చేస్తుంది. సమగ్ర వృద్ధికి పిలుపు భారతదేశంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడం గర్వకారణం అయినప్పటికీ, జీవన ప్రమాణాలను మెరుగుపరచకపోతే జిడిపి పరిమాణం మాత్రమే ఖాళీ కొలమానం అని నిపుణులు తెలుపుతున్నారు. ప్రజల శ్రేయస్సులో పురోగతికి సరైన అర్థం ఉండాలి. దేశంలో కోట్లాది మంది ప్రాథమిక అవసరాల కోసం పోరాడుతుంటే, దేశం నాలుగవ పెద్ద ఆర్థిక వ్యవస్థ అయింది అని సంబరపడాలా?.విధాన నిర్ణేతలు సమగ్ర వృద్ధిని నిర్ధారించడం, నాణ్యమైన ఉద్యోగాలను సృష్టించడం ఆదాయ అసమానతలను పరిష్కరించడం వంటి సవాలును ఎదుర్కొంటున్నారు. ఈ ప్రయత్నాలు లేకుండా, భారతదేశ ఆర్థిక మైలురాయి దాని పౌరుల వాస్తవాల నుండి డిస్‌కనెక్ట్ చేయబడిన గణాంకాలుగా మిగిలిపోయే ప్రమాదం ఉంది. ప్రజలకు విద్య, ఆరోగ్యం, ఆహారం, పర్యావరణం, మెరుగైన జీవనం, సాధికారత వైపు అడుగులు వేయకుండా కేవలం అంకెల గారడీ నమ్ముకొని సంబరపడితే తీవ్ర అనర్థాలకు దారితీస్తుంది. వాపును చూసుకొని బలమనుకుంటే అంతే సంగతి.

## అందరికీ అమృతాహారం పాలు

నేడు పాలు లేదా పాల ఉత్పత్తులు వినియోగించని కుటుంబాలు లేవు. భారత్‌లో పాల వాడకం ఓ వారసత్వ సంపదగా, ఆరోగ్య ప్రదాయినిగా, కుటుంబ సభ్యుల అమృతాహారంగా నేటికీ ప్రముఖ స్థానాన్ని పొందింది. పాలను నేరుగా తాగడం, టీ రూపంలో వాడడం, పెరుగు/మజ్జిగ అన్నంలో భాగం కావడం, పాల నుంచి తయారు చేసిన తీపి పదార్థాలను తినడం, పాలతో తయారైన శీతల పానీయాలు వాడడం, నెయ్యి లేదా వెన్న వినియోగించడం సర్వసాధారణంగా కనిపిస్తుంది. వైజ్ఞానిక శాస్త్రం, సుస్థిరాభివృద్ధి, సామాజిక ప్రభావం, డిజిటల్ విప్లవం, ఇన్నొవేషన్, ప్రజారోగ్య విభాగాల ప్రత్యక్ష ప్రభావం పాల ఉత్పత్తుల రంగాలపై పడుతున్నాయి. పాల ఉత్పత్తులు పెరగడంతో భారత్‌లో శ్వేత విప్లవం ఊపందుకుంది. నేడు శ్వేత విప్లవంతో పాటు హరిత, పరిశుభ్రత, భవిష్యత్తుకు అనుకూల అందుగులు పడుతున్నాయి. 1992లో ప్రపంచ పాల ఉత్పత్తి 524 మిలియన్ టన్నులు ఉండగా, 2024లో 979 మిలియన్ టన్నుల వరకు పెరిగింది. కేవలం భారత్‌లోనే 2023 - 24లో పాల ఉత్పత్తి 239.3 మిలియన్ టన్నులుగా నమోదు అవుతూ ప్రపంచంలోనే అత్యధిక పాల ఉత్పత్తి చేసే దేశంగా నిలుస్తున్నది. గత దశాబ్ద కాలంలో భారత్‌లో పాల తలసరి ఉత్పత్తి 48 శాతం పెరగడం గమనించారు. పాలను ఉత్పత్తి చేయడం, డైరీ ఉత్పత్తులను అందుబాటులోకి తేవడం, అన్ని వర్గాల ప్రజలకు, ముఖ్యంగా పేద పిల్లలకు పాలను అందుబాటులోకి తీసుకురావడం నిరంతరం జరగాలి. భారతీయుల భోజనంలో పాల పదార్థాలు ప్రధాన స్థానాన్ని ఆక్రమించాయి.

# కష్టపడితేనే ఉద్యోగ సాధన సాధ్యం


ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే యుటిఎఫ్ లక్ష్యం
డీఎస్సీ ఉచిత శిక్షణ ముగింపు సభలో యుటిఎఫ్ నాయకులు




**బద్వేల్ జూన్ 1 (ప్రజా జ్యోతి న్యూస్)** ప్రభుత్వం ఈనెల ఆరవ తేదీ నుంచి నిర్వహించే డీఎస్సీలో ఉపాధ్యాయ పోస్టులు సాధించాలంటే మరింత కష్టపడాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు పిలుపునిచ్చారు. ఆదివారం యుటిఎఫ్ భవన్ లో 40 రోజులపాటు డీఎస్సీ ఉచిత శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ముగింపు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏప్రిల్ 24 నుంచి డిఎస్సీ అభ్యర్థులకు ఎస్జీటీలో ఉచిత శిక్షణను యుటిఎఫ్ ఇచ్చిందని పేర్కొన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఉపాధ్యాయ పోస్టులు సాధించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ విద్య కనుమరుగయ్యే ప్రమాదం ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు యుటిఎఫ్ శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాలలు అందుబాటులో లేకుండా చేసి పేద, బడుగు, బలహీన వర్గాలకు విద్యను దూరం చేసే ప్రయత్నాలు ప్రస్తుత ప్రభుత్వాలు చేస్తున్నాయని ఆరోపించారు. విద్యను అందించే బాధ్యత నుంచి ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నదని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదని తెలిపారు. కారణాలు ఏమైనా ప్రస్తుత కూటమి ప్రభుత్వం డిఎస్సీ నిర్వహిస్తూ ఉన్నదని పేర్కొన్నారు. ప్రభుత్వ బడులను కాపాడుకోవడం కోసం, నవతరంలో చైతన్య స్ఫూర్తిని నింపేందుకు యుటిఎఫ్ ఈ ఉచిత కోచింగ్ నిర్వహించిందని తెలిపారు. వివిధ కోచింగ్ సెంటర్లలో శిక్షణ ఇచ్చే నిష్ణాతులైన ఫ్యాకల్టీ తో ఇక్కడ ఉచిత శిక్షణ ఇప్పించామని తెలిపారు. సహకరించిన వీరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇక్కడ శిక్షణ తీసుకున్న ప్రతి ఒక్కరూ ఉపాధ్యాయ పోస్టులు సాధించాలని తాము కోరుతున్నామన్నారు. శిక్షణ పొందిన అభ్యర్థులు ఉపాధ్యాయులుగా ఎంపికయ్యాక యుటిఎఫ్ లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుని ఉపాధ్యాయ పోస్టులు సాధించాలని, రాకపోయినా నిరుత్సాహ పడవద్దని చెప్పారు. ఉద్యోగం సాధించేవరకు నిరంతరం ప్రణాళికబద్ధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. తమపై తమకు నమ్మకం ఉంటే ఏదైనా సాధించవచ్చని వారు తెలిపారు. డీఎస్సీ పరీక్ష రాసేటప్పుడు ఎలాంటి తడబాటు పడవద్దని తెలిపారు. జిల్లాలో అనుకున్న స్థాయిలో కోచింగ్ సెంటర్లు లేవని, దీనిని దృష్టిలో పెట్టుకుని యుటిఎఫ్ ఉచిత కోచింగ్ ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. భవిష్యత్తు ఉపాధ్యాయులను యుటిఎఫ్ తయారు చేయాలని ఈ నిర్ణయం తీసుకున్నామని వారు పేర్కొన్నారు. సమిష్టి కృషితో 40 రోజులపాటు నిర్వహించిన శిక్షణ విజయవంతమైందని తెలిపారు. మరింత కష్టపడితే మీ శ్రమ వృధా కాదని చెప్పారు. యుటిఎఫ్ సహాధ్యక్షులు వై.రవికుమార్, జిల్లా కార్యదర్శి ఎస్.ఎజాజ్ అహ్మద్, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గోపీనాథ్ మాట్లాడుతూ ఉచిత శిక్షణ సాధ్యమవుతుందా అన్న సందేహంతో ముందడుగు వేశామని, చివరికి అభ్యర్థులకు తమ శక్తి మేర శిక్షణ ఇచ్చినట్లు తాము భావిస్తున్నామని తెలిపారు. పరీక్ష ప్రారంభమయ్యే వరకు గ్రాండ్ టెస్టులు నిర్వహిస్తూ ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.క్రిష్ణారెడ్డి, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్, ప్రధానోపాధ్యాయులు సి.వనజా రెడ్డి, ఉపాధ్యాయులు నరసింహారావు, శ్రీనివాసులాచారి, అభయ్, అనిల్ కుమార్, నరసింహులు, ప్రకాష్, బాష, గౌస్ పీర్, శిక్షణ తీసుకున్న అభ్యర్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం దిశగా పనిచేస్తున్నా మంత్రి రామానాయుడు






**పోడూరు, జూన్ 1,ప్రజాజ్యోతి న్యూస్** (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).అభివృద్ధి, సంక్షేమం దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర జనవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. రూ 4.24 కోట్లతో రెండు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన పాలకొల్లు నియోజకవర్గం లో నన్ను గెలిపించిన నా కుటుంబ సభ్యులైన ప్రజల రుణం తీర్చుకునేలా సంక్షేమంతో పాటు అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన తెలిపారు . పాలకొల్లు నియోజకవర్గం లో ఉల్లంపర్రు, మట్టపర్రు గ్రామాల్లో రూ 4.24 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు కూటమి నాయకులతో కలిసి ఆయన ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మట్టపర్రు గ్రామంలో జరిగిన బహిరంగ సభలో మంత్రి రామానాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 నెలల్లో 100 కోట్లకు పైగా అభివృద్ధి పనులు జరుగుతు న్నాయన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో గ్రామంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు తానే చేశానని, మళ్లీ ఇప్పుడు చేయబోతున్నట్లు చెప్పారు. గత జగన్ ఐదేళ్ల పాలనలో రూపాయి పని నోచుకోలేదు అన్నారు. ప్రధానంగా గ్రామంలో మట్టపర్రు ఛానల్ కు కాంక్రీట్ గోడ నిర్మాణ పనులను రూ 2.58కోట్లతో చేపడుతు న్నట్లు చెప్పారు. భవిష్యత్తులోనూ గ్రామ ప్రధాన రహదారి నిర్మాణం జరిగేందుకు మంత్రి రామానాయుడు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్,జడ్పీ చైర్మన్ గంట పద్మశ్రీ, ఎంపీపీ సబ్బితి సుమంగళి, సర్పంచ్ దొమ్మేటి శ్రీను, గొట్టుముక్కల సూర్యనారాయణరాజు, పితాని వెంకటేష్,కోడి విజయభాస్కర్, ఎల్లమిల్లి వెంకట్రావు,కుక్కల సత్యనారాయణ, దేవరపు దొరబాబు, రాంజీ అంబేద్కర్, కేత హరికృష్ణ, మైగాపుల శ్రీనివాసరావు, జుత్తిగ ప్రియా, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# హంద్రీనీవా ప్రాజెక్టు నిర్దేశించిన ప్రయోజనాలకు విఘాతం కలిగించే జీవో 404-405 రద్దు చేయాలి

**జలసాధన సమితి జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు గుంతకల్లు జూన్ 1 (ప్రజాజ్యోతి):** ఎన్డీఏ చంద్రబాబు నాయుడు ప్రభుత్వం 2024 డిసెంబర్ 3న హంద్రీనీవా ప్రాజెక్టుకు నిర్దేశించిన ప్రయోజనాలకు విఘాతం కలిగించేవిధంగా ఉన్న 404-405 జీవోలను అమలు చేశారని,తక్షణమే ఈ జీవోలను రద్దుచేసి, హంద్రీనీవా కాలువలను వెడల్పు చేయాలని అనంతపురం జిల్లా జలసాధన సమితి జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన ఆదివారం ఒపీడీఆర్ కార్యాలయంలో ఏర్పాటు విలేకరుల చేసిన సమావేశంలో మాట్లాడుతూ హంద్రీనీవా ప్రాజెక్టు ప్రయోజనాలకు సమాధి కట్టే కాలువ లైనింగ్ పనులు రద్దు చేయాలని, రోజుకు ఒక టిఎంసి ప్రవాహ సమర్ధానికి కాలువ వెడల్పు చేయాలని జలసాధన సమితి, సిపిఐ,సిపిఎం పార్టీలు వివిధ ప్రజా సంఘాలు, రైతులు,రైతు సంఘాలు ఉమ్మడి అనంతపు రం జిల్లాలో ఆందోళనలో చేపట్టాయి.అధికార పార్టీకి చెందిన మంత్రులు పయ్యావు ల కేశవ్,సవిత, సత్యకుమార్, శాసనసభ్యులు పరిటాల సునీత, ఎమ్మెస్ రాజు, కందికుంట ప్రసాద్ తదితరులు హంద్రీనీవా కాలువ లైనింగ్ చేయటం వల్ల భూగర్భ జలాలు తగ్గిపోతాయని,




లైనింగ్ కంటే కాలువలు విస్తరణతోనే మరింత మేలు జరుగుతుందని,తమ ఆందోళనను జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకెళ్లారని అందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తు న్నామని,రైతులకు నష్టం చేకూర్చే పనులను ఎట్టి పరిస్థితుల్లో చేపట్టబోము అని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రకటించారు. వీరి విజ్ఞప్తులను కూడా చంద్రబాబు పరిగణలోకి తీసుకోదని చెప్పకనే చెప్పినట్లు,2025 ఫిబ్రవరి 17 తేదీన పుట్టపర్తి వద్ద హంద్రీనీవా కాలువ దగ్గర పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డితో లైనింగ్ పదలకు భూమి పూజ చేయించారు.కావున తక్షణమే ఈ లైనింగ్ పనులను నిలుపుదల చేసి ప్రభుత్వం చెప్పిన విధంగానే ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రతి ఎకరాల సాగు భూమికి నీరు అందించే విధంగా హంద్రీనీవా కాలువను వెడల్పు చేసి ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రతి ఎకరాకు నీరు అందించే విధంగా హంద్రీనీవా కాలువ వెడల్పు చేసి రైతు ఆత్మహత్యలను ఆపాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఓ పి డి ఆర్ జిల్లా ఉపాధ్యక్షులు అడ్వకేట్ నాగరాజు, సిపిఐ ఎం.ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ డివిజన్ కార్యదర్శి సురేష్, నాయకులు జిలాన్, మస్తాన్ ,నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఈతేరు గ్రామంలో రేషన్ పంపిణీ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నాగభూషణకుమారి

**బాపట్ల జూన్ 1 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బాపట్ల నియోజకవర్గంలోని ఈతేరు గ్రామంలో రేషన్ సరుకుల పంపిణీ కార్యక్రమం శనివారం గ్రామ సచివాలయం ప్రాంగణంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీటీసీ నాగభూషణ్ కుమారి హాజరై, లబ్ధిదారులకు రేషన్ కిట్లు అందజేశారు.బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని ఆమె తెలిపారు. ప్రతి లబ్ధిదారుడికీ నాణ్యమైన రేషన్ సరుకులు సమయానికి అందేలా చూడాలని ఆమె సూచించారు. గ్రామ సర్పంచ్ మార్తమ్మ, రేషన్ డీలర్ ఈశ్వరమ్మ, గ్రామ ప్రముఖులు అందే పౌలు, సాంబయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామస్థుల నుండి మంచి స్పందన లభించిందని నిర్వాహకులు పేర్కొన్నారు.



## వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరణ.




**పాలకొల్లు. ప్రజాజ్యోతి జూన్ 1.** జూన్ 4న జరిగే వెన్నుపోటు దినం పోస్టర్ ను పాలకొల్లు నియోజకవర్గం వైస్సార్సీపీ పార్టీ ఆఫీస్ లో నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళి కృష్ణంరాజు ఆదివారం ఆవిష్కరించారు. పాలకొల్లు వైస్సార్సీపీ ఇన్ చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు గూడూరి ఉమాబాల, మెడిద జాన్సన్ యడ్ల తాతాజీ మండల అధ్యక్షులు, పి ఏసు రాజు , కొ్రపాటి వీరా స్వామి కోరాడ శ్రీనివాస్, వినుకొండ రవికుమార్ కర్రా జయ సరిత మద్దా చంద్ర కళ ,పార్టీ అనుబంధ విభాగలు అధ్యక్షులు,పాలకొల్లు నియోజకవర్గం వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చౌక ధర దుకాణాలను ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ మార్క్ ఫెడ్ డైరెక్టర్ ఆనేపు రామకృష్ణ



**(బూర్జ) ప్రజా జ్యోతి** రాష్ట్ర ప్రభుత్వం ఎండీయూ వ్యవస్థను రద్దుచేసి చౌక ధరల డిపోల వద్ద ప్రజా పంపిణీ వ్యవస్థ విధానాన్ని తీసికొని రావడంతో కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ఆంధ్రప్రదేశ్ మార్కెఫెడ్ డైరెక్టర్ ఆనేపు రామకృష్ణ పేర్కొన్నారు. బూర్జ మండలం పంచాయితీలో ఎమ్మెల్యే కూనరవికుమార్ ఆదేశాలతో రేషన్ డిపోల వద్ద పేదలకు నిత్యావసర సరుకుల పంపిణీని ప్రారంభించారు. అనంతరం స్థానిక నాయకులు, రెవెన్యూ అధికారులతో కలిసి గ్రామంలో వికలాంగులు,వృద్ధులకు నేరుగా వారి ఇంటి వద్ద నిత్యావసర సరుకుల పంపిణీ చేపట్టారు.ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం తీసికొచ్చిన ఎండియు వ్యవస్థ ద్వారా అనేక అక్రమాలు జరిగాయన్నారు.రేషన్ డిపోల వద్ద అధికారుల పర్యవేక్షణలో 15 రోజుల పాటు ఎటువంటి అక్రమాలు లేకుండా రేషన్ పంపిణీ జరుగుతుందన్నారు.రేషన్ డిపోల వద్ద నేటి నుండి 15 రోజులపాటు నిత్యావసర సరుకులు ప్రజలకు అందుబాటులో ఉంటాయ న్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీమండల ప్రధాన కార్యదర్శిగా మజ్జి భీమరాజు



**అనంతగిరి జూన్.1 ప్రజా జ్యోతి న్యూస్.** రిపోర్టర్.శంకర్. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాలు తోతెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గం ఇంచార్జ్ సివేరి దోన్ను దొరఆధ్వర్యంలో మండల కమిటీ ఎన్నికలలో భాగంగా అనంతగిరి మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా మజ్జి భీమరాజు ను నియమించడం జరిగిందని.అనంతగిరి మండలంతెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సో వెరీ సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా మండల ఉపాధ్యక్షులుగా పొండోయ్ జగన్ నునియమించడం జరిగిందని తెలిపారు.

## నిత్యావసర వస్తువుల పంపిణీ



**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్. వీరబాబు** ఈరోజు ప్రత్తిపాడు మండలం, ధర్మవరం గ్రామంలో రేషన్ షాపులను పునః ప్రారంభించి వృద్ధులకు, వికలాంగులకు వారి ఇంటివద్దనే నిత్యావసర వస్తువులను అందించిన గౌరవ శాసనసభ్యురాలు శ్రీమతి వరుపుల సత్య ప్రభ రాజా ఇకనుండి ఎవరికి ఏ ఇబ్బంది కలుగకుండా రేషన్ సరుకులు అందించడం జరుగుతుందని లబ్ధిదారులకు భరోసా కల్పించిన ఎమ్మెల్యే. నిత్యావసర వస్తువుల పంపిణీ అత్యంత పారదర్శకంగా జరగాలని, రేషన్ షాపులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని అధికాలను ఆదేశించిన ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతోపాటు మండల ఎన్డీయే కూటమి శ్రేణులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వెన్నుపోటు దినం పోస్టర్ను ఆవిష్కరించిన గోపి.




**పోడూరు జూన్ 1,ప్రజాజ్యోతి న్యూస్**(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ). పాలకొల్లు నియోజకవర్గం వైస్సార్సీపీ పార్టీ ఆఫీస్ లో పాలకొల్లు వైస్సార్సీపీ ఇంచార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు ఆధ్వర్యంలో 4జూన్ జరిగే వెన్నుపోటు దినం పోస్టర్ ను ఆవిష్కరణ చేసిన గోపి,నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళి కృష్ణంరాజు, గూడూరి ఉమాబాల ,మెడిద జాన్సన్ యడ్ల తాతాజీ , మండల అధ్యక్షులు, పి.ఏసు రాజు , కొ్రపాటి వీరస్వామి, కోరాడ శ్రీనివాస్ , వినుకొండ రవికుమార్,కర్రా జయ సరిత , మద్దా చంద్ర కళ ,పార్టీ అనుబంధ విభాగలు అధ్యక్షులు,పాలకొల్లు నియోజకవర్గం వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా బండిమ్మ తల్లి పండుగ





ఆకట్టుకున్న వేషధారణలు, పులి వేషాలు, తప్పిడ గళ్ళు..

**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము** శృంగవరపుకోట : సీతంపేట గ్రామ దేవత బండిమ్మ తల్లి పండుగ అంగరంగ వైభవంగా జరిగింది.బండిమ్మ తల్లి అనుపోత్సవం సందర్భముగా వచ్చిన భక్తులు ముందుగా గ్రామంలోని బండిమ్మ తల్లి పలు ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు దర్శించుకుని సంప్రదాయంగా పసుపు, కుంకుమలతో పాటు సందర్భంగా ఏర్పాటుచేసిన వేషధారణలు, నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి .బండిమ్మ తల్లి పండుగ పురస్కరించుకుని పలువురు తల్లిని దర్శించుకుని మరియు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఎస్సై గంగరాజు ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గ్రామంలో బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు.

# ఏలేశ్వరం నగర పంచాయితీలో రేషన్ దుకాణాలను ప్రారంభించిన కూటమి నాయకులు




**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** ప్రతిపాదు నియోజకవర్గం ఏలేశ్వరం, రాష్ట్ర ప్రభుత్వం ఎండీయూ వ్యవస్థను రద్దుచేసి చౌక ధరల డిపోల వద్ద ప్రజా పంపిణీ వ్యవస్థ విధానాన్ని తీసికొని రావడంతో కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమని బొదిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి పేర్కొన్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం, ఏలేశ్వరం నగర పంచాయితీలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశాలతో రేషన్ డిపోల వద్ద పేదలకు నిత్యావసర సరుకుల పంపిణీని ప్రారంభించారు.అనంతరం స్థానిక నాయకులు ,రెవెన్యూ అధికారులతో కలిసి గ్రామంలో వికలాంగులు, వృద్ధులకు నేరుగా వారి ఇంటి చేపట్టారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం తీసికొచ్చిన ఎండియు వ్యవస్థ ద్వారా అనేక అక్రమాలు జరిగాయన్నారు.రేషన్ డిపోల వద్ద అధికారుల పర్యవేక్షణలో 15 రోజుల పాటు ఎటువంటి అక్రమాలు లేకుండా రేషన్ పంపిణీ జరుగుతుందన్నారు. రేషన్ డిపోల వద్ద నేటి నుండి 15 రోజులపాటు నిత్యావసర సరుకులు ప్రజలకు అందుబాటులో ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు మూది నారాయణస్వామి,యువ నాయకులు బొదిరెడ్డి గోపి,గట్టెం వెంకటరమణ,రెడ్డి రాజు,కౌన్సిలర్లు పెంద్ర శ్రీను, కోణాల వెంకట రమణ, ఎండగుడి నాగబాబు, మామిడి శ్రీను,రెవెన్యూ, సివిల్ సప్లై శాఖల అధికారులు, ఎన్డీఏ కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్టీ ఆదేశాల మేరకే మండల కమిటీ నియామకం

(అధ్యక్షుడు సుబ్బారావు వెల్లడి)



**అనంతగిరి జూన్ 1. ప్రజా జ్యోతి న్యూస్** రిపోర్టర్ శంకర్. అనంతగిరి. జూన్. 1 ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్.శంకర్. మండలంలో నూతనంగా నియమించబడిన మండల పార్టీ అధ్యక్షు డు.ఉపాధ్యక్షు డు. ప్రధాన కార్యదర్శి మరియు ఇతర కార్యవర్గ సభ్యుల నియామకం. రాష్ట్ర తెలుగు దేశం పార్టీ మరియు. అరకు నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి దున్నుదొర ఆదేశాల మేరకే పార్టీ కమిటీ సభ్యుల నియమకాలు జరిగాయని అనంతగిరి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సోవేరి సుబ్బారావు వెల్లడించారు. వ్యక్తిగత నిర్ణయాలు ఉండవని పార్టీ నిర్ణయాలు ఆదేశాల మేరకే ప్రక్రియ జరుగుతుందని పార్టీ కార్యకర్తలు పార్టీ నాయకులు అభిమానులు గమనించాలని విజ్ఞప్తి చేశారు.

## తోలాపిలో ప్రారంభమైన రేషన్ షాపులు



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం, ఆమదాలవలస నియోజకవర్గం ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆదేశాల మేరకు పొందూరు మండలం తోలాపి గ్రామంలో రేషన్ షాపులను కూటమి నేతలు ప్రారంభించారు. ఈ షాపుల ద్వారా ప్రజలకు నిత్యావసర సరుకుల పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పునః ప్రారంభించిందన్నారు. ప్రజల పడుతున్న ఇబ్బందులకు,జరుగుతున్న అవినీతిని అడ్డుకునేందుకే రేషన్ షాపులు విధానాన్ని తిరిగి కూటమి ప్రభుత్వం పునః ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పొన్నాడ అప్పారావు , మాజీ ఎంపీటీసీ పప్పల అప్పల నాయుడు , మాజీ సర్పంచ్ దుంపల సత్యం , ఉప సర్పంచ్ శ్రీనివాస రావు , బొనిగి రమణ మూర్తి , పి.వి నరసింహ రావు , పి గంగాధర రావు , ఎం సింహాచలం , పొన్నాడ రామకృష్ణ , జనసేన ఉపాధ్యక్షులు పి బాలకృష్ణ , పి సతీష్ కుమార్ , సువ్వారి మురళీ కృష్ణ , వి.ఆర్. ఓ దివాకర రావు , డీలర్ పి అప్పల నరసయ్య , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


# చౌక దుకాణాలను పునః ప్రారంభించిన దేవనకొండ మాజీ ఎంపీపీ

దేవనకొండ మాజీ ఎంపీపీ కప్పట్రాళ్ల రామచంద్ర నాయుడు

**ప్రజా జ్యోతి దేవనకొండ** దేవనకొండ మండలం పరిధిలోని జిల్లేడు బుడుకల గ్రామలోని స్థానికంగా ఉన్న చౌక దుకానంను పత్తికొండ నియోజక వర్గ శాసన సభ సభ్యులు కెయి శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు,చౌక దుకాణంలో దేవనకొండ మాజీ ఎంపీపీ కప్పట్రాళ్ల రామచంద్ర నాయుడు ఆద్వర్యంలో దుకాణంను పునః ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఇంటింటికీ రేసన్ బియ్యాన్ని సరఫరా చేసేందుకు వాహనాలను వినియోగించిన విషయంలో రాష్ట్రానికి వేల కోట్లు నష్టం వచ్చిందని అటువంటి నష్టాన్ని కూటమి ప్రభుత్వం లో జరగకుండా ఉండేందుకు చౌక దుకాణం షాపుల్లోనే ప్రజలకు రేసన్ అందించేందుకు పౌర సరఫరాల శాఖ మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి,తదితర మంత్రి వర్గం నిర్ణయించినట్లు మాజీఎంపీపీ కప్పట్రాళ్ల రామచంద్ర నాయుడు,తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## వెన్నుపోటు దినం పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా



**బద్వేల్ జూన్ 1 (ప్రజా జ్యోతి న్యూస్)** స్థానిక పట్టణంలోని నెల్లూరు రోడ్డులో గల వైసీపీ కార్యాలయం నందు ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ గార్లు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు తమ నిరంకుశ, అరాచక విధానాలను పరిచయం చేసిందని. కూటమి పార్టీలు మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను భ్రమల్లో పెట్టి అధికారంలోకి వచ్చి జూన్ 4వ తేదీకి ఏడాది అవుతోందని ఒక్క ఎన్నికల హామీని కూడా పూర్తిగా అమలు చేయకుండా, అడ్డంగా ప్రజలను మోసం చేయడం చరిత్రలో ఎప్పుడూ జరిగి ఉండదని దానిని ప్రశ్నించకుండా రాష్ట్రంలో ప్రభుత్వమే భయోత్పాతాన్ని సృష్టించిన చరిత్ర కూడా ఎప్పుడూ ఎవరూ చూసి ఉండరన్నారు. అధికారంలోకి వచ్చిన తొలిరోజు నుంచే ఇచ్చిన హామీల అమలుకు శ్రీకారం చుడుతూ ఏడాదిలోనే తొంబై తొమ్మిదిశాతం అమలు చేసిన ఘనత వైయస్ జగన్‌దన్నారు. అలాగే విప్లవాత్మక వ్యవస్థలను సృష్టించి, ఆచరణలోకి తీసుకువచ్చి, ప్రజల వద్దకే సుపరిపాలనను తీసుకువెళ్ళి అందించి చరిత్ర సృష్టించారు. దానికి భిన్నంగా ఆ వ్యవస్థలను విధ్వంసం చేస్తూ, అరాచక పాలనను ఏడాదిలోనే చంద్రబాబు ప్రజలకు చవిచూపించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఎటువంటి దారుణాలకు పాల్పడవచ్చో కూడా చంద్రబాబు నిరూపించారు. చంద్రబాబు ఇచ్చిన హామీలపై ఆనాడే వైయస్ జగన్ స్పందిస్తూ, వాటిని అమలు చేసే ఉద్దేశం చంద్రబాబుకు లేదని, ప్రజలను మోసం చేయడానికే ఇటువంటి హామీలు ఇస్తున్నారని చాలా స్పష్టంగా చెప్పారు. అలాగేజూన్ 4వ తారీఖున జరగబోయే వెన్నుపోటు దినోత్సవ కార్యక్రమం బద్వేలు పట్టణంలోని ఎన్జీవో కాలనీ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్దనుండి ఆఫీస్ వరకు జరుగుతుందని ఈ ర్యాలీలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సాయి కృష్ణ, గోపాలస్వామి, మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు సుందర్ రామిరెడ్డి, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి రామసుబ్బారెడ్డి, జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులు రాజీవ్ భాష, జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రెటరీ రాళ్లపల్లి నరసింహులు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రెటరీ హరికృష్ణ రెడ్డి , జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు రమేష్ బాబు,రాష్ట్ర బూత్ కమిటీ ప్రధాన కార్యదర్శి యద్ధారెడ్డి ,మండల కన్వీనర్లు మల్లేశ్వర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బద్వేల్ మండల జడ్పిటిసి పోలి రెడ్డి, కోడూరు మండల జడ్పిటిసి దావీదు , బి కోడూరు మండలం సింగల్ విండో చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు శ్రీరాములు, చెన్న కృష్ణారెడ్డి, మాజీ ఫారెస్ట్ డైరెక్టర్ మల్లికార్జున్ రెడ్డి , మాధవరెడ్డి,మల్లికార్జున్ రెడ్డి, మౌలాలి, పుల్లయ్య, మల్లేష్, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపులు ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ పున ప్రారంభం

తాసిల్దార్ సాయిరాజ్




**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 1** రేషన్ షాపుల ద్వారా నిత్యవసరకు పంపిణీ పునః ప్రారంభం అయ్యిందని మండల తాసిల్దార్ సాయిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఏపీ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఒకటో తారీకు నుండి 15 తారీకు వరకు రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరుకులు అందుబాటులో ఉంటాయని, ఉదయం 8:00 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అలాగే సాయంత్రం 4:00 నుండి రాత్రి 8:00 గంటల వరకు లబ్ధిదారులు తమకు అనుకూలమైన సమయానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా రేషన్ తీసుకోవచ్చని ఆయన అన్నారు. 65 ఏళ్లు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు డీలర్లు ద్వారా ఇంటి వద్దకే రేషన్ పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కంభంపాటి. శ్రీనివాసరావు, వీఆర్వోలు గాంధీ, వినయ్, టిడిపి మండల అధ్యక్షుడు బొడ్డు. కృష్ణ, జనసేన మండల అధ్యక్షులు గునపర్తి. చిన్ని, సీనియర్ నాయకులు కొణతాల. ప్రసాద్, నీటి సంఘం అధ్యక్షులు పాదం. ప్రసాద్, బొరగం. వెంకటలక్ష్మి, వల్లభనేని. మంగతాయారు, ఎస్సీ సెల్ అధ్యక్షులు పిల్లి నాగరాజు, కుంచె దొరబాబు, మంగిన. కొండబాబు, రేషన్ డీలర్లు, గ్రామ ప్రజలు, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యాయత్నం నుండి యువకుడ్ని కాపాడిన పోలీసులు..

విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపీఎస్...



**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** విజయనగరం పట్టణం రామనారాయణ పరిసరాల్లో రైల్వే ట్రాక్ పై ఆత్మహత్యాయత్నం చేస్తున్న యువకుడ్ని వన్ టౌన్ సిఐ ఎస్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది జూన్ 1న కాపాడి, కౌన్సిలింగ్ చేసి, వాటి తల్లిదండ్రులకు అప్పగించారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. వివరాల్లోకి వెళ్లగా.. సాలూరు పట్టణానికి చెందిన యువకుడు మనస్తాపం చెంది, ఇంటి నుండి బైకుపై బయలుదేరి, విజయనగరం చేరుకొని, తాను ఆత్మహత్య చేసుకుంటానని, తన కోసం వెదకవద్దని ఫోనులో సమాచారం కుటుంబ సభ్యులకు అందించారు. యువకుని కుటుంబ సభ్యులు విషయాన్ని విజయనగరం వన్ టౌన్ సిఐ ఎస్.శ్రీనివాస్ కు ఫోనులో తెలుపగా, పోలీసులు తక్షణమే స్పందించి, ఫోను నంబరు ఆధారంగా యువకుడు ఉన్న ప్రాంతాన్ని గుర్తించారు. మరోవైపు యువకునితో ఫోనులో కుటుంబ సభ్యులతో మాట్లాడిస్తూ, మరో వైపు లొకేషన్ ఆధారంగా యువకుడ్ని రామనారాయణ సమీపంలోని రైల్వే ట్రాక్ వద్ద కూర్చొని, ఆత్మహత్యాయత్నంకు ప్రయత్నిస్తున్నట్లుగా గుర్తించారు. వెంటనే, వన్ టౌన్ సిఐ ఎస్.శ్రీనివాస్ మరియు సిబ్బంది పరుగున వెళ్లి, యువకుడ్ని రైల్వే ట్రాక్ నుండి బయటకు లాక్కొని, పోలీసు స్టేషన్ కు తీసుకొని వెళ్లి, కౌన్సిలింగ్ నిర్వహించారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. కౌన్సిలింగ్ తరువాత యువకుడ్ని వారి కుటుంబ సభ్యులకు అప్పగించారన్నారు. సమాచారం అందిన వెంటనే స్పందించి, యువకుడ్ని కాపాడిన వన్ టౌన్ సిఐ ఎస్.శ్రీనివాస్ మరియు ఇతర పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించారు

## వెన్నుపోటు దినం నిరసన పోస్టర్లు ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి



**గుంతకల్లు జూన్ 1 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై.వేంకటరామిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో కూటమి ప్రభుత్వ అక్రమ,అన్యాయ, నిరంకుశ, పరిపాలనకు నిరసనగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 4వ తేదీన జరగబోయే వెన్నుపోటు దినం కార్యక్రమం పోస్టర్ లను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు నియోజకవర్గం సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వై.వేంకటరామిరెడ్డి ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతి రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ భవాని,మాజి మున్సిపల్ చైర్మన్ జింకల రామాంజనేయులు,కౌన్సిలర్ లింగన్న,సుమో భాషా,వార్డ్ ఇంచార్జులు శేఖర్,ఏల్లప్ప, సీనియర్ నాయకులు నూర్ నిజామి, ఆర్ డి జె భాషా,గుంతకల్లు పట్టణం అధ్యక్షుడు ఎం డి ఆర్ ఖలిల్,ఉపాధ్యక్షు లు తిమ్మప్ప,మండల అధ్యక్షులు బి.రాము,పార్టీ అనుబంధ విభాగాల నియోజకవర్గం అధ్యక్షులు, యుగేందర్ రెడ్డి, తిక్కస్వామి, అబ్దుల్ భాసిద్,కోనకోండ్ల అంజి, నరప్ప, వంశి, బాబూరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పని చేసే ప్రభుత్వానికి పనిచేయని ప్రభుత్వానికి తేడాని ప్రజలు గుర్తిస్తున్నారు



మట్టపర్రు పంట కాలువ రిటర్నింగ్ వాల్ శంఖుస్థాపనలో మంత్రి నిమ్మల రామానాయుడు



**పోడూరు జూన్ 1 వజ్రభారతి ప్రతినిధి** (కొట్టి రామం) పని చేసే ప్రభుత్వానికి పనిచేయని ప్రభుత్వానికి తేడాని ప్రజలు గుర్తిస్తున్నారని అదేవిధంగా పని చేసే వ్యక్తులకు పని చేయని వ్యక్తులకు తేడాను గమనించాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పోడూరు మండలం మట్టపర్రు గ్రామంలోని పెదపాలెం పంట కాలువకు రెండు కోట్ల 58 లక్షల 20వేల వ్యయంతో నిర్మిస్తున్న పంట కాలువ రిటైనింగ్ వాల్ నిర్మాణానికి రోడ్డు వెడల్పు మట్టిపూడిక తీత పనులకు ఆదివారం మంత్రి నిమ్మల రామానాయుడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి నిమ్మల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత ఈ పది నెలల కాలంలోనూ మట్టపర్రులో మూడు కోట్ల 90 లక్షల రూపాయలు విలువైన అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. పంట కాలువకు రిటర్నింగ్ వాల్ కు 2కోట్ల 50లక్షల 20వేలు, తాగు నీటి కోసం కోటి మూడు లక్షల వ్యయం తో జలజీవన్ ప్రాజెక్ట్ను 30 లక్షలతో సిసి రోడ్లు నిర్మాణము వంటి అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. మట్టపర్రుకు గత ఐదేళ్లుగా వైసిపి ప్రభుత్వం చేసింది శూన్యమని అన్నారు. ఏమైనా చేశారా అంటే వైసీపీ నాయకులు 25000 నుంచి 50 వేల వరకు తీసుకొని ఇంటి పట్టాలు ఇచ్చారన్నారు. మట్టపర్రునుండి పాలకొల్లు మార్టేరు రోడ్డుకు చేరు మెయిన్ రోడ్డు నిర్మాణానికి గతంలో 65 లక్షలు మంజూరు చేసానని ప్రభుత్వం మారిన తర్వాత వైసిపి ప్రభుత్వంలో రోడ్డు నిర్మాణం పని జరగలేదని అన్నారు. తిరిగి తాను మంత్రి అయినందున ఆ రోడ్డు పూర్తి చేసే బాధ్యత నాది అని మంత్రి నిమ్మల హామీ ఇచ్చారు. రోడ్డు నిర్మాణానికి నిధులు పంచాయతీరాజ్ శాఖ నుంచి రావాలని అందువలన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఈ రోడ్డు దుస్థితి గురించి చెప్పడం జరిగిందని ఆయన అన్నారు. నక్కల డ్రైన్ ఏటిగట్టు పటిష్టతకు చర్యలు తీసుకోకుండా ఐదేళ్లపాటు గత ప్రభుత్వం నిద్రపోయిందనిఅన్నారు. ఏటి గట్ల పటిష్టతకు, గేట్ల తలుపుల మరమ్మతులకు 8కోట్ల రూపాయలు మంజూరు చెయ్యటం జరిగిందన్నారు. రైతులు తమ ధాన్యం బస్తాలు తెచ్చుకోవడానికి వీలు లేని పరిస్థితుల్లో ఉన్న పుంత రోడ్లన్నింటికీ గ్రావెల్ రోడ్లు మంజూరు చేస్తున్నామన్నారు. నియమిస్తున్న 14 కోట్లతో చేపట్టామన్నారు. దీనివలన వర్షాకాలం కొన్ని వార్డులు నీటి ముంపు నుండి బయటపడతాయాని మంత్రి నిమ్మల పేర్కొన్నారు. సభలో పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్మన్ గంటా పద్మశ్రీ మాట్లాడుతూ మంత్రి నిమ్మల రామానాయుడు నియోజకవర్గ అభివృద్ధి కి ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కష్టపడి పనిచేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు చేపడుతూ నియోజకవర్గం లో సమస్యలను మన సమస్యలుగా భావించి పరిష్కారం చేయిస్తున్నారన్నారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ మాట్లాడుతూ గత ప్రభుత్వము రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని ప్రభుత్వం అభివృద్ధి వైపు నడిపిస్తున్నదని అన్నారు. గ్రామ సర్పంచ్ దొమ్మేటి శ్రీను మాట్లాడుతూ మట్టపర్రు గ్రామ ప్రజలు ఎప్పుడూ తెలుగుదేశం పార్టీని వెన్నంటి ఉంటున్నారని అదేవిధంగా గత మూడు పర్యాయాలుగా పాలకొల్లు ఎమ్మెల్యేగా నిమ్మల రామానాయుడు విజయం సాధించడంలో తమ వంతు మెజార్టీ ఇచ్చారన్నారు. అందువలన మంత్రి నిమ్మల మట్టపర్రుకు ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. మట్టపర్రులో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తున్నారని అన్నారు మెయిన్ రోడ్డు నిర్మాణానికి వీలైనంత త్వరలో నిధులు మంజూరు చేయిస్తారన్న ఆశాబావాన్ని ఆయన వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులలో మట్టపర్రుకు ప్రాధాన్యతనిస్తున్నందుకు గ్రామ ప్రజల తరపున ఆయన మంత్రి నిమ్మల రామానాయుడు కు సభాముఖంగా సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు జనసేన మండల అధ్యక్షుడు వెంకట్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రము అభివృద్ధి చెందుతున్నదని పాలకొల్లు నియోజకవర్గాన్ని అదే రీతిలో మంత్రి నిమ్మల అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఎక్కడికక్కడ రోడ్ల నిర్మాణములు, ఇతర అభివృద్ధి పనులు చేపడుతున్నదని ప్రభుత్వ పాలన అంటే ఇది రా.. కళ్ళు తెరిచి చూడండి రా..అని వైసిపి నాయకులకు కూటమి నాయకులు కార్యకర్తలు తెలియజెప్పాలని ఆయన అన్నారు పాలకొల్లు వాటర్ డిస్ట్రిబ్యూషన్ కమిటీ చైర్మన్ పి రామభద్రరాజు మండల టిడిపి అధ్యక్షుడు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు పెనుమదం జిన్నూరు నీటి సంఘం అధ్యక్షులు దేవరపు దొరబాబు దేవళ్ల రామకోటి ఎంపీపీ సబ్బితి సుమంగళి ఎంపీడీఓ బి యల్ మంగాకుమారి నియోజకవర్గ నాయకులు కోడి విజయభాస్కర్, పెచ్చెట్టి బాబు జి వెంకటేశ్వర స్థానిక టిడిపి నాయకులు కుక్కల సత్యనారాయణ యళ్లమిల్లి వెంకట్రావు కేతా హరి మైగాపుల శ్రీను తంగెళ్ల విష్ణు టిడిపి జనసేన బిజెపి నాయకులు వివిధ శాఖల అధికారులు ఈ సభలో పాల్గొన్నారు.

## కొంగల వీడు జాతర మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ



**బద్వేల్ జూన్ 1 (ప్రజా జ్యోతి న్యూస్)** ఈరోజు బద్వేల్ మండలం కొంగల వీడు గ్రామంలో జరిగిన జాతర మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, బిజెపి నాయకులు బొజ్జ రోశన్నతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు, జాతర మహోత్సవానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మతో పాటు పలువురు నాయకులకు టిడిపి సీనియర్ నాయకులు ప్రముఖ కాంట్రాక్టర్ అన్నపురెడ్డి రమణారెడ్డి శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యులు ఆహ్వానం పలికి అనంతరం శాలువాతో సత్కరించారు, అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక విందులో పాల్గొన్నారు. టిడిపి నాయకులు మాజీ ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, రవికుమార్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, పల్లె శేఖర్ రెడ్డి, పరిద్, తోపాటు నాయకులు పాల్గొన్నారు.

## ఆటోల మీద పిసి నెంబర్ తప్పనిసరిగా ఉండాలి

వాహనాల తనిఖీలో అర్బన్ సీఐ రాజగోపాల్



**బద్వేల్ జూన్ 1 (ప్రజా జ్యోతి న్యూస్)** స్థానిక పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో ఆదివారం సాయంత్రం అర్బన్ సీఐ రాజగోపాల్ తమ పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించారు,ఈ సందర్భంగా సిఐ రాజగోపాల్ మాట్లాడుతూ బద్వేల్ ప్రాంతంలో తిరిగే ఆటో వారు ప్రతి ఒక్కరు ఆటోపై పిసీ నెంబర్ తప్పనిసరిగా ఉండాలన్నారు, ఆటో డ్రైవర్ ప్రతి ఒక్కరు యూనిఫామ్ ధరించి ఆటోలు నడపాలన్నారు, రోడ్లపై ఎక్కడపడితే అక్కడ నిలిపి ట్రాఫిక్ అంతరాయానికి గురవుతే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు, ప్రయానికులు ను ఎక్కించుకునేటప్పుడు దించేటప్పుడు నెమ్మదిగా చూసుకొని వాహనాలను నడపాలన్నారు, వాహనాలకు సంబంధించిన రికార్డును ఎప్పటికప్పుడు సరి చుసుకుంటూ ఉండాలన్నారు, డ్రైవింగ్ లైసెన్స్ ఆర్ సి లాంటివి లేకపోతే వారిపై జరిమానా తప్పదన్నారు, అలాగే మొబైల్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకటసుబ్బయ్య, పోలీస్ సిబ్బంది నాగరాజా, ప్రసాద్, ప్రకాష్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

## మెట్టెక్కివలస లో రేషన్ షాపులు ప్రారంభం





**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :** ఆముదాలవలస మున్సిపాలిటీ పరిధి మెట్టెక్కివలసలో 9, 10 ,11 వార్డు లలో ఆముదాలవలస నియోజకవర్గ ఎమ్మెల్యే ,రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ ఆదేశాల మేరకు కొత్తగా ఏర్పడిన రేషన్ డిపోలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదలవలస రమేష్ ,మూడు వార్డులు ఇన్చార్జ్ ఎన్ని శ్రీదేవి వినియోగదారులకు నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మూడు వార్డులో నాయకులు, కార్యకర్తలు రఘు బలివాడ వెంకటరమణమూర్తి అన్నిపు కృష్ణ కాంత్ బమ్మిడి రాజేంద్ర మహేష్ సూర్యనారాయణ బరాటం వైకుంఠరావు , మురళి రీసు ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ హాల్ టికెట్ల డౌన్లోడ్ సమస్యను వెంటనే పరిష్కరించాలి

డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని



**బద్వేల్ జూన్ 1 (ప్రజా జ్యోతి న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ హాల్ టికెట్లను మే 30వ తేదీ నుండి డౌన్లోడ్ చేసుకోమని తెలియజేసింది. కానీ రకరకాల సమస్యల వల్ల 31వ తేదీ ఉదయం నుండి డౌన్లోడ్ అవుతున్నాయి కానీ అభ్యర్థులకు హాల్ టికెట్ డౌన్లోడ్ లో సమస్యలు తలెత్తుతున్నాయని ఎటువంటి సమస్యలు లేకుండా ప్రభుత్వం సవరించి అప్లై చేసుకున్న అందరికీ హాల్ టికెట్లు ఇవ్వాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని తెలిపారు. ఆదివారం బద్వేల్ పట్టణంలోని డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ. హాల్ టికెట్లు రెండు,మూడు సబ్జెక్టులు అప్లై చేసుకున్నవారికి ఒకటే వస్తుందని సర్వర్ యు హావ్ మే నాట్ సెలెక్ట్ ఎనీ పోస్ట్ అని చాలామందికి చూయించడం జరుగుతున్నదని తెలిపారు. అయితే డీఎస్సీ అభ్యర్థులు ఒకటి కంటే ఎక్కువ పోస్టులకు అప్లై చేసుకున్న వారికి ఒక పోస్టుకు మాత్రమే తేదీ సమయం చూపిస్తుంది. మిగిలిన పోస్టులకు హాల్ టికెట్లో ఎప్పుడు పరీక్ష ఉంటుంది సెంటరు సమయం వివరాలు తెలియట్లేదు అన్నారు. కావున వెంటనే అప్లై చేసుకున్న అభ్యర్థులందరికీ అన్నీ పరీక్షలకు హాల్ టికెట్లు ప్రభుత్వము అందుబాటులో పెట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విద్యాశాఖ పదవ తరగతి పరీక్ష ఫలితాలలో కూడా తప్పులు దొర్లినట్టు రీవాల్యుయేషన్ తర్వాత తెలిసింది. అలాగే 45 రోజుల్లో పరీక్ష పెట్టడానికి సిద్ధపడిన ప్రభుత్వానికి కనీసం హాల్ టికెట్లను సిద్ధం చేసి వెబ్ సైట్ లో ఉంచడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. విద్యాశాఖ తప్పులు తడకల వల్ల ఇప్పటికే పర్సంటేజ్ సమస్యతో, వయస్సు సమస్యతో రాష్ట్రంలో లక్షలాదిమంది డీఎస్సీ పరీక్ష రాసుకునే అవకాశాన్ని కోల్పోయారని ఆరోపించారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్, ఎస్కేఆదిల్, జిల్లా నాయకులు ఎస్ ప్రవీణ్ కుమార్, పట్టణ నాయకులు ప్రసాద్, నరసింహ ,తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా రేషన్ వ్యవస్థ

ప్రభుత్వ షెడ్యూల్ ప్రకారం ప్రతీరోజూ సరుకులు పంపిణీ చేయాలి

వికలాంగులకు , వృద్ధులకు ఇంటి వద్దకే సరుకులు

డీలర్ లకు ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే కూన రవికుమార్



**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్:** కూటమి హయంలో రేషన్ వ్యవస్థ పారదర్శకంగా నిలుస్తుందని ఆమదాలవలస ఎమ్మెల్యే,రాష్ట్ర పి. యూ .సి చైర్మెన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస నియోజకవర్గంలో నూతన రేషన్ షాపులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలో శివన్నారాయణ క్వార్టర్స్ లో రేషన్ షాపులను ప్రారంభించి మాట్లాడారు . రేషన్ కార్డు లబ్దిదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ,అన్ని నిత్యావసర సరుకులు లబ్దిదారులకు అందేలా చూడాలని సూచించారు. వికలాంగులకు ,వృద్దులకు ఇంటి వద్దకే వెళ్ళి సరుకులను పంపిణీ చేయాలని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ప్రతీ రోజూ పంపిణీ చేయాలని ఎటువంటి అక్రమాలు జరగకుండా చూసుకోవాలని డీలర్ లకు ఆదేశించారు. సాంకేతిక సమస్య వచ్చినప్పుడు లబ్దిదారులు రేషన్ డీలర్లకు సహకరించాలని కోరారు. ప్రజల జీవన ఉపాధికి ఊతమిస్తూ రేషన్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా చేయాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. రేషన్ సరుకులు వద్దనుకునే వారు డి.బి.టి పద్ధతిలో నగదు పొందవచ్చునని తెలిపారు. ఈ దుకాణాల ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు , తిరిగి సాయంత్రం 4 నుండి రాత్రి 8 వరకు తెరచి ఉంటాయన్నారు. పేద ప్రజలకు అందించే చౌక ధరల రేషన్ దుకాణాలను మూసేసి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇంటింటికీ అందజేస్తామని గొప్పలు చెప్పారే తప్ప ఆచరించలేదని ఆరోపించారు. ఏదో ఒక జంక్షన్ లో వాహనాలు నిలిపి వేసి ఇంటింటికీ ఇవ్వడం మానేసి ఒకటి రెండు రోజులు మాత్రమే ఇచ్చేవారని దీంతో చాలా మందికి సక్రమంగా రేషన్ సరుకులు అందేవి కాదన్నారు. దీంతో రేషన్ వాహనాలు ఎప్పుడు వాస్తాయో తెలియక ఎంతో మంది కూలి పనులు మానేసి ఉద్యోగం మానేసి వేచి చూడాల్సిన పరిస్థితులు ఎదురయ్యేవి. వీటితో పాటు రేషన్ సరుకుల విషయంలో జరుగుతున్న అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు చౌక ధరల దుకాణాలను అమలులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సబ్సిడీ వేరుశనగ విత్తన రిజిస్ట్రేషన్ ప్రారంభం

లిమండల వ్యవసాయ అధికారి ఏవో పవన్ కుమార్



ప్రజా జ్యోతి తుగ్గలి : తుగ్గలి మండలం లోని రైతులకు తెలియజేయడమేమనగా మండలానికి 1605 క్వింటల్ వేరుశనగ, 30 క్వింటాల్ కందులు, 11 క్వింటాల్ మినుములు, 5 క్వింటాల్ కొర్రలు మరియు 1 క్వింటాల్ పచ్చిరొట్ట ఎరువు విత్తనాలు కేటాయించడం జరిగినది. కనుక రైతులందరూ రేపటినుండి అనగా 02.06.2025 వ తేదీన స్థానిక రైతు సేవ కేంద్రంని సంప్రదించి ప్రభుత్వ సబ్సిడీ వేరుశెనగ విత్తనము కోసం రిజిస్ట్రేషన్ చేసుకోగలరు. క్వింటా కు మొత్తం ధర -9300/- సబ్సిడీ ధర -3720/- రూపాయలు. రైతులు చెలించాల్సిన ధర 5580/- రూపాయలు. గరిష్టంగా 90కేజీలు విత్తనం ఇవ్వబడును.

## కేశవదాసుపురంలో తీరనున్న కరెంట్ కష్టాలు



పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ : పొందూరు మండలం కేశవదాసుపురం లో ఎన్నో ఏళ్ల సమస్యగా మారిన కరెంట్ కష్టాలు త్వరలో తీరనున్నాయి. స్థానిక ఆమదాలవలస నియోజకవర్గం ఎమ్మెల్యే ,రాష్ట్ర పి. యు.సి చైర్మెన్ కూన రవికుమార్ ఆదేశాల మేరకు జిల్లా టి.ఎన్.టి.యు.సి అధ్యక్షుడు , మండల యూనిట్ ఇంచార్జీ గాడు నారాయణ రావు ఆధ్వర్యం లో కేశవదాసుపురం లో నిత్యం సమస్య గా ఉన్న కరెంట్ కష్టాలు తీరనున్నాయి . కొత్త ట్రాన్స్ఫార్మర్ ను అమర్చి సరిపడేంత కరెంట్ ను అందించనున్నారు.. ఈ సందర్భంగా ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నా తమ సమస్యపై దృష్టి పెట్టి పరిష్కారం కల్పిస్తున్న ఎమ్మెల్యే కూన రవికుమార్ కు , టి.ఎన్.టి. యూ.సి అధ్యక్షులు గాడు నారాయణ రావు కు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

# కూటమి ప్రభుత్వంలో రేషన్ పంపిణీ పారదర్శకంగా అమలవుతుంది

గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలకు ఇక చెల్లు.

భగ్గేశ్వరంలో రేషన్ దుకాణం ను ప్రారంభించిన కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర మంత్రి రామానాయుడు.



**పాలకొల్లు పాలకొల్లు పాలకొల్లు పాలకొల్లు జూన్ 1 ప్రజా జ్యోతి** గ్రామం కొట్టి గ్రామం రాష్ట్రంలో ఇకనుంచి రేషన్ దుకాణాల వద్ద జరిగే రేషన్ సరుకుల పంపిణీ పారదర్శకంగా జరుగుతుందని, రేషన్ పంపిణీలో గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలకు ఇక చోటు ఉండదని కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు లు తెలిపారు. పాలకొల్లు మండలం భగ్గేశ్వరం గ్రామంలో రేషన్ దుకాణమును ఇరువురు మంత్రులు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి రామానాయుడు మాట్లాడుతూ రేషన్ పంపిణీలో ఎటువంటి అక్రమాలు జరిగినా,తూకం లో తేడాలు ఉన్నా, ఎటువంటి ఫిర్యాదు వచ్చినా సంబంధిత డీలర్ పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రేషన్ డీలర్లు సేవాభావంతో రేషన్ సరుకులను సక్రమంగా అందజేయాలని మంత్రి నిమ్మల సూచించారు. పేద, మధ్యతరగతి వర్గాలకు ఇకనుంచి రేషన్ దుకాణాల్లోనే నిత్యవసర సరుకులు అందేలా వెసులుబాటు తీసుకొచ్చామన్నారు. గత జగన్ ప్రభుత్వంలో వ్యాను ద్వారా ఇంటి వద్దకే సరుకులు పంపిణీ విధానం అమలకు నోచుకోలేదన్నారు. వ్యాను ను ఒక సెంటర్లో నిలిపి అక్కడే అందరికీ పంపిణీ జరిగేది. రాకపోతే ఎగ్గొట్టేవారన్నారు.సరుకులు తీసుకోవాలంటే పనులు మానుకొని వ్యాను కోసం ఎప్పుడు వస్తుందోనని ఎదురు చూడాల్సి వచ్చేదని ఇక అటువంటి బాధలు ఉండవన్నారు.గత ప్రభుత్వంలో రేషన్ వ్యానుల పేరుతో బియ్యం అక్రమాలతోపాటు కోట్లాది రూపాయలు పక్కదోవకు మళ్లించారన్నారు. చంద్రబాబు పేదలు మధ్యతరగతి వర్గాలకు ఎటువంటి బాధలు ఉండకూడదని రేషన్ దుకాణాల్లోనే సరుకులు పంపిణీకి నిర్ణయం తీసుకున్నారని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ విధానంతో రేషన్ అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని చెప్పారు. నేటి నుంచి రేషన్ దుకాణాల్లోసరుకులు ఎప్పుడు కావాలంటే అప్పుడే తెచ్చుకోవచ్చన్నారు. 65 ఏళ్లు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దనే సరుకులు పంపిణీ చేస్తామన్నారు.రాష్ట్రంలో 29 వేల 796 చౌక ధరల దుకాణాల ద్వారా కోటి 46 లక్షల మందికి సరుకుల లబ్ధి చేకూరుతుందన్నారు. గ్రామంలో అభివృద్ధి పనులను గత టిడిపి ప్రభుత్వం లోనే జరిగాయని గత ప్రభుత్వ ఐదేళ్లలో రూపాయి పని నోచుకోలేదు అన్నారు. మళ్లీ కూటమి ప్రభుత్వంలో జరుగుతాయి అంటూ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో రేషన్ బియ్యంతో పాటు మహిళలకు చీరలు అందజేశారు.

మా ఊరు భగ్గేశ్వరం- మంత్రి శ్రీనివాస వర్మ. తమ ఊరు భగ్గేశ్వరమని తమ తండ్రి ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగారని. ఉద్యోగంతో భీమవరంలో స్థిరపడ్డామని కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ తెలిపారు. వారి తాత స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి ఏడేళ్లు జైలు శిక్షను అనుభవించారని భగ్గేశ్వరం బాపిరాజుగా పేరు పొందారంటూ గ్రామం తో ఉన్న అనుబంధాన్ని కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ గుర్తుకు తెచ్చుకున్నారు. . మా తాత, నాన్నల స్ఫూర్తితో ఈ ఊరి అభివృద్ధికి మంత్రి రామానాయుడు తో కలిసి పూర్తి సహకారం అందిస్తానంటూ హామీ ఇచ్చారు. ప్రధానంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణంతోపాటు తాగునీరు, రోడ్లు, డ్రైన్లు వంటి వాటికి ప్రాధాన్యతను ఇస్తానన్నారు. రాష్ట్రంలో 175 నియోజకవర్గ ఎమ్మెల్యేలలో మంత్రి రామానాయుడు ముందుంటారని నియోజకవర్గ అభివృద్ధితోపాటు ప్రజలతో మమేకమై నిరంతరం పనిచేస్తారని కితాబిచ్చారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ మాట్లాడుతూ రేషన్ పంపిణీలో వైసిపి ప్రభుత్వం లో కోట్ల రూపాయల అవినీతి అక్రమాలు జరిగాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల జడ్పీ చైర్మన్ గంటా శ్రీ పద్మ, ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, నర్సాపురం ఆర్డీవో దాసిరాజు, నాయకులు కోడి విజయభాస్కర్, పాముల రజిని, బోనం చినబాబు , యర్రంశెట్టి పద్మారావు, పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, మామిడి శెట్టి పెద్దిరాజు, బొప్పన హరికిషోర్, పీతల శ్రీనివాస్ కాసకోటి వీరభద్రరావు, నిల్ల వీరభద్రం దొంగ బాబాయి, కుక్కలు దుర్గాప్రసాద్, కుక్కలు సత్యనారాయణ, పెచ్చెట్టి నాని, అందే లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ తర్వాత కూడా క్రమశిక్షణతో

**బాపట్ల, జూన్ 1 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ఉద్యోగ విరమణ తర్వాత కూడా క్రమశిక్షణను పాటిస్తూ తన కుటుంబాన్ని ఉన్నతమైన స్థానంలో నిలబెట్టుకున్న ముజఫర్ ఆదర్శప్రాయుడని రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు కొనియాడారు. స్టేట్ బ్యాంక్ ఉద్యోగి గా ఉద్యోగ విరమణ పొందుతున్న మాజీ సైనికులు ముజఫర్ కు ఈ సందర్భంగా ఆయన శు భాకాంక్షలు తెలిపారు. స్టేట్ బ్యాంక్ ఉద్యోగి గా బాధ్యతలు నిర్వహిస్తూ, ఉద్యోగ విరమణ చేస్తున్న సీనియర్ మాజీ సైనికుడు ముజఫర్ ఉద్యోగ విరమణ సన్మాన సభ బాపట్ల లోని కాపు కళ్యాణ మండపంలో ఆదివారం జరిగింది. కార్యక్రమంలో తాంద్ర సాంబశివరావు మాట్లాడుతూ మిలిటరీ క్రమశిక్షణను అనుసరించే ప్రతి మాజీ సైనికుడు ముజఫర్ లాగానే తన జీవితకాలంలో విజేత అవుతారని అన్నారు. బాపట్ల అసోసియేషన్ వ్యవస్థాపకులలో ఒకరైన ముజఫర్ తో బాపట్ల అసోసియేషన్ సభ్యులకు ఉన్న సత్సంబంధాలను తెలియ జేసి, పుష్ప గుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్



కోశాధికారి పువ్వాడ యల్లమంద, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గా రావు, సిహెచ్ వి కృష్ణా రావు, ఎస్బిఐ స్వాములు, రుక్మధర రావు, ఖలీల్, వుడా నాగరాజు, సత్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చౌక డిపో ప్రారంభించిన ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ



**పోదూరు /పెనుమంట్ర, జూన్ 1,ప్రజాజ్యోతి న్యూస్**(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).రాష్ట్రంలో 29,796 చౌక డిపోల ద్వారా రేషన్ సరుకులు బట్వాడా చేస్తున్నట్లు ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు .నియోజకవర్గం లోని పోదూరు, పెనుగొండ, ఆచంట,పెనుమంట్ర మండలం బ్రాహ్మణ చెరువులో ఆదివారం చౌక డిపోను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు వృద్ధులకు నేరుగా ఇంటికే రేషన్ సరుకులు అందజేయడం జరుగుతుందని చెప్. ఒకటో తేదీ నుండి 15వ తేదీ వరకు ఉదయం సాయంత్రం రెండు పూటలా సరుకులు విక్రయించడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వంలో వీధుల్లోకి రేషన్ వాహనం వచ్చినప్పుడే సరుకులు తీసుకోవాల్సి వచ్చేదని దీనికోసం రాష్ట్రవ్యాప్తంగా 200 కోట్లు రూపాయలు దుబారా జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రభుత్వం నిర్ణయంతో చౌక డిపోలను పునః ప్రారంభించామని పితాని సత్యనారాయణ అన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తూకం తక్కువ వస్తే కఠిన చర్యలు తప్పవని డీలర్లను హెచ్చరించారు. ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్టరు, స్టాక్ బోర్డులను వెల్లడించాలని రేట్లను డిస్ప్లే బోర్డులో పెట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పోదూరు తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్, పెనుమంట్ర తాసిల్దార్ వై రవికుమార్, డిప్యూటీ తాసిల్దార్ ఏలియమ్మ, కూటమి నాయకులు వెలగల బుల్లి రామిరెడ్డి, కడలి ఏడుకొండలు, గంట వీర వెంకట శ్రీనివాస్( వాసు) గూడూరి మురళి, జనసేన మండల అధ్యక్షులు కోయా వెంకట కార్తీక్, వరికుటి సాయి కిషోర్, జోగి వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

మాజీ మంత్రి పిఏసి సభ్యులు ముద్రగడ పద్మనాభం, గిరిబాబు..



**అన్నవరం జూన్ 1 (ప్రజా జ్యోతి** రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్) జూన్ 4వ తేదీన జరిగే వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని మాజీ మంత్రి పీఏసీ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం పేర్కొన్నారు.కాకినాడలో జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా అధ్యక్షతన జరిగిన వెన్నుపోటుదినం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముద్రగడ పద్మనాభం,ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పాల్గొన్నారు. కార్యక్రమంలో కాకినాడ పార్లమెంట్ పరిశీలకులు దాట్ల సూర్యనారాయణ రాజు, మాజీ మంత్రులు, తోట నరసింహం, కురసాల కన్నబాబు, మాజీ ఎంపీ వంగా గీతా, మాజీ ఏమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన గుమ్మనూరు నారాయణస్వామి

గుంతకల్లు జూన్ 1 (ప్రజాజ్యోతి): ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రేషన్ షాపు డీలర్ల ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని గుంతకల్లు మండల ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి ప్రారంభించారు.ఈ సందర్భంగా గుమ్మనూరు నారాయణస్వామి మాట్లాడుతూ ప్రతి నెల ఒకటో తేదీ నుండి 15వ తేదీ వరకు రేషన్ షాపులు అందుబాటులో ఉంటాయని వినియోగదారులకు అనువైన సమయంలో రేషన్ పొందే అవకాశం ప్రభుత్వం కల్పించింది.ఏపీ వ్యాప్తంగా 29,796 రేషన్ దుకాణాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 15,74,057 మంది దివ్యాంగు లు, 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఇంటివద్దే రేషన్ సరుకులు పంపిణ చేస్తుంది. గత వైసిపి ప్రభుత్వం ఇంటి వద్ద రేషన్ అని చెప్పి 1000 కోట్ల రూపాయల ప్రజాధనంతో రేషన్ బండ్ల ద్వారా విదేశాలకు స్మగ్లింగ్ చేసుకున్నారు. గతంలో రేషన్ బండి ఎప్పుడు వస్తే అప్పుడు వేయించుకోవా లి లేకపోతే రేషన్ ఉండదు అనేటువంటి పరిస్థితి ఉండేది. కూటమి మంచి ప్రభుత్వం ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండాలని ఆలోచన చేస్తుంది. రేషన్ షాపులకు ముఖ్యంగా మహిళలే ఎక్కువ వెళ్తుంటారు అందుకే కూటమి ప్రభుత్వం మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ పథకాలు అమలు చేస్తుంది. ఇప్పటికే సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు, జూన్ 12 నుంచి తల్లికి వందనం, ఆగస్టు 15 నుండి ఉచిత బస్సు ప్రాణాలను అమలు చేస్తుంది. అలాగే విద్యార్థులకు గత ప్రభుత్వం 2023- 24 సంవత్సరానికి సంబంధించిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను చెల్లించడానికి విద్యార్థులను సమీప సచివాలయాలలో ఈ కేవైసీ చేసుకుంటే నేరుగా విద్యార్థులు లబ్ధి పొందే అవకాశం కల్పించింది. కూటమి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఇలాంటి గొప్ప అవకాశాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాను. రేషన్ కార్డులలో ఇంకెవరైనా ఈ కేవైసీ చేసుకోకపోతే జూన్ 31 గడువు ఉంది ఆలోపు ఈ కేవైసీ చేయించుకుని,ముందు ముందు ప్రభుత్వం అమలు చేసే పథకాలను పొందాలని తెలియజేస్తున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్,ఎంఆర్ఓ రమాదేవి,సి ఎస్ డి టీ సుబ్బలక్ష్మి, డాక్టర్ పతి హిమబిందు,తలారి మస్తానప్ప ఆమ్లెట్ మస్తాన్ యాదవ్,అంజి,హనుమంతు, బండి శేఖర్,రాయల్ వెంకటేష్, మరియు టిడిపి కూటమి ప్రభుత్వ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సైబరు మోసాలకు పాల్పడే మోసగాళ్ళపట్ల అప్రమత్తంగా వ్యవహరించండి

విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్.

**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్,** స్టాఫ్ రిపోర్టర్ రాము: సైబరు మోసానికి గురైతే 1930 లేదా ఫిర్యాదు చేయాలన్న జిల్లా ఎస్పీ. సైబరు మోసాలపట్ల అవగాహన, అప్రమత్తతే ఆయుధమన్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్. వ్యక్తిగత సమాచారం, పాస్వర్డులను ఇతరులతో పంచుకోవద్దని, గోప్యత పాటించాలన్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ ప్రజల అవగాహన లోపం కారణంగా ప్రజలు సైబరు మోసాలకు గురవుతున్నారని, ఇటువంటి సైబరు మోసగాళ్ళు, వారు చెప్పే మాయ మాటలు పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జూన్ 1న పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపీఎస్ మాట్లాడుతూ - సైబరు మోసాల నియంత్రణలో వ్యక్తిగత సమాచారం, బ్యాంకింగు వివరాలు, ఓ.టి.పి.లు, పాస్వర్డులు లాంటి అంశాలను హ్యాకర్లు లేదా సైబరు మోసగాళ్ళు దుర్వినియోగం చేసే అవకాశం ఉన్నందున, వాటి వివరాలను ఎప్పుడు ఇతరులతో పంచుకోవద్దన్నారు. కొంతమంది మోసగాళ్ళు ఆరోగ్య బీమా సొమ్మును కాజేందుకు కొత్త పంధాలను అనుసరిస్తూ, మోసాలకు పాల్పడుతున్నారన్నారు. అనారోగ్య సమయాల్లో ఆర్ధిక రక్షణ పొందేందుకు చాలామంది ఆరోగ్య బీమా ప్రీమియంలు చెల్లిస్తుంటారు. ఈ తరహా ప్రీమియమ్స్ చెల్లించడం వలన అనుకోని పరిస్థితుల్లో పాలసీదారుడు ఆసుపత్రిలో చేరితే నిర్ణీత మొత్తం వరకూ బీమాసంస్థ భరిస్తుందన్నారు. కానీ, కొంతమంది మోసగాళ్ళు ఎలాంటి క్లెయిమ్స్ చేయని పాలసీదారులను లక్ష్యంగా చేసుకొని, మోసపూరితంగా క్లెయిమ్స్ చేయించి, బీమా పాలసీ నుండి డబ్బులు తీసుకుంటున్నారన్నారు. చెల్లించిన బీమా ప్రీమియం వృధా అయిపోతుందని, ఎందుకు వదిలేయాలని చెబుతూ ముందుగా పాలసీదారులకు ఫోను చేసి, ఏదో ఒక విధంగా తాము క్లెయిమ్ చేస్తామని పాలసీదారులను ఒప్పిస్తారన్నారు. పాలసీదారుల వివరాలతో ఇతర వ్యక్తులను ఆసుపత్రిలో చేర్పించి, వారికి చికిత్స అందిస్తున్నట్లుగా ఇతర ఆధారాలను సృష్టించి, బీమా సంస్థల నుండి డబ్బులను రాబట్టి, పరారవుతారన్నారు. పాలసీదారులకు నిజంగా ఆరోగ్య బీమా పాలసీ అవసరమై, ఆసుపత్రిలో చేరే సమయాల్లో వారికి అసలైన ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. ఇలాంటి పరిస్థితులు



ఎవరికైనా ఎదురైతే వెంటనే బీమాసంస్థను సంప్రదించాలన్నారు. కావున, ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని, మోసగాళ్ళ మాయ మాటలకు లొంగిపోవద్దన్నారు. అదేవిధంగా గుర్తు తెలియని లింకులు లేదా అప్లికేషన్లను క్లిక్ చేయవద్దని, ఎవరైనా వ్యక్తిగత సమాచాంను ఫోను ద్వారా అడిగితే ఇవ్వవద్దని, శంకాస్పద వెబ్ సైట్లను వినియోగించ వద్దని ప్రజలకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ సూచించారు. ఎవరైనా సైబరు మోసానికి గురైతే సైబరు క్రైమ్ హెల్ప్ లైను 1980 లేదా ఎవ.న్రశీజ. నే సైబరు క్రైం పోర్టల్లో ఫిర్యాదు చేయాలని ప్రజలకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పిలుపునిచ్చారు.

## వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ పొన్నాడ వెంకటరమణకు ......ఘన వీడ్కోలు

ఓ.వి.పేట గ్రామస్తుల ఆధ్వర్యంలో ..... వెంకటరమణ కు ఆత్మీయ వీడ్కోలు



**(బూర్జ) ప్రజా జ్యోతి** ...,.మండలంలోని ఓవి పేట గ్రామంలో పశు వైద్యశాలలో వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ పొన్నాడ వెంకటరమణ పదవీ విరమణ చేయడంతో ఓవి పేట గ్రామస్తులు ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సభ జరిగింది . ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మెట్ట అమ్మాజమ్మ ముఖ్య అతిథిగా హాజరై వెంకటరమణ దంపతులను ఘనంగా సన్మానించారు, తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు సత్య మాస్టర్ మాట్లాడుతూ వెంకటరమణ రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేవారని. సుమారు ఏడు సంవత్సరాలు ఓవి పేట గ్రామంలో పనిచేసి అందరి మన్నలను పొందారని ఆయన అన్నారు. ముగింపులో పొన్నాడ వెంకటరమణ గ్రామస్తులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బుడుమూరు సూర్యరావు, రిటైర్డ్ డిప్యూటీ డిఈఓ ఇసాయి వెంకటరావు.బుడుమూరు రాజు, బుడుమూరు శ్రీరామమూర్తి .డాక్టర్ ఎస్ కరుణ గ్రామస్తులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు



**ప్రజా జ్యోతి విలేకరి బి ఎస్ వి ప్రసాద్** ఈరోజు రౌతులపూడి మండలం, ములగపూడి గ్రామానికి చెందిన 100 మంది వైసీపీ కార్యకర్తలకు పార్టీ కండువాలు వేసి టిడిపిలోకి ఆహ్వానించిన శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా గారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరియు స్థానిక శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా గారు నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధికి మేము ఆకర్షితులయ్యామని అన్నారు. రౌతులపూడి మండల పార్టీ అధ్యక్షులు, ములగపూడి గ్రామ సర్పంచ్ తమరాల సత్యనారాయణ గారి సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన టిడిపి శ్రేణులు పాల్గొనడం జరిగింది. పార్టీ అభివృద్ధికి అందరూ కలిసి సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు.

# విజయవంతంగా ముగిసిన ఎస్ కోట బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరం

**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్,** స్టాఫ్ రిపోర్టర్ రాము: శృంగవరపుకోట కేంబ్రిడ్జ్ నారాయణ పాఠశాలలో గత నెల రోజులుగా సాగుచున్న బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరం శనివారం రాత్రి తో విజయవంతంగా ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ మరియు జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ చైర్మన్ ఇందుకూరి రఘురాజు, వారి మిత్రబృందం డాక్టర్ ఎస్ వి సత్యకర్ ఏఎస్ వెంకట్రావు మంథ సుబ్బారావు, ఆనల రమేష్, మల్ల రామకృష్ణ, కె గోవిందరావు, కె సాయి తేజ లను చిప్ కోచ్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు అతిథులను వేదిక మీదకు ఆహ్వానించి, చిరంజీవి జస్మిత సాయి కూచిపూడి నాట్యం తో అతిథులకు స్వాగత సుమాంజలి పలుకుగా, ఈ నెల రోజుల పాటు జరిగిన బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరం గురించి శ్రీరాములు మాట్లాడుతూ ఈ శిక్షణా శిబిరానికి 1,80,000 వేల రూపాయలు ఖర్చయిందని దానికి ఇందుకూరి రఘురాజు వారి మిత్రబృందం మరియు, గ్రామంలో ఉండే దాతలు, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ సహాయ సహకారములు అందించారని, ఈ శిక్షణా శిబిరంలో 105 మంది క్రీడాకారులు శిక్షణ పొందారని, క్రీడాకారులందరికీ క్రీడా దుస్తులను, రోజు ఉదయం పౌష్టికాహారంగా గుడ్డు పాలు



సాయంత్రం నిమ్మరసం అందించామని ప్రతి ఆదివారం ఆటవిడుపుగా విహారయాత్రలకు పుణ్యగిరి స్విమ్మింగ్ పూల్ కి కేంబ్రిడ్జ్ నారాయణ పాఠశాల బస్సు మీద తీసుకెళ్లడం షటిల్ కోర్టులను ఏర్పాటు చేసి 14 మంది రాష్ట్రస్థాయి క్రీడాకారులను కోచ్ లుగా ఏర్పాటుచేసి శిక్షణ ఇవ్వడం జరిగింది అని శ్రీరాములు అతిథులకు తల్లిదండ్రులకు వివరించారు. ముఖ్య అతిధి ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ క్రీడాకారులకు నాణ్యమైన శిక్షణతో పాటు మంచి రాకెట్ షూస్ , క్రీడా దుస్తులు అందిస్తే ప్రతి క్రీడా కారుడు ఉన్నత స్థానానికి ఎదుగుతాడని, బ్యాడ్మింటన్ రాకెట్ పట్టుకున్న వెంటనే రాష్ట్ర జాతి స్థాయి క్రీడాకారుడు కాలేదని సాధన చేయాలని తల్లిదండ్రులు తమ పిల్లల ఇష్టాలను తెలుసుకొని ప్రోత్సహించాలని, దేశం గర్వించదగ్గ క్రీడాకారులుగా ఎదగడానికి కోచ్ ఎంత పాత్ర పోషిస్తాడో తల్లిదండ్రులు కూడా అంతే పాత్ర పోషించాలని, క్రీడల వలన మీ పిల్లలు చదువులకు దూరం కారని క్రీడలు ఆడడం వలన మరింత రెట్టించిన ఉత్సాహంతో చదువుల్లో ముందుకు దూసుకుపోతారని, ఎస్ కోట క్రీడాకారులకు శ్రీరాములు మాస్టారు ఒక వరమని అతని వద్ద శిక్షణ పొందిన అనేక మంది క్రీడాకారులు అటు ఉన్నత చదువుల్లోనూ ఇటు ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడ్డా రణి, అతనితో ఈ బ్యాడ్మింటన్ క్రీడ అంతరించిపోకూడదని ఎంతోమంది సాలూరు, మెంటాడ ఎస్ కోట లలో ఉండే తన శిష్య బృందాన్ని వ్యాయామ ఉపాధ్యాయుల శిక్షణకు పంపించారని, వారు భావిభారత వ్యాయామ ఉపాధ్యాయులుగా తయారవుతున్నారన్నారు. శిక్షణ శిబిరానికి శిక్షకులుగా వ్యవహరించిన ఎండి అస్లాం,బి హారిక, మౌనిక ఇతర కోచ్ లను అభినందించారు. అనంతరం గత మూడు రోజులుగా నిర్వహించిన టోర్నమెంట్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. అనంతరం క్రీడాకారులు నృత్యాలతో ఆనంద డోలికల్లో తెలియాడారు.

## ములగ పూడి లో నిత్యావసర సరుకులు పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ..



**ప్రత్తిపాడు, జూన్ 1 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** కూటమి ప్రభుత్వం నేటి నుండి అమలులోకి తెచ్చిన రేషన్ దుకాణాల వద్దే నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రత్తిపాడు నియోజకవర్గంలో రౌతులపూడి మండలం ములగ పూడిలో స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకునే సదుద్దేశంతో ఎండీయూ వాహనాలు రద్దు చేసిందని,ప్రతి నెల ఒకటో తేదీ నుండి 15 వ తేదీ వరకూ రేషన్ సరుకులను పాత పద్దతిలోనే డీలర్లు లబ్ధిదారులకు దుకాణాల వద్ద పంపిణీ చేస్తారని తెలిపారు.వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ సరుకుల సరఫరా జరుగుతుందన్నారు.ఎండియూ వాహనాల ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితిలో కూలీ పనులు చేసుకునే వారు పని మానేసి వాటి కోసం ఎదురు చూడాల్సి వచ్చేదని చెప్పారు.దుకాణాల వద్ద రేషన్ సరుకులు ఇవ్వడం వల్ల వారు పదిహేను రోజుల్లో ఏ సమయంలో కావాలంటే ఆ సమయంలో నిత్యావసర సరుకులు తీసుకునే వెసులుబాటు ఉంటుందని ఎమ్మెల్యే సత్యప్రభ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు,రేషన్ షాప్ డీలర్లు,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దకే రేషన్ సరఫరా తహసిల్దార్ కే రమాదేవి

రేషన్ తీసుకునే ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు కలక్కుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామన్నారు తొలి రోజు రేషన్ పంపిణీలో పాల్గొన్న ఆర్డీవో భరత్ నాయక్




**ప్రజా జ్యోతి తుగ్గలి** రేషన్ వినియోగదారుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో పలు రకాల మార్పులతో రేషన్ షాపులు పునః ప్రారంభించడం జరిగిందని తుగ్గలి మండల తహసిల్దార్ రమాదేవి,అన్నారు. తుగ్గలి మండలంలో తహసిల్దార్ కే రమాదేవి, అధ్యక్షతన ఆదివారం రేషన్ షాపులు పునః ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్. తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొని షాపులు ప్రారంభించారు. నాయకులతో కలిసి ఆర్డీవో భరత్ నాయక్ తహసిల్దార్ కే రమాదేవి. రేషన్ సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ రేషన్ షాపుల వద్ద రేషన్ తీసుకునే ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు కలక్కుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ప్రతినెలా ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు రేషన్ షాపులు తెరిచి ఉంటాయని దాంతో రోజువారి పనులు చేసుకునే వారికి రేషన్ తీసుకునేందుకు పనులు మానుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. వృద్ధులకు దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ చేరవేసేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నామన్నారు. రేషన్ కు సంబంధించి ప్రతి సమాచారం విరియోగదారునికి చేరవేసేందుకు షాపు పరిధిలో ఉన్న వాట్సప్ గ్రూపును క్రియేట్ చేయడం జరుగుతుందన్నారు,ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,రేషన్ డీలర్లు, రెవిన్యూ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరణ చేసిన వైసీపీ నాయకులు

పోదూరు, జూన్ 1,ప్రజాజ్యోతిన్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).మాజీ మంత్రి చెరుకువాడ శ్రీ రంగనాథ రాజు. ఆదేశాల మేరకు పోదూరు మండలం తూర్పు పాలెం వైయస్సార్సీపి పార్టీ కార్యాలయంలో ఆదివారం వెన్నుపోటు దినం పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ నాయకులు మాట్లాడుతూ జూన్ 4న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసి సంవత్సరం కావస్తున్నందున ప్రజలకు ఇచ్చిన ఏ హామీలు నెరవేర్చకపోవడంతో తీవ్రంగా ఖండిస్తూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ పిలుపుమేరకు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సీఎం చంద్రబాబు చేసిన మోసాన్ని నిరసిస్తూ జూన్ 4న వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు,బాదుడే బాదుడు అంటూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన సీఎం చంద్రబాబు ఆంధ్ర రాష్ట్ర ప్రజలపై బాదుడే బాదుడు నినాదం తో రాష్ట్రం లో పరిపాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలం గడిచిన ఏ ఒక్క హామీ నెరవేర్చకపోగా దళితులు మైనారిటీలపై పోలీసుల సహాయంతో అక్రమ కేసులు బనాయించి చిత్రహింసలు గురి చేస్తున్నారని ఆరోపించారు, జగన్ ప్రభుత్వంలో




ఏర్పాటు చేసిన ఇంటింటికి డోరు డెలివరీ రేషన్ పథకాన్ని నిలిపివేసి ఇప్పుడు కొత్త రేషన్ షాపులను ఏర్పాటు చేయడం ఎంత వరకు సమంజసం ప్రశ్నించారు. టిడిపి ప్రభుత్వం ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రశ్నించడం మానేసి ప్యాకేజీ దండుకోవడం లో ముందున్నారని విమర్శించారు. ఆచంట నియోజకవర్గంలో జరుగుతున్న అరాచక పాలనకు చమర గీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. జూన్ 4వ తారీఖున జరిగే వెన్నుపోటు దినం కార్యక్రమానికి విద్యార్థులు, రైతులు,కార్మికులు, మహిళలు,నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ లో పోడూరు జడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దంపబోయిన బాబురావు, ఆచంట మండల సర్పంచ్ ఛాంబర్ అధ్యక్షులు సుంకర సీతారామ్, గూడూరు దేవేంద్రుడు, చిన్నం బాబిరెడ్డి, సర్పంచ్ లు బోడపాటి బుల్లియ్య, కోట వెంకటేశ్వరరావు,వైసీపీ నాయకులు కర్రి వేణుబాబు, పిల్లి రుద్ర ప్రసాద్,పోతుమూడు రామచంద్రరావు, పలివెల శ్రీను, సాక సుబ్రహ్మణ్యం, సూర్య రెడ్డి, జక్కం శెట్టి చంటి, నంబూరి రాజా, కుచ్చర్లపాటి పద్మనాభ రాజు, భూపతి రాజు శ్రీనివాసరాజు, పోడూరి రామయ్య, దొంగ దుర్గాప్రసాద్, భవాని ప్రసాదు, జక్కం శెట్టి శ్రీరాములు, మేడిచర్ల పండు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# చౌక దుకాణాల ద్వారా రెండు పూటలా 15 రోజులు పాటు రేషన్ పంపిణీ

బాపట్ల ఎమ్మెల్యే వేగేశన..


నియోజవర్గంలో రేషన్ సరుకులు పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే

**బాపట్ల, జూన్ 1 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** నెలలో 15 రోజులు పాటు రెండు పూటలా చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ సరుకులు పంపిణీ జరుగుతుందని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా పునః ప్రారంభం చేస్తున్న రేషన్ షాప్ ల వద్దే రేషన్ సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని బాపట్ల నియోజకవర్గం, జిల్లెల్లముడి,బాపట్ల పట్టణం 1వ వార్డు బేతని కాలనీ, కర్లపాలెం మండలం పేరలి గ్రామం, పిట్టలవానిపాలెం మండలం ఖాజీపాలెం గ్రామంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆదివారం ప్రారంభించారు. ఎమ్మెల్యే తో పాటు జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి విలియమ్స్ పాల్గొన్నారు అనంతరం పిట్టలవానిపాలెం మండలం ఖాజీపాలెం గ్రామంలో ?దివ్యాంగులు,65 సంవత్సరాలు దాటిన వృద్ధులకు ఇంటివద్దకు వెళ్ళి రేషన్ సరుకులను ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఇకపై నెలలో 15 రోజులపాటు రోజు రెండు పూటల చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ జరుగుతుందని అన్నారు.పేదలకు ప్రభుత్వం అందించే రేషన్ సరుకుల చౌక ధరల దుకాణాలు గత ప్రభుత్వంలో మూసేసి, ఇంటింటికి అందిస్తాం అని 1600 కోట్లతో వాహనాలు కొనుగోలు చేసి, ఇంటింటికి ఇవ్వడం మానేసి నెలలో 1-2 రోజులు మాత్రమే జంక్షన్లలో వాహనం నిలిపి ఇవ్వడంతో ఎంతోమంది పేదలకు ఆ సరుకులు అందక ఇబ్బందులుపడ్డారని అన్నారు.ఆ వాహనం ఎప్పుడు వస్తుందో తెలియక రోజువారీ పనులు మానుకొని, చిరుద్యోగాలకి సెలవు పెట్టుకోవాల్సి వచ్చేదని అన్నారు.మిగిలిన రేషన్ బియ్యం, సరుకులను అక్రమంగా తరలిస్తున్న విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ జరిపింది అన్నారు. వేలాది టన్నుల అక్రమ బియ్యాన్ని కాకినాడ, విశాఖ పోర్టుల్లో పట్టుకుంది. వీటిని అరికట్టేందుకు, ప్రతీ పేద కుటుంబానికి రేషన్ సరుకులు అందించేందుకు ఇకపై ప్రతి నెలా 1వ తేదీ నుంచి 15 వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అలాగే సాయంత్రం 4 గంటల నుండి



రాత్రి 8 గంటల వరకు రేషన్ డీలర్ల దుకాణాల వద్ద అందించనున్నామని అన్నారు.దీని ద్వారా రద్దీని తగ్గించడమే కాకుండా, ప్రతీ ఒక్క కుటుంబానికి అందేలా చర్యలు తీసుకుంది అని, అంతేకాకుండా దివ్యాంగులకు, 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ సరుకులు అందించే సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం కల్పించింది అన్నారు. ఈ సదుపాయాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రేషన్ సరుకులు పంపిణీ అత్యంత పారదర్శకం గా నిర్వహించాలి అని, రేషన్ డీలర్లకు, నిరంతర పర్యవేక్షణ చేయాలని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో బాపట్ల తాసిల్దార్ సలీమా మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి వివిధ మండలాల తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు

# యాదవ్ విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభ అవార్డులను ప్రదానం చేసిన వెంకట శివుడు యాదవ్

**గుంతకల్లు జూన్ 1 (ప్రజా జ్యోతి):** అనంతపురం పట్టణంలోని యాదవ భవన్ నందు నక్క రామారావు యాదవ్ ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ ట్రస్ట్ బోర్డు ఆధ్వర్యంలో పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ లో ప్రతిభ కనబరిచినటువంటి విద్యార్థిని, విద్యార్థులకు అవార్డు ప్రధానోత్సవానికి ట్రస్ట్ చైర్మన్ బిసి.నాగరాజు మరియు ట్రస్టు సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ మరియు తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షు లు గుండుమల తిప్పేస్వామి మరియు యాదవ కుల పెద్దలు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ గా వెంకట శివుడు యాదవ్ ఎన్నికైన సందర్భంగా యాదవ సోదరు లు మరియు యాదవ కుల పెద్దలు ఘనంగా సన్మానించ డం జరిగింది. తధానంతరం వెంకట శివుడు యాదవ్ మాట్లాడుతూ ఈరోజు మనం ఈ ప్రతిభ అవార్డులో ఇస్తున్నామంటే దానికి ముఖ్య కారణం నలభై సంవత్సరాల క్రితం నక్క రామారావు యాదవ్ ఉద్యోగరీత్యా అనంతపురం వచ్చి ఇక్కడ యాదవ విద్యార్థులు ఎదుర్కొంటున్నటువంటి పరిస్థితులు చూసి వారికి ఉన్నత విద్యను అందించాలని ధ్యేయం తో ఆనాడు తన సొంత నిధులతో స్థలాన్ని తీసుకోవడం జరిగింది. వారి పేరు మీదగా గత 20 సంవత్సరాలుగా ఈ ప్రతిభ అవార్డులు ఇస్తూ యాదవ విద్యార్థులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. కావున విద్యార్థిని విద్యార్థులు బాగా చదువుకుని అన్ని రంగాలలో అభివృద్ధి చెంది రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా యాదవ సంఘం అధ్యక్షు లు లక్ష్మీనరసప్ప,రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్లు ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, కేశవయ్య యాదవ్, ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, బెలుగుప్ప ఎంపిపి పెద్దయ్య, ప్రొఫెసర్ గోపీనాథ్,ట్రస్టు సభ్యులు రాజశేఖర్, నారాయణస్వామి యాదవ్, నరసింహులు యాదవ్, రామాంజనేయులు యాదవ్, విద్యార్థి సంఘ నాయకులు జైపాల్ యాదవ్,చంద్రశేఖర్ యాదవ్,రాజు యాదవ్, మరియు యాదవ కుల పెద్దలు మరియు యాదవ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# విజయవంతంగా ముగిసిన ఎస్ కోట బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరం





**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** శృంగవరపుకోట కేంబ్రిడ్జ్ నారాయణ పాఠశాలలో గత నెల రోజులుగా సాగుచున్న బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరం శనివారం రాత్రి తో విజయవంతంగా ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ మరియు జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ చైర్మన్ ఇందుకూరి రఘురాజు, వారి మిత్రబృందం డాక్టర్ ఎస్ వి సత్యకర్ ఏఎస్ వెంకట్రావు మంథ సుబ్బారావు, ఆనల రమేష్, మల్ల రామకృష్ణ, కె గోవిందరావు, కె సాయి తేజ లను చిప్ కోచ్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు అతిథులను వేదిక మీదకు ఆహ్వానించి, చిరంజీవి జస్మిత సాయి కూచిపూడి నాట్యం తో అతిథులకు స్వాగత సుమాంజలి పలుకుగా, ఈ నెల రోజుల పాటు జరిగిన బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరం గురించి శ్రీరాములు మాట్లాడుతూ ఈ శిక్షణా శిబిరానికి 1,80,000 వేల రూపాయలు ఖర్చయిందని దానికి ఇందుకూరి రఘురాజు వారి మిత్రబృందం మరియు, గ్రామంలో ఉండే దాతలు, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ సహాయ సహకారములు అందించారని, ఈ శిక్షణా శిబిరంలో 105 మంది క్రీడాకారులు శిక్షణ పొందారని, క్రీడాకారులందరికీ క్రీడా దుస్తులను, రోజు ఉదయం పౌష్టికాహారంగా గుడ్డు పాలు సాయంత్రం నిమ్మరసం అందించామని ప్రతి ఆదివారం ఆటవిడుపుగా విహారయాత్రలకు పుణ్యగిరి స్విమ్మింగ్ పూల్ కి కేంబ్రిడ్జ్ నారాయణ పాఠశాల బస్సు మీద తీసుకెళ్లడం జరిగిందని, పాఠశాల క్రీడామైదానంలో ఏడు షటిల్ కోర్టులను ఏర్పాటు చేసి 14 మంది రాష్ట్రస్థాయి క్రీడాకారులను కోచ్ లుగా ఏర్పాటుచేసి శిక్షణ ఇవ్వడం జరిగింది అని శ్రీరాములు అతిథులకు తల్లిదండ్రులకు వివరించారు. ముఖ్య అతిథి ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ క్రీడాకారులకు నాణ్యమైన శిక్షణతో పాటు మంచి రాకెట్ షూస్ , క్రీడా దుస్తులు అందిస్తే ప్రతి క్రీడా కారుడు ఉన్నత స్థానానికి ఎదుగుతాడని, బ్యాడ్మింటన్ రాకెట్ పట్టుకున్న వెంటనే రాష్ట్ర జాతి స్థాయి క్రీడాకారుడు కాలేడని సాధన చేయాలని తల్లిదండ్రులు తమ పిల్లల ఇష్టాలను తెలుసుకొని ప్రోత్సహించాలని, దేశం గర్వించదగ్గ క్రీడాకారులుగా ఎదగడానికి కోచ్ ఎంత పాత్ర పోషిస్తాడో తల్లిదండ్రులు కూడా అంతే పాత్ర పోషించాలని, క్రీడల వలన మీ పిల్లలు చదువులకు దూరం కారని క్రీడలు ఆడడం వలన మరింత రెట్టించిన ఉత్సాహంతో చదువుల్లో ముందుకు దూసుకుపోతారని, ఎస్ కోట క్రీడాకారులకు శ్రీరాములు మాస్టారు ఒక వరమని అతని వద్ద శిక్షణ పొందిన అనేక మంది క్రీడాకారులు అటు ఉన్నత చదువుల్లోనూ ఇటు ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడ్డా రణి, అతనితో ఈ బ్యాడ్మింటన్ క్రీడ అంతరించిపోకూడదని ఎంతోమంది సాలూరు, మెంటాడ ఎస్ కోట లలో ఉండే తన శిష్య బృందాన్ని వ్యాయామ ఉపాధ్యాయుల శిక్షణకు పంపించారని, వారు భావిభారత వ్యాయామ ఉపాధ్యాయులుగా తయారవుతున్నారన్నారు. శిక్షణ శిబిరానికి శిక్షకులుగా వ్యవహరించిన ఎండి అస్లాం,బి హారిక, మౌనిక ఇతర కోచ్ లను అభినందించారు.

అనంతరం గత మూడు రోజులుగా నిర్వహించిన టోర్నమెంట్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. అనంతరం క్రీడాకారులు నృత్యాలతో ఆనంద డోలికల్లో తెలియాడారు.

# "వెన్నుపోటు దినం" పోస్టర్ ఆవిష్కరణ

జనం కోసం జగన్..జనం సేవ కోసం మనం.

టీడీపీ బెదిరింపులకు వైసీపీ బయపడదు.

మాజీ మంత్రి వైసీపీ సింగనమల సమన్వయకర్త సాకే శైలజానాథ్



**గార్లదిన్నె, జూన్ 1 (ప్రజా జ్యోతి న్యూస్):** రాష్ట్ర ప్రజల కోసం జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని ఆ జనానికి సేవ చేయడం కోసం ఆయన నాయకత్వాన్ని బలపరచడం కోసం ఆయన ద్వారా ప్రజల క్షేమాన్ని కాపాడం కోసం మనమందరం కృషి చేయాలని మాజీ మంత్రి సింగనమల నియోజకవర్గం సమన్వ యకర్త డా. సాకే శైలజానాథ్ పిలుపునిచ్చారు. శింగనమల నియోజకవర్గం సింగనమల మండల కేంద్రంలోని రామాలయంలో జూన్ 4వ తేదీ వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టనున్న "వెన్నుపోటు దినం " నిరసన కార్యక్రమం పై మండల వైసిపి నాయకులు, కార్యకర్తలతో సాకే శైలజానాథ్ సమావేశం నిర్వహించారు. అనంతరం "వెన్నుపోటు దినం" పోస్టర్ ను నాయకులతో కలిసి ఆవిష్కరించారు. డా. సాకే శైలజానాథ్ మాట్లాడుతూ.. విద్యారంగంలో మంత్రి నారా లోకేష్ అవగాహన లేకుండా వ్యవహరిస్తున్నారన్నారు. రెడ్ బుక్ పేరుతో వైస్సార్సీపీ నాయకులను, కార్యకర్తలను భయపెట్టిస్తే భయపడడానికి ఎవ్వరులేరన్నారు. రెడ్ బుక్ టిడిపి పార్టీని ముంచుతుందన్నారు. తెనాలిలో నడిరోడ్డుపై యువకులను పోలీసులు కొడితే వాటిని చూసి వైసిపి నాయకులు భయపడతారని అలాంటి వాటికి ఎవ్వరు బయపడరన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రజల కోసం ఎంతదూరం అయిన వెళ్తామన్నారు. అధికారం కోసం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మహానాడులో చెప్పిన శాసనాలతో టిడిపి మరోసారి మోసం చేస్తుందన్నారు. అసలు శాసనాలు అంటే ఏమిటో టిడిపి సమాధానం చెప్పాలన్నారు. నియోజకవర్గంలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని కట్టిన వైసిపి ఫ్లెక్సీలను చింపడం దారుణం అన్నారు. అదే మేము చింపితే చెప్పుకోడానికి ఏమి ఉండదని ఎద్దేవాచేశారు. పరిపాలన చేయకుండ రేకులకుంట గ్రామంలో వైస్సార్సీపీ జెండా కట్టను, ఫ్లెక్సీలను పీకడానికి మాత్రమే టిడిపి పాలన చేస్తుందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని జూన్ 4వ తేదీ నార్పల మండలంలో " వెన్నుపోటు దినం" నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వైయస్ఆర్సీపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ కౌన్సిలర్ ప్రమీలమ్మ



**గుంతకల్లు జూన్ 1 (ప్రజా జ్యోతి):** ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుంతకల్లు టిడిపి మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి, టిడిపి పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్ ఆదేశాల మేరకు గుంతకల్లు పట్టణంలోని నాల్గో వార్డు నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నగర్ లోని చౌక ధాన్యపు డిపో 53,63 రేషన్ షాపులో నందు కూటమి ప్రభుత్వం పేదలకు రేషన్ మరియు నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని మాజీ కౌన్సిలర్ ఎన్. ప్రమీలమ్మ ప్రారంభించి లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రమీలమ్మ మాట్లాడుతూ పేదలకు పారదర్శకంగా నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం కోసమే కూటమి ప్రభుత్వం స్టోర్లు నందు ప్రతి నెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు నిత్యవసర సరుకులను లబ్దిదారులకు స్టోర్లు ద్వారానే డీలర్లు అందిస్తారని, ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మరియు సాయంకాలం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు సరుకులను అందిస్తారన్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో పేదలకు వాహనాల ద్వారా రేషన్ ఎక్కడ వీధి చివరన పెట్టకొని అరకొరగా పంపిణీ చేయడంతో పేదలు బియ్యము కోసం చాలా ఇబ్బందులు పడ్డారని వారి ఇబ్బందులను తెలుసుకొని పేద ఇబ్బంది పడకూడదని కూటమి ప్రభుత్వం స్టోర్ నందు పేదలకు నిత్యవసరకులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా నాయకురాలు మస్తానమ్మ, నాయకులు మద్దిలేటి,కృష్ణ, సంజీవ్, డీలర్లు చింతకుంట. శ్రీనివాసులు,గోవిందమ్మ, మస్తాన్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకై పోలీస్ శాఖ డేగ కన్ను



**తాళ్లపూడి,జూన్ 1,ప్రజాజ్యోతి న్యూస్** మద్యం బాబులు ఇకపై బహిరంగ ప్రదేశాలలో మద్యం మత్తులో జోగుతున్నారా పారాహుషార్ అంటున్న పోలీసులు. అసాంఘిక కార్యకలాపాల అణచివేతకు పోలీసులు వినూత్న రీతిలో కళ్లెం వేస్తున్నారు. నాటు సారా తయారుచేసేవారిపైఉక్కుపాదం మోపుతున్నారు. ఎవరు చూడరు, ఎవరు రారు అనుకుంటే,పొరపాటేఏమాత్రం నిర్మాణస్య ప్రాంతాల్లో మద్యం సేవించారాఇక అంతేసంగతులు,రహస్యంగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పోలీసులు టపీమని పసిగడతారు. వెంటనే డ్రోన్ కెమెరా ప్రత్యక్షమవుతుంది. తాళ్లపూడి మండల పరిసర ప్రాంతాల్లో శాంతి భద్రతల పర్యవేక్షణ కై, అసాంఘిక కార్యకలాపాలనుఅణచివేసేందుకు పోలీసులు వినూత్న రీతిలోముందుకుసాగుతున్నారు. తాళ్లపూడి ఎస్సై. టి. రామకృష్ణ మాట్లాడుతూ తూర్పుగోదావరిజిల్లా ఎస్పి. నరసింహ కిషోర్ఆదేశాల మేరకుగ్రామాలలోనినిర్మాణస్యప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో డేగ కన్నును విడిస్తున్నాం అన్నారు. గ్రామాలలోని నిర్మాణస్యప్రాంతాలలో నాటు సారాతయారుచేయడం,బహిరంగప్రదేశాలలోమద్యంసేవించడం,మరియుగోదావరిమధ్యలో ఉన్న లంక భూముల్లో అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారించామన్నారు. వాటి అణచివేతకు గాను ఈ డ్రోన్ కెమెరాలనుఉపయోగిస్తున్నామన్నారు. ముఖ్యంగా తుపాకులు గూడెం, గోపవరం వెళ్లే ఎర్ర కొండలదగ్గర,మరియు బహిరంగ ప్రదేశాలలో ఈ డ్రోన్ కెమెరాలుతిరుగుతాయన్నారు. ఈ డ్రోన్ కెమెరాలతో ఎప్పటికప్పుడునిఘాఉంటుందన్నారు. ఈ డ్రోన్ నిఘాలో భాగంగా గోదావరి గట్టున బహిరంగంగా మద్యం సేవించినకెమెరాలకుచిక్కుతారన్నారు. మద్యం తాగిప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిపై కూడా వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. చిన్న వయసులో యువత గంజాయి, మద్యం అలవాట్లకు బానిస అవుతున్నారని అన్నారు. దీనికి కారణం తల్లిదండ్రులు తమ పిల్లలకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వడం వల్లేపిల్లలుపక్కదోవపడుతున్నారన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల బాధ్యతగా వ్యవహరించడం విస్మరిస్తే తగు మూల్యంచెల్లించుకోవాల్సిందేనని హెచ్చరించారు. పిల్లలకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వడం తప్పు కాదు. బాధ్యతగావ్యవహరించకపోతే పిల్లలు శాశ్వతంగా పక్కదారిపట్టినేరస్తులగాతయారవుతారని తల్లిదండ్రులు పిల్లల విషయంలో జాగ్రత్త పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు శాఖ కె. సురేష్, బి.రాజు యాదవ్, డ్రోన్ ఆపరేటర్ జి. త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నార

## ఘనంగా ప్రపంచ సైకిల్ దినోత్సవం...



**జూన్ 1,తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, ఇండియన్ యూనివర్శిటీస్ అసోసియేషన్ , విద్యా మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు, ఫిట్‌నెస్, సస్టైనబిలిటీ %ౚ% కమ్యూనిటీ స్పిరిట్‌ను ప్రోత్సహిస్తూ, ఆదివారం "సండేస్ ఆన్ సైకిల్" ప్రత్యేక కార్యక్రమంతో ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం ఫిట్ ఇండియా ప్రతిజ్ఞతో ప్రారంభమైంది, దీనిని గౌరవనీయ వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఆర్. కృష్ణమూర్తి విద్యార్థులు, అధ్యాపకులు , ఇతర సిబ్బందితో కలిసి నడిపించారు. క్యాంపస్‌లోని 2 కిలోమీటర్ల సైకిల్ ర్యాలీని స్పోర్ట్స్ సెక్రటరీ వి. సేతురాం ఆధ్వర్యంలో, యూనిట్-%×౦% ఎన్ఎస్ఎస్ సెల్ సహకారంతో నిర్వహించారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, పర్యావరణ అవగాహన, కమ్యూనిటీ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం లక్ష్యం. 'సండేస్ ఆన్ సైకిల్' కార్యక్రమాన్ని ప్రారంభించినందుకు,అలాగే ప్రపంచ సైకిల్ దినోత్సవానికి నోడల్ ఆఫీసర్‌గా ఉన్న ఇండియన్ యూనివర్సిటీస్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ (క్రీడలు) డా. బల్జీత్ సింగ్ శెకోన్ గారికి విశ్వవిద్యాలయం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు


# ట్రాన్స్‌ఫార్మర్లు కష్టాలు..

**యాదాద్రి భువనగిరి :** పత్తాలేని ట్రాన్స్‌ఫార్మర్లు, కనెక్షన్లు డీడీలు చెల్లించినా తప్పని పడిగాపులు అందుబాటులో లేని మెటీరియల్ ఏడాది కాలంగా పెండింగ్‌లోనే పనులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న రైతులు పట్టించుకోని కాంగ్రెస్ సర్కార్‌బడ్జెట్ కేటాయింపులో నిర్లక్ష్యం కేసీఆర్ పాలనలో రెప్పపాటు కరెంటు పోలే.. రైతుల కోసం అనేక పథకాలు తీసుకొచ్చారు. ఎన్ని కోట్ల రూపాయల యినా లెక్క చేయకుండా ఖర్చు చేశారు. ఆయన తీసుకొచ్చిన పథకాలన్నీ సక్సెస్ కావడంతో పంటలు మస్తుగ పండినయ్.. రైతుల బతుకులు చింతలేకుండా గడిచినయ్.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కర్షకుల కష్టాలు పట్టించుకోవడం లేదు. కరెంటు కోతలు మొదలయ్యాయి.

ట్రాన్స్‌ఫార్మర్ల మీద అధికలోడు పడుతున్నది. తరచూ ట్రిప్ అవుతున్నాయి. మోటర్లు కాలిపోతున్నాయి. ఈ సమస్యను అధిగమించడానికి యాదాద్రి జిల్లాలోని పలువురు రైతులు వ్యవసాయానికి కొత్త ట్రాన్స్ ఫార్మర్లు, కనెక్షన్ల కోసం డీడీలు కట్టారు. నెలలుగా గడుస్తున్నా ట్రాన్స్‌ఫార్మర్ల ఊసేలేదు.. ఒక్క కొత్త విద్యుత్ కనెక్షన్ ఇవ్వలేదు. బడ్జెట్ లేదనే సాకుతో జాప్యం చేస్తున్నారు. వాన కాలం ప్రారంభం కావడంతో అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

జిల్లాలో భువనగిరి, చౌటుప్పల్‌లో ఎకడికకడ సబ్ డివిజన్లు ఉన్నాయి. అయితే రైతులు నేరుగా వినియోగదారుల సేవా కేంద్రం ద్వారా ట్రాన్స్ ఫార్మర్ కనెక్షన్ల కోసం నమోదు చేసుకోవాలి. 25 హెచ్‌పీ ట్రాన్స్ ఫార్మర్ పొందాలనుకునే రైతులు రూ.5,787 చొప్పున మూడు డీడీలు ముగ్గురు రైతులు విద్యుత్ శాఖ పేరుతో తీయాలి. అలాగే రైతు భూమి పాసుబుక్, ఇంటి కరెంట్ బిల్, రెండు ఫొటోలు ఇవ్వడం ద్వారా ఆన్‌లైన్ లో దరఖాస్తు నమోదు అవుతుంది.

ఇందులో రైతులు రసీదు కూడా పొందే అవకాశం ఉంది. ఈ రసీదును ఏఈకి అందజేయడం, అనంతరం లైన్‌మెన్ ద్వారా రైతుకు ఏ మేర స్తంభాలు, వైరు అవసరమవుతుందో అంచనా వేసి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. పనులు మంజూరైన వెంటనే కాంట్రాక్టర్ ద్వారా అధికారులు పనులు చేయిస్తారు. జిల్లాలో సుమారు 200 ట్రాన్స్‌ఫార్మర్ల కోసం రైతులు డీడీలు చెల్లించారు. ఒక మోతూర్ సబ్ డివిజన్ పరిధిలోనే 50 వరకు ఉన్నాయి. కానీ ఒక చోట కూడా ట్రాన్స్‌ఫార్మర్ బిగించిన దాఖలాలు లేవు. రైతులు మాత్రం దిమ్మలు కట్టుకుని..



ఏర్పాట్లు చేసుకుని ఆశగా ఎదురు చూస్తున్నారు.

**మెటీరియల్ కొరత..**

జిల్లాలో కరెంట్ పనుల కోసం మెటీరియల్ కొరత తీవ్రంగా వేధిస్తున్నది. ఏ ఒక ఐటమ్ కూడా అందుబాటులో లేదు. నల్లగొండ స్టోర్ నుంచి యాదాద్రికి సామగ్రి సరఫరా అవుతున్నది. కానీ ఏడాది కాలంగా వస్తువులు రావడమే గగనం అయ్యింది. కండక్టర్, వైర్, ఐరన్, కేబుల్ తదితర మెటీరియల్ రావడం లేదు. ఆరు నెలల కాలంలో ఒక వలిగొండ సెక్షన్ కు 2కిలోమీటర్ల కండక్టర్ మాత్రమే వచ్చిందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. కరెంట్ స్తంభాలు సైతం లేవు. సాధారణంగా ఎండాకాలంలోనే కరెంట్ పోల్ సమస్యలు సరిచేస్తుంటారు. విద్యుత్ బాల్ లేకపోవడంతో పనులు చేయడం లేదు.

**బడ్జెట్ కేటాయించలే..**

బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఎన్నడూ కరెంటు కష్టాలు కనిపించలేదు. ఎలాంటి చిన్న సమస్య వచ్చినా అప్పటికప్పుడు పరిషరించేవారు. నిధులకు కొదువ ఉండేది కాదు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ట్రాన్స్‌ఫార్మర్లు విద్యుత్ కనెక్షన్లు కూడా ఇవ్వలేని దుస్థితి దాపురించింది. వాన కాలం ప్రారంభం కావటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ కోసం రైతులు విద్యుత్ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నా లాభం ఉండటం లేదు. అధికారులు మాత్రం బడ్జెట్ లేదని, పైనుంచి రావడంలేదని చెప్పుకొస్తున్నారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో కాంట్రాక్టర్లు ట్రాన్స్‌ఫార్మర్లను బయట కొనుగోలు చేస్తున్నారు.

**ఆరు నెలలు దాటినా ఇస్తలే..**

నేను 2024 నవంబర్ లో 29న ట్రాన్స్‌ఫార్మర్ కోసం డీడీ చెల్లించాను. ట్రాన్స్‌ఫార్మర్ వస్తుందని ఆశపడ్డాను. అందుకోసం ఏర్పాట్లు కూడా చేశాను. బిగించేందుకు దిమ్మె కట్టాం. ఆరు నెలలు దాటినా ఇప్పటివరకు ఒక అడుగు కూడా ముందుకు పడలేదు. ఇప్పటికే వానకాలం ప్రారంభమైంది.. ఎప్పుడు ఇస్తారో లేదో తెలియదు. ప్రభుత్వం రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయొద్దు. వెంటనే ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలి.

# ఈ నెల 12న పాఠశాలలు ప్రారంభం

**ప్రైవేట్ పాఠశాలలు, కళాశాల్లో ఫీజుల మోత**

**పుస్తకాలు, యూనిఫాం, ఇతర సామగ్రి కొనుగోలుపై కలవరం**

**ప్రభుత్వ పాఠశాలల్లో అన్నీ ఉచితమే అయినా ప్రైవేట్‌పైనే మోజు**

**రైతులపై వానాకాలం పంటల సాగు భారం**

మోత్కూరు: ఎండల వేడి తగ్గి వాతావరణం చల్లబడుతుండగా, విద్యార్థుల తల్లిదండ్రులు, రైతులకు జూన్ 'ఫీవర్' మొదలైంది. వేసవి సెలవులు ముగి సి మరో 12 రోజుల్లో నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానుంది. పిల్లల చదువులు, పంటల సాగు ఖర్చు తలుచుకుంటే విద్యార్థుల తల్లిదండ్రులు, రైతులకు కంటిమీద కునుకు కరువవుతోంది. పాఠశాలలు, కళాశాలల్లో డొనేషన్లు, వార్షిక ఫీజులు, హాస్టల్ ఫీజులు మొదలు యూనిఫాం, పుస్తకాలు, బ్యాగులు, బస్సు చార్జీలు తదితర ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి. ప్రైవేట్ విద్యారంగంపై ప్రభుత్వ నియంత్రణ లేకపోవడంతో ఏటా ఫీజులు, రవాణా, ఇతర ఖర్చులు పెరిగిపోతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో అన్నీ ఉచితంగా ఇస్తున్నా, అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నా నాణ్యమైన బోధన లభించదేమోనన్న అనుమానంతో తల్లిదండ్రులు ఆ వైపు వెళ్లకుండా అప్పు చేసైనా సరే ప్రైవేట్ విద్య వైపే మొగ్గు చూపుతున్నారు.

**ముగియనున్న వేసవి సెలవులు**

మరో 12 రోజుల్లో వేసవి సెలవులు ముగిసి విద్యార్థులు బడిబాట పట్టనున్నారు. ప్రైవేట్ కళాశాలలు, పాఠశాలల్లో అడ్మిషన్ల సందడి మొదలైంది. దీంతో పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఖర్చుల ఆందోళన మొదలైంది. ప్రైవేట్ కళాశాలలు, పాఠశాలల్లో ఫీజుల మోత మోగుతున్నది. గ్రామీణ ప్రాంతా ల పాఠశాలల్లో నర్సరీ నుంచి పదో తరగతి వర కు ఆయా పాఠశాల, చదివే తరగతిని బట్టి రూ.15,000 నుంచి రూ.50,000 వరకు ఫీజు వసూలు చేస్తున్నారు. పుస్తకాలు, యూనిఫాం, బ్యాగులు, బస్సు చార్జీలు అంటూ అదనంగా మోతమోగిస్తున్నారు. కొందరు ఎక్కువ వేతనం కలిగిన ఉద్యోగులు, ఇతర ఆదాయ వనరులు ఉన్నవారు హైదరాబాద్ లాంటి నగరాల్లో చదివిస్తున్నారు. ఇక అక్కడయితే నర్సరీకి రూ.40,000, 1వ తరగతికి రూ.లక్ష చొప్పున ఫీజు వసూలు చేస్తున్నారు. అడ్మిషన్ ఫీజు, యూనిఫాం, పుస్తకాలు తదితర ఖర్చులు అదనం.



ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లోనూ కళాశాల ను బట్టి ఏడాదికి రూ.లక్ష నుంచి రూ.3లక్షల వరకు ఫీజు వసూలు చేస్తున్నారు. ఇక ఇంజనీరింగ్ కళాశాలల ఫీజులు కూడా భారీగానే పెరిగాయి. పిల్లలకు చదువు కొనాల్సిన పరిస్థితి ఏర్పడటంతో రైతులు, వ్యవసాయ కూలీలు, చిరుద్యోగులు, చిరు వ్యాపారుల కు జూన్ వస్తుందంటేనే ఒంట్లో వణుకు పుడుతోంది.

**రైతులపై సాగు భారం...**

రైతులకు జూన్‌లోనే వానాకాలం పంటల సీజన్ ప్రారంభమ వుతుంది. మెట్ట పంటలకు దుక్కులు సిద్ధం చేయడం, విత్తనా లు కొనడం, విత్తడానికి కూలి, వరి విత్తనాల కొనుగోలు, నార్లు పోయడం, నాట్లు, ఎరువులు తదితర ఖర్చులు జూన్‌లో ఉంటాయి. ఒక్కో రైతు జూన్‌లో సాగు విస్తీర్ణాన్ని బట్టి రూ.లక్ష నుంచి రూ.3లక్షల వరకు ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. చదువుకునే పిల్లలు ఉన్న రైతులకైతే ఇటు పంటల సాగు పెట్టుబడితో పాటు అటు పిల్లల చదువులకు అయ్యే ఖర్చు ఆందోళన కలిగిస్తోంది.

**ప్రభుత్వ పాఠశాలల్లో అన్నీ ఉచితంగా ఇచ్చినా**

ప్రభుత్వ పాఠశాలల్లో యూనిఫాం, పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం ఉచితంగా ఇచ్చినా విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల్లో చదివితే పిల్లల భవిష్యత్ బాగుపడుతుందన్న భావనతో అటుగానే మొగ్గుచూపుతు న్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారెందరో ఉన్నత స్థానాల్లో ఉన్నారన్న విషయాన్ని వారు మర్చిపోతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధన లభిస్తే అందులో విద్యాబోధన చేసే ఉపాధ్యాయులు వారి పిల్లలను ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు ఎందుకు పంపుతారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ప్రభుత్వం ఎంతగా ప్రచారం చేస్తున్నా, ఆశించిన స్థాయిలో ప్రయోజనం చేకూరడం లేదంటున్నారు. తామే చదువుకోక చాకిరీ చేస్తున్నామని, కష్టమైనా, నిష్టూరమైనా పిల్లలను మంచిగా చదివి ంచాలంటూ ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల వైపు తల్లిదండ్రులు మొగ్గు చూ పుతున్నారు. ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలల ఫీజులను, ఇతర ఖర్చులు నియంత్రిస్తే కొంతమేలు జరుగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.

# ఉద్యమకారుల డిమాండ్లను పరిష్కరించాలి: గజ్జెలకాంతం

**హైదరాబాద్:** రేవంత్ ప్రభుత్వం ఉద్యమకారుల డిమాండ్లను పరిష్కరించాలని ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు గజ్జెలకాంతం కోరారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి రూ.25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇవాళ(ఆదివారం) తెలంగాణ ఉద్యమకారుల రౌండ్‌టేబుల్ సమావేశం హైదరాబాద్‌లోని లక్డీకాపూల్‌లో గల అశోక హోటల్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ, ఓయూ జేఏసీ, తెలంగాణ ఉద్యమకారుల సంఘం నేతలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. అనంతరం ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు గజ్జెలకాంతం మీడియాతో మాట్లాడారు. ప్రతి ఉద్యమకారునికి రూ.25,000 పింఛన్, ఉద్యమకారుల అర్హతను బట్టి ఉద్యోగాలు కేటాయించాలని గజ్జెలకాంతం కోరారు. మాదిగలకు 2 మంత్రి పదవులు, తర్వాతే మాలలకు ఇవ్వాలని... చేవెళ్ల డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల తరుపున అద్దంకి దయాకర్‌కి మంత్రి పదవి ఇవ్వాలని, ప్రభుత్వంలో మాదిగలకు కీలక పదవులు ఇవ్వాలని కోరారు. బహుజన బిడ్డలకు జరుగుతున్న



అన్యాయాన్ని ప్రశ్నించడానికి తాను ముందుంటానని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఒక అడుగు ముందుకేసి అన్ని రాష్ట్రాల కంటే ముందుగానే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించారని గజ్జెలకాంతం ప్రశంసించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ, ఓయూ జేఏసీ, తెలంగాణ ఉద్యమకారుల సంఘం నేతలు రేవంత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## డా నీలం సంజీవ రెడ్డికి నివాళులు అర్పించిన యస్వీయూ





**జూన్ 1, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, ఆదివారం భారత మాజీ రాష్ట్రపతి నీలం సంజీవ రెడ్డి 29 వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులు అర్పించింది విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య సిహెచ్. అప్పారావు యస్వీయూ ప్రాంగణంలోని నీలం సంజీవ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ప్రసంగించారు. ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా సంజీవ రెడ్డి 1954లో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం స్థాపనలో కీలక పాత్ర పోషించారని, రాయలసీమ విద్యాభివృద్ధికి ఆయన దార్శనిక నాయకత్వం పూలబాట వేసిందని పేర్కొన్నారు రిజిస్ట్రార్ ఆచార్య ఎం. భూపతి నాయుడు పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ డా? నీలం సంజీవ రెడ్డి ఆదర్శాలు, ప్రజా సేవ పట్ల అంకితభావం విశ్వవిద్యాలయానికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని, ఆయన భారత రాష్ట్రపతిగానే కాకుండా, యస్వీయూ వృద్ధి వెనుక మార్గదర్శక శక్తిగా కూడా గుర్తుండిపోతారని అన్నారు. ఆచార్య పి.సి. వెంకటేశ్వర్లు, యస్వీయూ మీడియా డీన్ ,విశ్వవిద్యాలయ ఇంజనీర్ ఇన్‌చార్జ్ తాండవ కృష్ణ, ఇతర విశ్వవిద్యాలయ సిబ్బందితో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొని పరిపాలనా భవనం ముందు పుష్పగుచ్ఛాలు అర్పించారు.ఆ గొప్ప నాయకుడి జ్ఞాపకార్థం నిశ్శబ్ద ప్రార్థనలతో కార్యక్రమం ముగిసింది.

## గుత్తిలో రేషన్ బియ్యం, నిత్యవసర సరుకులను లబ్దిదారులకు పంపిణి చేసిన టిడిపి జిల్లా పార్టీ అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్



**గుంతకల్లు జూన్ 1 (ప్రజా జ్యోతి):** గుత్తి పట్టణంలోని 22వ వార్డు పరిధిలో ఉన్న చౌక ధ్యానం షాప్ ను పునః ప్రారంభించి,రేషన్ దారులకు నిత్యావసర సరుకులు,తదితర వస్తువులను అనంతపురం జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, రెవిన్యూ అధికారులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటసుడు యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎండియు వాహనాల వల్ల తీవ్రమైన ఆర్థిక భారం పడడమే కాకుండా రేషన్ సరుకులు ఇంటి వద్దకు చేర్చకుండా కేవలం ఒక ఏరియాలో పెట్టుకొని అక్కడి నుంచి పంపిణీ చేసేవాళ్ళు దీనివల్ల ఏరియాకు ఎప్పుడు వాహనం వస్తుందని ఎదురు చూసుకుంటూ ఆరోజు ఎటువంటి కూలి పనులు వెళ్లకుండా రోజంతా ఎదురుచూసే అవసరం ఉండేది వీటన్నింటినీ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గుర్తించి రేషన్ వాహనాలను రద్దు చేయడం జరిగింది.కేవలం ఒకటి రెండు రోజులపాటు కాకుండా ఇకపై 1 నుండి 15వ తేదివరకు రేషన్ షాపుల్లో ఉదయం 8 నుండి 12 వరకు సాయంత్రం 4 నుంచి 8 వరకు నిత్యావసరాలు తప్పకుండా పంపిణీ చేస్తారని, అంతే కాకుండా రాష్ట్రంలో ఏ రేషన్ షాప్ నుంచి అయినా రేషన్ బియ్యం మరియు నిత్వసర సరుకులు తీసుకునే విధంగా వెసులుబాటు కల్పించడం జరిగింది.ప్రతి షాపు అందుబాటులో ఉంటాయని, ప్రజలు వినియోగించు కోవాలని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షుడు నరేంద్ర చౌదరి,సీనియర్ నాయకులు భాస్కర్ స్వామి,రంగారెడ్డి, ఎం.కె.చౌదరి,సుధాకర్ నాయుడు,చికెన్ సీనా,పవన్ కుమార్,కొనకొండ్ల సూరి, వాల్మీకి గోవిందు,రామాంజనే యులు ఆచారి, హెచ్ఎం. జిలాన్,బాలకృష్ణ,కొత్తపల్లి శేఖర్,మరియు ప్రభుత్వ అధికారులు,గుత్తి పట్టణ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇన్‌చార్జీల పాలన ఇంకెన్నాళ్లు?

**మెదక్ :** ఇన్‌చార్జీల పాలనతో జనం సతమతమవుతున్నారు. సకాలంలో సమస్యలు పరిష్కారానికి నోచుకోక కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. మెదక్ జిల్లా కేంద్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు ఇన్‌చార్జ్ అధికారులతోనే నెట్టుకొస్తున్నారు. ఇతర జిల్లాలో విధులు నిర్వహిస్తున్న అధికారులకు అదనపు బాధ్యతలను అప్పగిస్తున్నారు. దీంతో ఎక్కడా న్యాయం చేయలేక పోతున్నారు. సమస్యలు కూడా పేరుకుపోతున్నాయి. ముఖ్యంగా కార్మికశాఖ అధికారిగా సంగారెడ్డికి చెందిన యాదయ్యను అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆయన ఇప్పటి వరకు ప్రజలకు కనిపించిన దాఖలాలు లేవు. ప్రస్తుతం జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌గా ఎవరు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారో ఎవరికి అర్థంకాని పరిస్థితి.

**స్థానిక సంస్థల అధికారిగా నగేష్**


జిల్లాలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రెవెన్యూశాఖ అదనపు కలెక్టర్ రెండు పోస్టులు ఉన్నాయి. ఇందులో ప్రస్తుతం రెవెన్యూశాఖ అదనపు కలెక్టర్‌గా నగేష్ విధులు నిర్వహిస్తుండగా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పోస్టు ఖాళీగా ఉంది. దీంతో ఆ బాధ్యతలు కూడా నగేష్ నిర్వర్తిస్తున్నారు. అలాగే.. గత డిసెంబర్‌లో ఆహార భద్రత అధికారి స్వాదీప్‌కుమార్ బాధ్యతలు చేపట్టారు. అప్పటి నుంచి శిక్షణలోనే ఉన్నారు. సంగారెడ్డి జిల్లాకు చెందిన అధికారి యాదయ్యకు అదనపు బాధ్యతలు ఇచ్చారు. జిల్లా ప్రజలకు దర్శనమిచ్చిన దాఖలాలేవనే చెప్పాలి. కాగా ప్రస్తుతం ఆయన ఇన్‌చార్జీ బాధ్యతల నుంచి తప్పుకున్నట్లు సమాచారం.

# కిరణ్ అబ్బవరం కొత్త మూవీ అప్‌డేట్!



క మూవీ సూపర్ హిట్ తర్వాత యంగ్ హీరో కిరణ్ అబ్బవరం దిల్ రుబా అంటూ ప్రేక్షకుల ముందుకొచ్చారు. అయితే ఈ లవ్ స్టోరీ టాలీవుడ్ సినీ ప్రియులకు అంతగా కనెక్ట్ కాలేదు. మార్చిలో థియేటర్లలో విడుదలైన ఈ సినిమాకు ఫర్వాలేదనిపించినా కలెక్షన్లపరంగా రాబట్టిలేకపోయింది. ఈ మూవీ తర్వాత మరోసారి ప్రేమకథతోనే అభిమానుల ముందుకు రానున్నారు. తాజాగా తన కొత్త మూవీకి సంబంధించిన అప్‌డేట్ ఇచ్చారు కిరణ్ అబ్బవరం. అయితే ఈ సారి కాస్తా భిన్నంగానే ఉంటుందని అంటున్నాడు కిరణ్. 'ప్రేమ కథలు చాలానే ఉంటాయి%ౌ%. కానీ ఇది మాత్రం .. రేపు కలుద్దాం' అంటూ అభిమానుల్లో అంచనాలు పెంచేశాడు. ఈ సినిమాకు సంబంధించి టైటిల్, గ్లింప్స్ సోమవారం విడుదల చేస్తామని ట్వీట్ చేశారు. ఈ మేరకు ఆయన పోస్టర్‌ను పంచుకున్నారు. పోస్టర్ చూస్తుంటే ఫుల్ లవ్ అండ్ ?రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గానే తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో గౌరీ ప్రియ హీరోయిన్‌గా నటిస్తోంది.

# తనకి బతకాలని లేదనే బాధని రష్మికతో పంచుకున్న అభిమాని..




ఛలో అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులని పలకరించి ఆ తర్వాత మంచి విజయాలు అందుకొని బాలీవుడ్‌లోను సత్తా చాటుతుంది. ఇప్పుడు పాన్ ఇండియా స్టార్‌గా మారిన ఈ ముద్దుగుమ్మ గత కొద్ది రోజులుగా విజయ్ దేవరకొండతో ఎఫైర్ విషయంలో ఎక్కువగా వార్తలలో నిలుస్తూ ఉంటుంది. అయితే రష్మిక ఈ స్థాయికి రావడానికి చాలా కష్టాలు పడింది. ఆమె జీవితం పూలపాన్పు ఏమీ కాదు. చిన్నప్పుడుఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న ఈ అమ్మడు ఎన్నో అవరోధాలని ఎదుర్కొంటూ ఈ స్థాయికి చేరింది. బాల్యంలో తన తల్లిదండ్రులు అద్దె కట్టలేక ఎన్నోసార్లు ఇళ్లు మారాల్సి వచ్చిందని, పేరెంట్స్ పడుతున్న కష్టాలు చూసి కనీసం ఓ బొమ్మ కొనివ్వమని కూడా అడిగేదాన్ని కాదంటూ అప్పట్లో ఓ ఇంటర్వ్యూలో తెలిపింది. అయితే చిన్నప్పుడు పడ్డ ఆ ఆర్థిక కష్టాలే తనకు డబ్బు విలువ తెలియజేసేలా చేసిందని పేర్కొంది. కెరీర్ విషయంలో స్థిరంగా ఉండాలని, మనసుకు నచ్చిన పని చేయాలని తాను అందరికీ సలహా ఇస్తానంటూ రష్మిక పేర్కొంది. కూర్గ్ లాంటి ఒక చిన్న పట్టణంలో పుట్టిన తాను, ఈరోజు ఈ స్థాయిలో ఉన్నానంటే అందుకు కారణం వచ్చిన ప్రతి అవకాశాన్నీ సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగడమే అని తెలియజేసింది. ఈ ప్రయాణంలో ఎదురయ్యేవి కఠినమైన పాఠాలు కావు, అన్నీ విలువైన అనుభవాలే. ఎల్లప్పుడూ ఉత్తమంగా ఉండేందుకు ప్రయత్నించండి. కానీ, ఇతరులను సంతోషపెట్టాలనే భారాన్ని మాత్రం మోయకండి. మీ ఆనందంపై దృష్టి సారించండి అని స్ఫూర్తిదాయకమైన సలహాలు ఇచ్చింది. ఇక ఒక అభిమాని, "జీవితంలో ప్రతిదీ తప్పుగా జరిగే సమయంలో, కనీసం బతకాలని కూడా అనిపించకపోతే, ఎలా ఎదుర్కోవాలి? నేను విలువలేని మనిషినిగా అనిపిస్తోంది. దయచేసి సూచనలివ్వండి" అంటూ రష్మికను అడిగారు.దానికి స్పందించిన రష్మిక.. , "నీకు నమ్మకంగా ఉన్న వాళ్ళ మధ్య ఉంటే ఈ రోజు కూడా గడిచిపోతుంది అని నమ్మాలి. అదే పనిని రేపూ, ఎల్లుండీ కొనసాగిస్తూ ఉంటే ఆ తరువాత నీకే అర్థం అవుతుంది.. నీవు ఎదుగుతున్నావు అని, కష్టాలని సమర్ధవంతంగా ఎదుర్కొంటున్నావు అని. ఆ తర్వాత నీ శక్తిని చూసి నీకే గర్వంగా అనిపిస్తుంది అంటూ రష్మిక చాలా తెలివిగా అభిమానికి సమాధానం ఇచ్చింది. ఆమెపై ప్రశంసల జల్లు కురుస్తుంది. కాగా, రష్మిక మందన్న గత రెండేళ్లలో నటించిన మూడు బ్లాక్‌బస్టర్ సినిమాలు యానిమాల్, పుష్ప 2, ఛావా ప్రపంచవ్యాప్తంగా ఏకంగా 3వేల 300 కోట్లకుపైగా వసూళ్లు సాధించిన విషయం తెలిసిందే.



# మ్యాడ్ హీరో గ్యాంబ్లర్స్ ట్రైలర్ మాములుగా లేదుగా.. పక్కా హిట్టేనా?

'మ్యాడ్', 'మ్యాడ్ స్క్వేర్' సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన సంగీత్ శోభన్ ఇప్పుడు తన ప్రధాన పాత్రలో గ్లాంబ్లర్స్ అనే చిత్రంతో ప్రేక్షకులని పలకరించేందుకు సిద్ధమయ్యాడు. ఎప్పుడో విడుదల కావలసిన ఈ చిత్రాన్ని ఇప్పుడు థియేటర్స్‌లోకి తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. ప్రమోషన్స్ జోరుగా చేస్తూ సినిమాపై ఆసక్తిని పెంచుతున్నారు. నాలుగు రోజుల క్రితం టీజర్, ఫస్ట్ సాంగ్ ను రిలీజ్ చేసారు. తాజాగా ట్రైలర్ ను ఆవిష్కరించారు.'ఆడటం చేతగాని వాడికి జూదం అంటే నేరం అనిపిస్తుంది.. ఆడటం తెలిసిన వాడికి జూదం నేరం కాదు ' అంటూ ప్రారంభమైన ఈ ట్రైలర్ లో ఒక క్లబ్ లో జరిగే సన్నివేశాలను చూపించారు. ఇందులో కొందరు వ్యక్తులు క్లబ్ లో గేమ్ ఆడటం, హీరో వాళ్ళతో ఏదో డీల్ సెట్ చేసుకోవడం, దాని వెనుక ఇంకేదో మిస్టరీ ఉందని అనుకునేలా ఈ ట్రైలర్ ఉంది.ఈ చిత్రంలో మిస్టరీతో పాటు ఎంటర్‌టైన్‌మెంట్ దండిగా ఉంటుందని అర్థమవుతుంది. మ్యాడ్, 'మ్యాడ్ స్క్వేర్' సినిమాల్లో కామెడీతో ఆకట్టుకున్న సంగీత్ శోభన్.. గ్యాంబ్లర్స్ అనే చిత్రంలో చాలా భిన్నమైన పాత్రలో కనిపించనున్నారు. కౌబాయ్ తరహా కాస్ట్యూమ్స్ లో కనిపించి ఆకట్టుకున్నారు. ప్రశాంతి చారులింగా, రాకింగ్ రాకేష్, పృథ్వీరాజ్, సాయి శ్వేత, జస్విక, భరణి శంకర్, మల్హోత్ర శివ, శివారెడ్డి, శ్రీకాంత్ అయ్యంగార్, మధుసూదన్ రావు తదితరులు ఈ చిత్రంలో ఇతర పాత్రలు పోషించారు. ప్రముఖ రచయిత, దర్శకుడు విజయేంద్రప్రసాద్ దర్శకత్వంలో శ్రీవల్లి అనే సైన్స్ ఫిక్షన్ సినిమాను నిర్మించిన నిర్మాతలు సునీత, రాజ్‌కుమార్ బృందావనంలు రేష్మాస్ స్టూడియోస్, స్నాప్ అండ్ క్లాప్ ఎంటర్‌టైన్ మెంట్ పతాకంపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కేఎస్‌కే చైతన్య ఈ చిత్రానికి దర్శకుడు. పూర్తి వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో ఈ చిత్రాన్ని రూపొందించగా, ఈ చిత్రం చిత్రం అన్ని వర్గాలను అలరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. జూన్ 6న చిత్రాన్ని విడుదల చేయనున్నారు. మరి ఈ సినిమా ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి.

# హిట్ మూవీ సీక్వెల్.. ఆఫర్ నేనే వదులుకున్నా

ఇంటర్నెట్‌డెస్క్: ఒకానొక సమయంలో దక్షిణాదిలో స్టార్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకుని అనంతరం బాలీవుడ్‌లో పలు సినిమాల్లో యాక్ట్ చేశారు నటి ఇలియానా గత కొంతకాలంగా ఆమె సినిమాలకు దూరంగా ఉంటోన్న విషయం తెలిసిందే. తాజాగా ఆమె ఇన్‌స్టా వేదికగా అభిమానులతో ముచ్చటించారు. నెటిజన్లు అడిగిన పలు ప్రశ్నలకు బదులిచ్చారు. ఇందులో భాగంగా ఓ నెటిజన్.. ఆమె నటించిన ఓ హిట్ మూవీ సీక్వెల్ గురించి ప్రశ్నించాడు. దానిపై ఆమె స్పందించారు. సీక్వెల్‌లో నటించే అవకాశం తొలుత తనకే వచ్చిందని.. కాకపోతే తానే దానిని వదులుకోవాల్సి వచ్చిందని వెల్లడించారు.



"మేడమ్.. 'రైడ్ 2' సినిమాలో మీరెందుకు నటించలేదు? మీ కమ్‌బ్యాక్ ఎప్పుడు ఉంటుంది?" అని నెటిజన్ అడగ్గా.. "సినిమాలను నేనెంతో మిస్ అవుతున్నా. నాక్కూడా ఆ సినిమాలో భాగం కావాలనిపించింది. 'రైడ్' నాకెంతో ప్రత్యేకమైన చిత్రం. మాలిని పాత్రలో మరోసారి ఒదిగిపోవాలనుకున్నా. మా దర్శకుడు రాజ్‌కుమార్ గుప్తా, నటుడు అజయ్ దేవ్‌గణ్‌తో కలిసి వర్క్ చేయాలని నాక్కూడా ఉంది. నిజం చెప్పాలంటే, సీక్వెల్ తెరకెక్కించాలనుకున్నప్పుడు టీమ్ నన్ను సంప్రదించింది. మళ్లీ యాక్ట్ చేయమని అడిగింది. కాకపోతే, అదే సమయంలో నాకు బాబు పుట్టాడు. దానివల్ల నా ప్రాధాన్యతలు మారిపోయాయి. 'రైడ్ 2' ప్రమోషన్స్‌లో వాణి కపూర్ ఎంతో యాక్టివ్‌గా పాల్గొన్నారు. ఈ పాత్రకు ఆమె కూడా ప్రత్యేకతను తీసుకువచ్చే ఉంటుందని నమ్ముతున్నా" అని ఇలియానా చెప్పారు. "భవిష్యత్తులో సినిమాల్లోకి వచ్చే అవకాశం ఉందా?" అని మరో నెటిజన్ ప్రశ్నించగా.. తప్పకుండా వస్తానని బదులిచ్చారు. 2023లో మైఖేల్ డోలన్ అనే వ్యక్తితో ఇలియానా వివాహం జరిగింది. అదే ఏడాది ఒక బాబుకు ఆమె జన్మనిచ్చారు. "గర్భం ధరించాకా పనిచేయాలనుకున్నా.. కానీ ఈ సమయంలో తలెత్తిన కొన్ని ఆరోగ్య సమస్యల కారణంగా ఇంటికే పరిమితమవ్వాల్సి వచ్చింది. ఈ ప్రతికూల పరిస్థితుల్లో మా అమ్మ, నా భర్త మైఖేల్ నాకు అండగా నిలిచారు. ఈ సమస్యల నుంచి బయటపడే ధైర్యాన్ని నాలో నింపారు" అని గతంలో ఆమె ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. అజయ్ దేవ్‌గణ్ - ఇలియానా జంటగా నటించిన 'రైడ్' 2018లో విడుదలై విజయాన్ని అందుకుంది. దీనికి సీక్వెల్‌గా నిర్మించిన 'రైడ్ 2' మే ఆరంభంలో విడుదలైంది.

# ఒకే సినిమాకు రెండు క్లైమాక్స్‌లు.. 'హౌస్‌ఫుల్ 5' కొత్త ప్రయోగం!




బాలీవుడ్ కామెడీ ఫ్రాంచైజీ సిరీస్‌లో భాగంగా వస్తున్న 'హౌస్‌ఫుల్ 5' ఒక కొత్త ప్రయోగానికి సిద్ధమైంది. సాధారణంగా ఏ సినిమాకు అయిన ఒకే క్లైమాక్స్ ఉంటుందన్న విషయం తెలిసిందే. అయితే, ఈ సినిమా మాత్రం రెండు వేర్వేరు క్లైమాక్స్‌లతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ విషయాన్ని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. హౌస్‌ఫుల్ 5హౌస్‌ఫుల్ 5 అనే రెండు వెర్షన్లలో సినిమా విడుదల కానుంది. ఈ రెండు వెర్షన్లలో కేవలం క్లైమాక్స్‌లు మాత్రమే కాదు, 'కిల్లర్స్' (సినిమాలోని విలన్ పాత్రలు) కూడా భిన్నంగా ఉంటాయని తెలుస్తోంది. సాజిద్ నదియాద్‌వాలా నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ కామెడీ ఎంటర్‌టైనర్‌లో అక్షయ్ కుమార్, అభిషేక్ బచ్చన్, రితీష్ దేశ్‌ముఖ్, నానా పటేకర్ వంటి స్టార్ నటీనటులు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే సినిమా నుండి విడుదలైన "ఫుగ్గీ డ్యాన్స్" వంటి పాటలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. జూన్ 6, 2025న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న 'హౌస్‌ఫుల్ 5' ఈ వినూత్న ప్రయోగంతో ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుంటుందో వేచి చూడాలి.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com